పగటి వలె
వెలుగు
పొందుటకు!
బెంగాల్
లాంపులిమిటెడ్
ఫ్లూరసెంట్ ట్యూబులు
ఆంధ్రప్రదేశ్ కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
జి. ఏ. పరశురామ్ & కంపెనీ
అబిడ్స్ రోడ్, హైదరాబాదు-1 ఏ.పి.

VISALAANDHRA Phone No. 73301
ఉదయం
★ ★ ★ Regd No. 203

విశాలాంధ్ర

సంచిక 22 సంపుటి 149
విజయవాడ 13—8—72 ఆదివారం
8 పేజీలు 20 పైసలు

703928

కంచి
ధర్మవరం
బెనారస్
బెంగుళూరు
పట్టుచీరలకు
లక్ష్మీజనరల్ స్టోర్సు గవర్నరుపేట విజయవాడ.2

సోవియట్ కుఫిలాయ్, బొకారోలనుండి 50 వేలటన్నులదుక్కఇనుముఎగుమతి

భోపాల్, ఆగస్టు 13

బిలాయ్, బొకారో ఉక్కు ఫ్యాక్టరీలు సోవియట్ యూనియన్‌కు 50 వేల టన్నుల దుక్క ఇనుము సరఫరా చేస్తాయి.

సోవియట్ యూనియన్ యిచ్చిన 50 వేల టన్నుల దుక్క ఇనుము ఆర్డరును, బిలాయ్ బొకారో ఫ్యాక్టరీలు సమానంగా పంచుకొన్నాయి.

సోవియట్‌కు దుక్క ఇనుమును ఈ సంవత్సరాంతం లోపల బిలాయ్‌ఫ్యాక్టరీనుండి పంపించడం పూర్తికాగలదని, ప్రస్తుతం ఫ్యాక్టరీలోని వివిధ విభాగాల్లో 84 నుండి 100 శాతం వరకు ఉత్పత్తి జరుగుతున్నదని అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది.

రెండు అంచెల రాకెట్ ప్రయోగం

తుంబా నుండి

తిరువనంతపురం, ఆగస్టు 12

రెండు అంచెల రాకెట్‌ను తుంబా రాకెట్ కేంద్రం నేడు విజయవంతంగా ప్రయోగించింది. ఈ విషయం తుంబా రాకెట్ కేంద్రం డైరెక్టర్ శ్రీ హెచ్. జి. ఎస్. మూర్తి తెలియజేశారు.

రాకెట్‌లో ఎలక్ట్రాన్ ఉష్ణోగ్రత సాంద్రతలను కొలిచే యంత్రాలూ, అంతరిక్ష పొరలేర్పడే పద్ధతిని అధ్యయనంచేసే యంత్రాలనూ వుంచినట్లు డైరెక్టర్ తెలిపారు. ఈ ప్రయోగం నిర్వహణలో అహ్మదాబాద్ ఫిజికల్ లేబరేటరీకి చెందిన డా॥ సత్యప్రకాష్, గుజరాత్ విశ్వవిద్యాలయానికి చెందిన డా. కొట్టాడియా లు పాల్గొన్నారని ఆయన తెలిపారు.

భారత - పాక్ సైనికాధికారుల చర్చలు ముగింపు

సుచేత్‌పూర్, ఆగస్టు 12

జమ్మూ కాశ్మీర్‌లో అధీనరేఖకు సంబంధించిన విధానకు ప్రాతిపదిక పూర్తి అయిన అనంతరం భారత్-పాక్ సైనికాధికారుల మూడురోజుల సమావేశం నేడు ముగిసింది

తిరిగి మూడు నుండి ఐదు రోజుల్లోగా ఉభయ దేశాల సెక్టర్, సబ్ - సెక్టర్, కమాండర్లు సమావేశమౌతారని సమావేశానంతరం వెలువడిన అధికార ప్రకటనలో వుంది.

చర్చలకు నాయకత్వంవహించిన భారత్ సీనియర్ కమాండర్ లెఫ్టినెంట్ పి. ఎస్. భగత్, పాక్ సీనియర్ కమాండర్ లెఫ్టినెంట్ అబ్దుల్ హమీద్‌ఖాన్ తిరిగి ఆగస్టు 21న సమావేశమౌతారని ప్రకటనలోవుంది.

విద్యుత్ సప్లయిలో తిరిగి కోత

హైదరాబాద్, ఆగస్టు 12

విద్యుత్ ఉత్పత్తి పడిపోయినందువల్ల ఆగస్టు 17 నుండి తిరిగి విద్యుత్ సప్లయిలో కోత విధించడం జరుగుతుందని గత రాత్రి రాష్ట్ర విద్యుత్ బోర్డు ఒక పత్రికా ప్రకటన విడుదల చేసింది.

ఒక నెలరోజులుగా వర్షాలు లేనందువల్ల జలవిద్యుత్ కేంద్రాల రిజర్వాయర్లకు నీరుఅసలే రాలేదు ఇటువంటి అసాధారణ పరిస్థితివల్ల విద్యుత్ ఉత్పత్తి పడిపోయింది. అందువల్ల విద్యుత్ వినియోగంలో పొదుపు అవసరమైందని ఆప్రకటనలోవుంది.

విద్యుత్ సప్లయిలో కోత తిరిగి ఉత్తర్వులు జారీ అయ్యే వరకు ఉంటుంది.

హై టెన్షన్ కెటగిరీలు 1,2,3లు. సినిమా హాలులు 1972 జూలైలో వినియోగించిన విద్యుత్‌లో 25 శాతం కోత విధించ బడుతుంది అనగా ఈ పరిశ్రమలు ఎక్కువలో ఎక్కువ 75 శాతం మాత్రమే వినియోగించుకోవడానికి వీలుంటుంది.

వాణిజ్య, పారిశ్రామిక సంస్థలలోని ఎయిర్ కండిషన్ విభాగాలకు ఉదయం 6 నుండి 10 గంటలలోనూ, సాయంత్రం 5 నుండి 22 గంటలలోనూ సప్లయివుండదు. ఇవి తమకు లోగడ కేటాయించిన విద్యుత్‌లో 50 శాతం మాత్రమే వాడుకోవాలి

లోటెన్షన్‌ద్వారా పారిశ్రామిక వ్యవసాయ వినియోగాలకు జరిగే సప్లయి సాయంత్రం 5 నుండి 10 గంటలవరకు జరగదు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారికి విద్యుత్ సప్లయి నిలిపివేయబడుతుంది.

అతి సున్నితమైన ఉష్ణమాపక పరికరం

కర్కోవ్, ఆగస్టు 12

10 వేల కిలోమీటర్ల దూరంలో కాలుతున్న కొవ్వొత్తి ఉష్ణోగ్రతను కొలవగలిగే అత్యంత సున్నితమైన పరికరాన్నొక దానిని ఇటీవల సోవియట్ శాస్త్రజ్ఞులు రూపొందించారు.

ఉక్రేనియన్ శాస్త్రవేత్తల అకాడమీ రూపొందించిన ఈ పరికరం పేరు బోలో మీటర్.

వాతావరణంలో జరిగే అతి చిన్న ఉష్ణోగ్రత మార్పును కూడా ఈ బోలో మీటర్ ఖచ్చితంగా నమోదు చేస్తుంది.

అలా నమోదు చేయడానికిగాను, ఈ పరికరంలో మైనస్ 270 సెంటిగ్రేడ్ డిగ్రీల శీతల వాతావరణాన్ని కృత్రిమంగా సృష్టించారు.

ఈ బోలోమీటర్ ద్వారా చాలా దూరాన వున్న నక్షత్రాల, నక్షత్ర మండలాల ఉష్ణోగ్రతను కూడా నమోదు చేయవచ్చు.

మానవుని శరీర ఉష్ణోగ్రతలో ఎంత చిన్నమార్పు కలిగినా ఈ పరికరం ఖచ్చితంగా తెలుపుతుంది. ఈ పరికరాన్ని ఖగోళ శాస్త్రజ్ఞులేకాక, డాక్టరు కూడా ఉపయోగించుకోవచ్చు.

విశాలాంధ్ర
స్వాతంత్ర్య రజతోత్సవ ప్రత్యేక సంచిక
15-8-72 మంగళవారం
వివిధ రంగాలలో పాతికేళ్లుగా దేశంలో,
రాష్ట్రంలో జరిగిన పరిణామాలను సమీ
క్షిస్తూ ప్రముఖులు వ్రాసిన వ్యాసాలతో,
గేయాలతో అత్యంత ఆకర్షణీయంగా
ఎక్కువ పేజీలతో వెలువడుతోంది.
ఏజెంట్లు, పాఠకులు గమనించ గోర్తాం.
-మేనేజరు

కృష్ణా జిల్లా అభ్యుదయ రచయితల సంఘ ప్రథమ మహాసభ

నేడే

విజయవాడలోని మెడికల్ అసోసియేషన్ హాలులో
(చల్లపల్లి బంగళా ఎదురుగా)

కార్యక్రమం

ఉదయం గం. 8-30 లకు మహాసభ ప్రారంభం
అధ్యక్షులు : శ్రీ తుమ్మల వెంకట్రామయ్య
(ఆంధ్ర అభ్యుదయరచయితలసంఘప్రధానకార్యదర్శి)
స్వాగతం : శ్రీ ముక్కామల నాగభూషణం
(ఆహ్వాన సంఘ అధ్యక్షులు)
ప్రారంభోపన్యాసం : శ్రీ రాచమల్లు రామచంద్రారెడ్డి
(ప్రముఖ సాహితీ విమర్శకులు, మార్క్సిస్టు మేధావి)
సౌహార్ద ప్రతినిధుల ప్రసంగాలు, సందేశాలు
మధ్యాహ్నం 1-30 — 3-30 ప్రతినిధులసభ
సాయంత్రం 4 గంటలకు
సాహిత్యగోష్ఠి, ప్రసంగ వ్యాసాలు
అధ్యక్షులు : శ్రీ బొల్లిముంత శివరామకృష్ణ
5 గంటలకు

బహిరంగసభ

మహాసభ నిర్ణయాల వివరణ
ఉపన్యాసకులు : రాంభట్ల కృష్ణమూర్తి
పెద్దిభొట్ల సుబ్బరామయ్య
గజ్జల మల్లారెడ్డి మొదలైనవారు
అనంతరం యువకుల కవితా పఠనం

ప్రయాణీకుల సౌకర్యార్థం రు. 72 లక్షల పథకం

స్వాతంత్ర్య రజతోత్సవాల సందర్భంగా చేపట్టనున్నట్లు రవాణా మంత్రి వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 12

స్వాతంత్ర్య రజతోత్సవ సందర్భంగా ప్రయాణీకులకు సౌకర్యం కలిగించేందుకుగాను ఈ సంవత్సరం రు. 72 లక్షలతోఒక పథకాన్ని ఆర్. టి. సి. ప్రారంభించనున్నట్లు రాష్ట్రరోడ్డు రవాణా శాఖామంత్రి శ్రీ జె. ప్రభాకరరెడ్డి నేడిక్కడఅన్నారు.

తరువాత రెండుసంవత్సరాలకు రు. 70 లక్షల పథకం అమలు జరుపబడుతుందని ఆయన అన్నారు. ప్రస్తుత పథకం ఆగస్టు 15 నుండి అమలు జరుపబడుతుందని ప్రభాకరరెడ్డి అన్నారు. ఈ పథకంలో భాగంగా హైదరాబాదులో 11 బస్ షెల్టర్లను నిర్మించనున్నట్లు ఆయన తెలియ జేశారు. తెలంగాణా ప్రాంతంలో 8 బస్ షెల్టర్లనూ, ఆంధ్ర ప్రాంతంలో 4 బస్ షెల్టర్లను మొదట నిర్మిస్తారు.

జగ్గయ్యపేట, చిలకలూరిపేట డిపోలను కూడా ఈ పథకంలో చేర్చినట్టు మంత్రి తెలిపారు. ఈ బస్ షెల్టర్ల పథకానికు రు 4 లక్షలు ఖర్చవుతుంది. తర్వాత నగరంలో 10 షెల్టర్లు పల్లెల్లో 1. భువనగిరిలో 1 షెల్టర్లు నిర్మిస్తారు. రాష్ట్రమంతటా మరో 300 ల షెల్టర్లు నిర్మిస్తారు. అయితే, వాటిని ఎక్కడెక్కడ నిర్మించేది ఇంకా నిర్ణయం కాలేదు.

రు. 23 లక్షల 40 వేల ఖర్చుతో 10 బస్ స్టేషన్లు నిర్మిస్తారు.

హనుమకొండ, నిజామాబాద్ లో రు 1.83 లక్షల ఖర్చుతో నిర్మించబడే బస్ స్టేషన్లు ఆగస్టు 15 లోపల పూర్తవుతాయి.

ఇదికాక వచ్చే రెండు సంవత్సరాల్లోనూ ప్రయాణీకులకు సౌకర్యం కలిగించే దాదాపు రు. 70 లక్షల ఖర్చయ్యే మరొక పథకాన్ని ప్రారంభించనున్నట్లు ప్రభాకరరెడ్డి తెలియజేశారు.

స్లీపర్ కోచ్‌లు

విశాఖపట్టణం - విజయవాడల మధ్య, విజయవాడ - హైదరాబాదుల మధ్య స్లీపర్ కోచ్‌లు ప్రవేశ పెడతారు.

కండక్టర్లులేని బస్సుల నిర్వహణపై ఉన్న అభ్యంతరాలు ఏమిటని అడిగినపుడు ఆర్. టి. సి. నిర్వహణాధికారి డైరెక్టర్ శ్రీ అనంతరం నాన్‌స్టాప్ బస్సులకు కండక్టర్లుండరన్నారు, ప్రతిస్టేజీలోనూ ఆపే బస్సులకు కండక్టర్లుంటారనీ, అక్కడక్కడ ఆగే బస్సులకు ఆయా స్టేజీల్లో కండక్టర్లుంటారని ఆయన తెలిపారు.

ట్రక్కు ప్రమాదంలో 7 గురి మృత్యు

పూర్ణియా(బీహార్), ఆగస్టు 12

పూర్ణియాజిల్లా కొర్హా పోలీసు స్టేషన్ సమీపాన 31 వ నెంబరు జాతీయ రహదారిపై గత రాత్రి జరిగిన ట్రక్కు ప్రమాదంలో 7 గురు అక్కడికక్కడే మరణించారు. మరో 6 గురు తీవ్రంగా గాయపడ్డారు

అత్యంత వేగంగా వస్తున్న ట్రక్కు, రోడు ప్రక్కనగల విద్యుత్ స్తంభానికి ఢీకొని, తల్లక్రిందులుగా పడటంతో ఈ ప్రమాదం జరిగింది.

గాయపడినవారిని ఆస్పత్రిలో చేర్చారు.

రాష్ట్రంలోని అనావృష్టి ప్రాంతాలు: సెలెక్టుకమిటీకి ప్రభుత్వం అందజేసిన సమాచారం

హైదరాబాదు, ఆగస్టు 12

రాష్ట్రంలోని ఈ క్రింది 76 తాలూకాలను అనావృష్టి ప్రాంతాలుగా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

అనావృష్టి ప్రాంతాలలోని మెట్ట భూములపై భూగరిష్ట పరిమితి విధించేసమయంలో 20 శాతం సడలింపు యివ్వబడుతుందని భూపరిమితి బిల్లులో పేర్కొన్న విషయం పాఠకులకు విదితమే.

ప్రస్తుతం సమావేశంలోవున్న జాయింట్ సెలెక్టు కమిటీకి పరిశీలనార్థం ఈ జాబితాను ప్రభుత్వం అందచేసింది.

అనంతపురంజిల్లాలో

కళ్యాణదుర్గము, ఉరవకొండ, రాయదుర్గ, ధర్మవరం, తాడిపత్రి, గుత్తి, మడకసిర, అనంతపురం, హిందూపురం, పెనుగొండ కదిరి.

ఒక హిందూపురం తప్ప అన్ని తాలూకాలు ఒక మోస్తరైన అనావృష్టి ప్రాంతాలని ప్రభుత్వంభావిస్తున్నది.

చిత్తూరు జిల్లాలో

మదనపల్లి, కుప్పం, పుంగనూరు, వాయల్పాడు, చంద్రగిరి, పలమనేరు, చిత్తూరు, (బంగారుపాలెం సబ్ తాలూకాతో సహా) పుత్తూరు, సత్యవేడు.

చిత్తూరు,మదనపల్లి,వాయల్పాడు, తంబ

(మిగతా 2 వ పేజీలో)



ఐరాసలో బాంగ్లాదేశ్ సభ్యత్వ దరఖాస్తును చైనా వ్యతిరేకించింది — వార్త

"ప్రజాస్వామ్యరక్షణకై కాంగ్రెస్‌లో చేరిక"

శ్రీ రంగా వివరణ

విజయవాడ, ఆగస్టు 12

పీడిత ప్రజలకోర్కెలను పరిష్కరించలేని పక్షంలో ప్రజాస్వామ్య శత్రువులైన వారిపై వారు ఆధారపడగలరని, కాంగ్రెస్ పీడిత ప్రజల కోర్కెలను తీర్చగలదని విశ్వసించి బలపరచిన ప్రజాస్వామ్య వాదినైన తాను కాంగ్రెస్‌లో చేరానని స్వతంత్రపార్టీకి రాజీనామా చేసి, కొద్దికాలం ఇండిపెండెంట్‌గా వున్న శ్రీ ఎన్. జి. రంగా నేడిక్కడ ప్రకటించారు.

పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ సభ్యత్వాన్ని నిడుబ్రోలులో స్వీకరించామని, నేటినుండి కాంగ్రెస్ వాదినని వెల్లడించారు.

మధ్యంతర ఎన్నికల కాలం నుండి తమ ఆలోచనా ధోరణిలోమార్పు వచ్చిందన్నారు. 25 సంవత్సరాలుగా పీడిత ప్రజలు స్వేచ్ఛగా ఓటు చేయలేక పోయారని, మధ్యంతర ఎన్నికలలో ఓటు చేసి తమ కోర్కెలను తెలిపారన్నారు.

ప్రజల కోర్కెల కనుగుణంగా వర్తించటం అవసర మన్నారు.

ఇందిరాగాంధిని బలపరచటం ద్వారా కాంగ్రెస్ బలపడటానికి సహాయ పడగలమన్నారు.

కాంగ్రెస్‌లో మితవాదుల, అతివాదుల ప్రమాదాన్ని ఎదుర్కొన గలమన్నారు.

భూసంస్కరణలను బలపరుస్తున్నామని చెపుతూ తమ భూముల వివరాలు తెలపని "రైతులకు" జైలు శిక్ష విధిస్తాననటం అన్యాయమని, ప్రభుత్వమే "రైతుల" భూముల వివరాలను తెలుసుకోవాలన్నారు.

తాను కాంగ్రెస్‌లో వుంటూనే "రూరల్ ప్యూపుల్ ఫెడరేషన్‌లో పని చేయగలమన్నారు.

బ్యాంకుల జాతీయకరణ వలన పేద ప్రజలకు మేలు జరిగిందన్నారు

కాంగ్రెస్‌లో చేరటం స్వాతంత్ర్యరజతోత్సవాలకు తమ కానుకగా ఆయన చెప్పుకున్నారు

కాంగ్రెస్ అధిష్టానవర్గంతో చర్చలు జరిపేందుకు ఆయన నేటి సాయంత్రం ఢిల్లీ బయలుదేరివెళ్ళారు.

దేశంలోవస్తున్న మార్పుల కనుగుణ్యంగా అభ్యుదయ రచయితల వైఖరిలో మార్పు

కడపజిల్లా రచయితల మహాసభలో శ్రీ రాచమల్లు రామచంద్రారెడ్డి ఉద్ఘాటన

కడవ, ఆగస్టు 12

"అభ్యుదయ రచయితల సంఘం పుట్టి 30 ఏండ్లయింది. ఈ 30 ఏండ్లలో మన దేశంలో ఎన్నో మార్పులు జరిగినాయి. ఆ మార్పుల కనుగుణ్యంగా అభ్యుదయ రచయితల వైఖరిలో కూడ మార్పు వచ్చి తీరాలి." ఈ నెల 10న కడప వివేకానంద ఆడిటోరియంలో జరిగిన కడప జిల్లా అభ్యుదయ రచయితల మహాసభకు అధ్యక్షతవహిస్తూ శ్రీ రాచమల్లు రామచంద్రారెడ్డి పైవిధంగా ఉద్ఘాటించారు.

సుప్రసిద్ధ సాహిత్య విమర్శకులు, ప్రముఖ మార్క్సిస్టు మేధావియైన శ్రీ రామచంద్రారెడ్డి స్వాతంత్ర్యసిద్ధికి ముందు రచయితల కర్తవ్యాలకు, ఈనాటి పరిస్థితుల్లో తీసుకోవలసిన కర్తవ్యాలకూ వున్న తేడాను వివరించారు. "ఆనాడు బ్రిటిషు పాలన పోవాలనేదే అందరి ఆశయం. స్వాతంత్ర్య సాధనే అందరి వుమ్మడి లక్ష్యం కాని, ఈనాడు మనల్ని బయటివాళ్ళు పాలించడం లేదు, మన సమాజ వ్యవస్థలో పెద్ద మార్పు వచ్చింది. ఫ్యూడల్ ప్రాబల్యం పోయి పెట్టుబడి దారీ విధానం ఆ స్థానంలో ప్రవేశించి బలపడింది కాని ఆలోచనల్లో ఇంకా ఫ్యూడల్ భావాల పట్టువుంది. అంటే ఫ్యూడల్ కుసంస్కారం యింకా వుంది మరి, యీ వ్యవస్థలో ఎవరు సుఖపడుతున్నారు. బహు కొద్ది మంది దోపిడీవర్గంవారే అభివృద్ధి ఫలితాలను చేజిక్కించుకొని సుఖపడుతున్నారు

దోపిడీకి గురి అవుతున్న కార్మికవర్గం పట్ల, యితర పీడిత ప్రజలపట్ల అభ్యుదయ రచయితలు పక్షపాతం వహించాలి శ్రామికుల శ్రమ ఫలితాన్ని దోచుకుని, లాభాలు గడించుచున్న పెట్టుబడి దారీవర్గానికి అభ్యుదయ రచయితలు విద్వేషులుగావుంటారు అంటే మన సమాజం పీడకులు, పీడితులుగా రెండు వర్గాలు చీలివున్నదనే వాస్తవాన్ని గుర్తించి అందులో పీడిత ప్రజా పక్షపాతిగా అభ్యుదయ రచయిత రచనలు చేయాలి ఆరచయితకు మార్క్సిస్టు సిద్ధాంత అవగాహన వుండాలనడంలో నా వుద్దేశ్యం యిదే మార్క్సిస్టు సిద్ధాంతాన్ని లోతుగా అధ్యయనంచేసి, అందులో నిష్ణాతులయిన వారే అభ్యుదయ రచయిత అని నా అభిప్రాయం కాదు. కాని, వర్గ దృక్పథం తప్పకుండా వుండాలి. వర్గ పక్షపాతం వుండాలి. రచయితలకు వర్గ దృక్పథమా? అంటే అభ్యుదయ రచయితల సంఘం రాజకీయ పక్షమా? అనేవాళ్ళు వుండవచ్చు. రచయితల సంఘం రాజకీయపక్షం కాదు. కాకూడదని కూడ మా అభిప్రాయం. కాని, సామాజిక చైతన్యం కళల్లో ప్రతిఫలించాలంటే వర్గ దృక్పథం కలిగివుండాలి." అన్నారు. శ్రీరామచంద్రారెడ్డి. విప్లవ రచయితల సంఘం పుట్టు పూర్వోత్తరాల గురించి ప్రస్తావిస్తూ దాని పుట్టుకలో దిగంబరుల పాత్రను ఆయన తీవ్రంగా గర్హించారు. మన సాహిత్య చరిత్రలో దిగంబరులంతటి కుసంస్కారులు లేరన్నారు. విప్లవ రచయితల సంఘంలో చేరిన శ్రీ శ్రీ మొదలయినవాళ్ళు అభ్యుదయ రచయితల సంఘంలో ప్రముఖ నాయకులేనని పేర్కొన్నారు. "ఆ సంఘం పుట్టినప్పుడు విప్లవ రాజకీయంతో శ్రీకాకుళ పోరాటానికి ప్రత్యక్ష సమర్ధన, భౌతికంగా పాల్గొనడంవున్నట్లుగా ద్యోతకమైంది. అలాంటి ప్రకటనలు జరిగాయి. కాని ఒక ఏడాదిలోనే ఆ విధానంలో పెద్దమార్పువచ్చింది తాము విప్లవవాదులమే కాని, విప్లవకారులు కామని ఇప్పుడు చెప్పుకుంటున్నారు. అంతేకాదు ఈ మార్పుతో పాటు విరసం నాయకత్వం పట్ల కింది అనుచరుల్లో కూడా మార్పు వచ్చింది. అనగా నాయకుల్ని తిట్టి పోస్తున్నారు. ఏమైనా విరసంలో వచ్చిన యీ మార్పు ఒక విధంగా మంచిదే ఎందుకంటే రచయితల సంఘం సాహిత్యానికే అంకితం కావాలి" అన్నారు శ్రీ రామచంద్రారెడ్డిగారు

పుట్టపర్తి ఆశీస్సులు

ప్రఖ్యాతకవి, పండితులు, సరస్వతీపుత్ర పద్మశ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులుగారు మహాసభకు స్వయంగావచ్చి తమ సందేశాన్నిచ్చారు. తమ సందేశంలో శ్రీ పుట్టపర్తి గారిలా అన్నారు: "నేను శాస్త్రీయంగా మార్క్సిజాన్ని అధ్యయనం చేసిన వాడిని కాదు నాజీవితంలో ఎప్పుడిన అనేక ఒడిదుడుకులు, కష్టాలు నాలో ఈ సమాజం పట్ల తిరుగుబాటు భావానికి కారణమైనాయి. 30 సంవత్సరాల జీవిత కష్టాల్లో నుంచి మార్క్సిస్టు సిద్ధాంతమే మానవజాతి విముక్తికి తోడ్పడుతుందనే విశ్వాసం కలిగింది ఏవో తాత్కాలిక కారణాలతో ఈ భావం ఏర్పడ లేదు

నేను అభ్యుదయ రచయితల సంఘంలో చేరి మీతో కలిసి కృషి చేయలేకపోయినా బయట వుండి మీకు నాశక్తికొలది సహాయం అందిస్తాను, మీ కృషి జయప్రదం కావాలని నిండు హృదయంతో ఆశీర్వదిస్తున్నాను.

తర్వాత కడపజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ జె. వెంకట్రామిరెడ్డిగారు తమ సందేశంలో పీడిత ప్రజలను బలపరుస్తూ వర్గ వ్యత్యాసాల నిర్మూలన కోసం రచనలు చేయసంకల్పించిన అభ్యుదయ రచయితల సంఘాన్ని అభినందించారు.

మహాసభను ప్రారంభించిన శ్రీ నల్ల

(మిగతా 2వ పేజీలో)

ఆగష్టు 23న ప్రభుత్వ సెలవు

ప్రకాశం శత జయంతి సందర్భంగా

హైదరాబాదు, ఆగస్టు 12

కీర్తిశేషులు టంగుటూరి ప్రకాశం పంతులు శత జయంతి సందర్భంగా ఈనెల 23న ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించింది.

ఆరోజు ప్రభుత్వ కార్యాలయాలు మూసి వుంటాయి.

ఢిల్లీ సమీపంలో విమాన ప్రమాదం: 18 మంది మృతి

పార్లమెంటుసభ్యులు శ్రీమతిమినీమాత ఆగంవాసుతోసహా

న్యూఢిల్లీ, ఆగస్టు 12

ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఫోకర్ ఫ్రెండ్‌షిప్ విమానం, గతరాత్రి ఢిల్లీసమీపాన గల మదిపూర్ గ్రామం వద్ద కూలిపోవటంతో నలుగురు విమాన సిబ్బందితోసహా మొత్తం 18 మంది మరణించారు.

మరణించినవారిలో పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి మినీమాత ఆగంవాస్, ముగ్గురువిదేశీయులువున్నారు విదేశీయులలో ఒకరు సోవియట్ యూనియన్‌కు, ఇంకొకరు అమెరికాకు మరొకరు ఆస్ట్రేలి

(మిగతా 2వ పేజీలో)

కొన్ని పత్రాలలో భూసంస్కరణల గురించి
అలజడి
కాని - అన్ని పత్రాలలో అన్నిచోట్లా
పండంటి కాపురం
చిత్రం గురించి అలజడి!!
ఈ చిత్రం గురించి ఎక్కువగా చెప్పనక్కర లేదు!
ఈ దిగువ యిచ్చిన రికార్డు కలెక్షన్లు మీ కే తెలుస్తుంది
24 కేంద్రాలలో — 21 రోజులలో
రూ. 18,19,940 లు
వసూలు చేసిన చిత్రం
పండంటి కాపురం
ఇన్నేళ్ళకు వచ్చింది
సకుటుంబంగా చూడదగిన ఏకైక ఈస్ట్‌మన్‌కలర్ చిత్రం
పండంటి కాపురం

విశాలాంధ్ర

1972 ఆగస్టు 13 ఆదివారం

బంగ్లాదేశ్; భుట్టో వైఖరి

సిమ్లా శిఖరాగ్రసభ భారత ఉపఖండంలో ఉద్రిక్తతను తగ్గించటానికీ, ఉభయదేశాలమధ్య ఉన్న సమస్యలను ద్వైపక్ష చర్చలద్వారా పరిష్కరించటానికి మార్గాన్ని సుగమంచేసింది.

ఉభయ దేశాలలోని ప్రజాతంత్రవాదుల ప్రగాఢవాంఛ కూడ ఇదే.

ఉపఖండంలోసుస్థిరశాంతి నెలకొనాలన్నా, ఉపఖండంలో సమస్యలు సంపూర్ణంగా పరిష్కారం కావాలన్నా బంగ్లాదేశ్ వాస్తవికతను పాకిస్తాన్ గుర్తించవలసి ఉంది. పాకిస్తాన్ జాతీయ శాసనసభ సిమ్లాఒప్పందాన్ని ఆమోదించినపుడు బంగ్లాదేశ్ ను త్వరలోనే పాకిస్తాన్ గుర్తించ గలదని. అట్టి అవకాశాలు ఉన్నట్లు భావించటం జరిగింది. బంగ్లాదేశ్ ను గుర్తించితే, యుద్ధఖైదీల సమస్య పరిష్కారానికై మూడుదేశాల సంప్రదింపులు జరగగలవనికూడ భావించారు. ఆ విధంగా ఉపఖండంలో సుస్థిరశాంతి నెలకొనటానికి ప్రాతిపదిక ఏర్పడగలదని ప్రజాతంత్రవాదులంతా ఆశించారు,

కాని భుట్టో గతకొద్దిరోజులుగా చేస్తున్న ప్రసంగాలు చూస్తే మెరుగవుతున్న సంబంధాలకు చిక్కులు కల్గించేవిగా ఉన్నాయి. సిమ్లా ఒప్పందంలోఉన్న అంశాలను నిర్వచించడంలో ఇదికనపడుతున్నది. ముఖ్యంగా బంగ్లాదేశ్ గుర్తింపు విషయమై భుట్టో ధోరణి సానుకూలంగా లేకపోవటమే కాక, ఆందోళనకు ఆస్కారమిచ్చేదిగా ఉన్నది.

బంగ్లాదేశ్ ను గుర్తించే సమస్యలేదని, అందుచేత వచ్చేవారంలో జరిగే పాకిస్తాన్ జాతీయ శాసనసభ సమావేశంలో బంగ్లాదేశ్ పై చర్చ జరిపే అవకాశంలేదని భుట్టో అన్నారు. ఐక్యరాజ్యసమితి సభ్యత్వానికి బంగ్లాదేశ్ దరఖాస్తును చైనా వీటోప్రయోగంద్వారా తిరస్కరిస్తుందని కూడ భుట్టో హెచ్చరిస్తున్నాడు.

ఐరాసలో బంగ్లాదేశ్ కు సభ్యత్వమివ్వరాదని భద్రతా సంఘంలో చైనాప్రతినిధి వాదించాడు. బంగ్లాదేశ్ ను సమర్థిస్తున్నాయని సోవియట్ యూనియన్, భారతదేశాలను తిట్టిపోశాడు.

ఏడున్నరకోట్లమంది జనాభా కలిగిన బంగ్లాదేశ్ ను గుర్తించ నిరాకరించడం, పైగా పాకిస్తాన్‌ను రెచ్చగొట్టడం చైనా జాతీయ దురహంకారానికి, సంకుచిత దృక్పథానికి నిదర్శనం. ఉపఖండ ప్రయోజనాలకు చైనా అనుసరిస్తున్న వైఖరి పూర్తివిరుద్ధం.

దాదాపు 20 సంవత్సరాలను పైగా చైనా ఐరాస సభ్యత్వాన్ని సామ్రాజ్యవాద దేశాలు తృణీకరించాయి. కాని చిట్టచివరకుసామ్రాజ్యవాదకుతంత్రాలుభగ్నమయి చైనాఐరాసలో సముచిత స్థానాన్ని పొందింది. అదే చైనా నేడు పచ్చి అవకాశవాద, సంకుచిత విధానాన్ని అనుసరిస్తూ బంగ్లాదేశ్ ఐరాస సభ్యత్వాన్ని వ్యతిరేకిస్తున్నది. అత్యధిక దేశాలు నేడు బంగ్లాదేశ్ ను గుర్తించాయి. భద్రతా సంఘంలోని నాలుగు దేశాలు గుర్తించటమే కాక ఐరాస సభ్యత్వానికి కూడ అంగీకారాన్ని తెలిపాయి. ప్రపంచ దేశాల, సకల ప్రజాతంత్ర వాదుల అభీష్టానికి వ్యతిరేకంగా బంగ్లాదేశ్ సభ్యత్వ విషయంలో చైనా పెడుతున్న అడ్డు పుల్లలు కూలిపోక తప్పదు.

బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధాని, విదేశాంగ మంత్రులు చైనాకు స్నేహ హస్తాన్ని సాచారు. ఉపఖండంలోసుస్థిర శాంతి నెలకొల్పటానికి ఉవ్విళ్లూరుతున్నారు. కాని భుట్టో, చైనాల వైఖరి తద్భిన్నంగా ఉంది.

ఉప ఖండంలో ఉద్రిక్తతను పెంచే చైనా విధానాన్నుండి విడివడి, సిమ్లా ఒప్పందం భావాన్ని ముందుకు తీసుకుపోయే వాస్తవికతను భుట్టో ప్రదర్శించటం సముచితం.

వెంటనే అత్యవసర ఆహార ఉత్పత్తి కార్యక్రమం

రాష్ట్రాలకు కేంద్రం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 11

కరువు పరిస్థితి దృష్ట్యా రానున్న వినాశాన్ని నిరోధించి సాధ్యమైనంతగా ఖరీఫ్ పంటను రక్షించేందుకు అత్యవసర ఆహార ఉత్పత్తి కార్యక్రమాన్ని తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం నేడు కోరింది.

రాష్ట్ర ముఖ్య కార్యదర్శుల సమావేశం అనంతరం మంత్రివర్గ కార్యదర్శి శ్రీ స్వామినాథన్ పత్రికల వారితో మాట్లాడారు.

ఇప్పటినుంచీ సెప్టెంబరు మధ్యకాలం చాలా కీలకమైనవి. ఈ యంత్రాంగాన్ని రాష్ట్రాలు అక్టోబర్ నాటికి బలోపేతం చేయ కానట్లయితే రబీపంట కూడా సర్వనాశనం అవుతుందన్నాడు.

ప్రధాని, ప్రణాళికా మంత్రి సమావేశానికి హాజరయ్యారు. ఖరీఫ్‌పంటను రక్షించాలి, కొత్తగా విత్తనాలు నాటాలనీ, గతవారం కేంద్రం రూపొందించిన అత్యవసర ఆహార ఉత్పత్తి అమలు చేయాలని సమావేశంలో కోరటమైంది.

కరువు పరిస్థితి గురించి ప్రతివారం, పక్షం రోజులకు రాష్ట్రాలు కేంద్రానికి నివేదిక లివ్వాలని సూచించారు.

చౌకడిపోలద్వారా బియ్యం సరఫరాను పునఃవ్యవస్థీకరిస్తున్నామని శ్రీ స్వామినాథన్ పత్రికలవారితో అన్నారు.

కేవలం 3 రాష్ట్రాల్లోనే

చౌకడిపోలు కేవలం మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాల్లో మాత్రమే విజయవంతమయ్యాయని ఆయన అన్నారు. మిగతా 75 వేల డిపోలలో 25000 డిపోలు అసలు లేనేలేవు: లేదా సరిగా పనిచేయ లేదు.

విజయవాడలో నిరాహారదీక్ష విరమణ

విజయవాడ, ఆగస్టు 11

ఈ సంవత్సరం నుండి బోనసు సవరించాలని డిమాండ్ చేస్తూ కార్మిక ఆఫీసుముందు రెండు రోజుల నిరాహారదీక్ష చేసిన విజయవాడ పట్టణ కార్మిక సంఘ ఎ. ఐ. టి. యు. సి. అధ్యక్షులు శ్రీ బోళ్ళభట్ల సత్యనారాయణ నారింజ రసం త్రాగి విరమించారు.

నిరాహారదీక్ష విరమణానంతరం జరిగిన బహిరంగసభలో శ్రీ బోళ్ళభట్ల ప్రసంగిస్తూ, ఈ పోరాటంలో వ్యక్తమైన కార్మిక, కర్షక ఐక్యత ముమ్ముందు కొనసాగాలని అన్నారు. పోరాటంపట్ల ఎ. ఐ. టి. యు. సి. సంఘీభావాన్ని ఆయన ప్రకటించారు.

కమ్యూనిస్టుపార్టీ జరిపిన భూఆక్రమణ ఉద్యమం, స్థలాల ఆక్రమణ ఉద్యమం, తదితర పోరాటాలవల్లనే భూగరిష్ఠ పరిమితి బిల్లు వచ్చిందని జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ మాలెంపాటి బాలభాస్కరరావు అన్నారు. ప్రస్తుత బిల్లు వల్ల చల్లపల్లి రాజా 5 వేల ఎకరాలభూమి కోల్పోనున్నారనీ, ఈ బిల్లు వల్ల ఏ మీలాభం లేదన్న మార్క్సిస్టుల వాదన అసంబద్ధమన్నారు. ఈ పోరాటాల్లో వ్యక్తమైన కార్మిక, కర్షక ఐక్యతను ఆయన హర్షం వెలిబుచ్చారు.

భూ సంస్కరణల చట్టంలో లొసుగులను ప్రజలు ఉపయోగించుకోరనీ, వాటికి వ్యతిరేకంగా పోరాడుతారనీ ప్రదేశ్ కమ్యూనిస్టు కార్యవర్గ సభ్యులు శ్రీ కపర్థి అన్నారు. "ఒక వైపు కార్మికుల నిరాహారదీక్ష, మరోవైపు రైతుల పికెటింగ్ సాగుతున్నా"యని ఈ పోరాటంలోతలెత్తిన కార్మిక, కర్షక ఐక్యతను ఆయన అభినందించారు.

నిరాహారదీక్ష చేసినవారు, ఊరేగింపుగా పట్టణ కమ్యూనిస్టుసమితి ఆఫీసుకువెళ్ళారు. ఊరేగింపు ముందు మహిళలు నడిచారు.

శ్రీ దాసరి ప్రసంగం

ఈ పోరాటంవల్ల సత్ఫలితాలు రావటం తథ్యమనీ, ఆ సూచనలు ఇప్పుడే కనిపిస్తున్నాయనీ జిల్లా కమ్యూనిస్టు సమితి ఆఫీసు వద్దకు వచ్చిన ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ దాసరి నాగభూషణరావు అన్నారు. 15 వ తేదీన ఊరేగింపు ప్రదర్శనల్లో పాల్గొని జయప్రదం చేయాలని వెల్లడించారు.

బొంబాయి పౌర జీవితం స్తంభన

మున్సిపల్; సిటీ బస్సు

ఆర్. టి. సి; ఉద్యోగుల సమ్మె ఫలితం

బొంబాయి, ఆగస్టు 11

5 రోజులుగా జరుగుతున్న బొంబాయి సిటీబస్సు కార్మికుల సమ్మె నేడు కూడా విజయవంతంగా జరిగింది. ఈ సమ్మె నేడు ఇతర రంగాలకు కూడా విస్తరించటంతో బొంబాయి నగరం స్తంభించిపోయింది.

బొంబే నగరంలోని మునిసిపల్ కార్మికులు కూడా నేటి తెల్లవారుజామున సమ్మె చేశారు. 45 వేల మందిఉన్న మహారాష్ట్ర ఆర్. టి. సి. కార్మికులు కూడా సమ్మెలో పాల్గొన్నారు.

ఈ సమ్మె కార్మికుల బోనస్‌కోసం, అధిక వేతనాలకోసం జరుగుతున్నాయి.

ఇంతవరకూ ఆఫీసులు, తదితరఉన్నతాధికారులు పనులుగడిచేలా చూస్తున్నారుకానీ, వారుకూడా సమ్మెలో చేరడంతో నగర వ్యాపారాలు స్తంభించిపోయాయి.

మునిసిపల్ కార్మికులసమ్మెవల్ల వీధుల్లో ఎక్కడిచెత్త అక్కడే పడివుంది.

ఆస్పత్రులు, ఫైర్ సర్వీసెస్, నీటి సరఫరా తదితర అత్యవసర సర్వీసుల నిర్వహణకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కుంటోంది.

రాష్ట్రవ్యాపితంగా ఆర్. టి. సి. సమ్మెకు గల ప్రభావాన్ని ఇంకా అంచనా వేయలేదని తెలుస్తుంది.

ఆర్. టి. సి. బుకాయింపు

బస్సులు యథాతథంగా నడవగలిగినట్లు ఆర్. టి. సి. ప్రకటించింది. అయినా నైట్ సర్వీసులను రద్దు చేసినట్లు కార్పొరేషన్ ఒప్పుకొంది.

మహారాష్ట్రలో రోజుకు5వేల ఆర్.టి.సి. బస్సులు నడుస్తాయి. వాటిలో 25 లక్షల మంది ప్రయాణం చేసేవారు.

బస్సులు పూర్తిగా నిలిచిపోయాయని యూనియన్ ప్రకటించింది

మూడు కీలుబొమ్మ స్థావరాలు విముక్తి యోధుల వశం

దానాంగ్‌కు దక్షిణంగా

సైగన్, ఆగస్టు 12

దానాంగ్‌కు దక్షిణంగా ఉన్న మూడు కీలుబొమ్మ స్థావరాలను నిన్న వియత్నాం విముక్తి యోధులు ఆక్రమించుకున్నారు.

భారీ ఎత్తున మోర్టార్ కాల్పులు సాగించి ఆ స్థావరాలను కైవసం చేసుకున్నారు. పోరాటంలో అనేకమంది కీలుబొమ్మ సైనికులు హతమయ్యారు.

సైగాన్‌కు ఈశాన్య ప్రాంతంలో 70 కిలోమీటర్లదూరాన నిన్న కీలుబొమ్మ సైనికులపై వియత్నాం విముక్తియోధులు దాడి జరిపి ఒక అమెరికా సైనిక సలహాదారుని హతం చేశారు.

తమ సైనిక సలహాదారుడు కనబడడం లేదని అమెరికా సైనికాధికారులుప్రకటించారు.

ఇలా వుండగా అమెరికా బి-52 విమానాలు ఉత్తర వియత్నాంలోని అనేక ప్రాంతాలపై నిన్న, నేడు అనేక దాడులు జరిపాయి.

స్వతంత్రపార్టీకి ప్రముఖుల రాజీనామాలు

విజయవాడ, ఆగస్టు 12

7 గురు స్వతంత్రపార్టీ ప్రముఖ నాయకులు ఆ పార్టీకిరాజీనామాచేసి, శ్రీ యన్.జి. రంగాను అనుసరించాలని నిర్ణయించుకున్నారు,

రాజీనామా చేసినవారు:

రాష్ట్ర స్వతంత్రపార్టీ ఉపాధ్యక్షుడు, శాసనమండలి సభ్యుడు శ్రీ రాజగోపాల్ నాయుడు. ఈయన చిత్తూరుజిల్లాకు చెందిన వారు.

గుంటూరుజిల్లాకు చెందిన శాసనసభ్యుడు శ్రీ యడ్లపాటి వెంకట్రావు, గుంటూరు జిల్లాకు చెందిన మాజీ శాసనసభ్యుడు శ్రీ కందిమళ్ళ బుచ్చయ్య.

కృష్ణాజిల్లాకు చెందిన శ్రీ హెచ్. ఆర్. కామేశ్వరరావు. గుంటూరు జిల్లాకుచెందిన శ్రీ పసుపులేటి కోటేశ్వరరావు.

చిత్తూరుజిల్లాకు చెందిన శ్రీ నల్లమోతు రాజగోపాలరావు. గుంటూరుజిల్లాకు చెందిన శ్రీ లోడబూరు శ్రీరామమూర్తి.

శ్రీరంగా తీసుకొన్న నిర్ణయం సముచితమైనదని, తాము ఆయనను అనుసరిస్తామని నేడిక్కడ విడుదలచేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

తెనాలి తాలూకా స్వతంత్రపార్టీ కార్యకర్తలు యావత్తూ కాంగ్రెసులో చేరాలని నిర్ణయించినట్లు శ్రీ వెంకట్రావు తెలిపారు.

చిత్తూరుజిల్లా స్వతంత్రపార్టీ కార్యవర్గం జూలై 26 న సమావేశమై కాంగ్రెస్‌లో చేరాలని తీర్మానం చేసిందని శ్రీరాజగోపాల నాయుడు తెలిపారు.

ఈ తీర్మానం మేరకు చిత్తూరు జిల్లా స్వతంత్ర పార్టీ కార్యకర్తలందరూ కాంగ్రెస్‌లో చేరుతున్నారని చెప్పారు.

రాష్ట్రాలమంత్రివర్గాల్లో మార్పులు ?

న్యూఢిల్లీ, ఆగస్టు 12

సమీప భవిష్యత్తులో మూడు రాష్ట్రాల మంత్రి వర్గాలలో మార్పులు జరుగవచ్చునని ఎ ఐ సి సి వర్గాల ద్వారా నేడిక్కడ తెలియ వచ్చింది.

మధ్య ప్రదేశ్ మంత్రి వర్గాన్ని ఆగస్టు 14 వ తేదీన విస్తరించ వచ్చునని తెలుస్తున్నది మంత్రివర్గ విస్తరణకు ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేథీ ప్రధాన మంత్రి అనుమతిని పొందారు.

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ జైల్‌సింగ్ తన మంత్రివర్గం నుంచి ఇద్దరిని తొలగించవచ్చునని ఈ వర్గాలు తెలియజేశాయి. ఈ విషయాన్ని గురించి శ్రీ జైల్‌సింగ్ శ్రీమతి గాంధీతో కేంద్ర నాయకులతో చర్చలు జరిపారు అయితే శ్రీ జైల్‌సింగ్ తన మంత్రి వర్గంలోకి కొత్త వారిని తీసుకొనేది లేనిదీ తెలియలేదు

బీహార్‌లో శ్రీ కేదార్‌పాండే నాయకత్వానగల మంత్రి వర్గాన్ని విస్తరించ వచ్చునని కూడా ఈ వర్గాలు తెలియజేశాయి. ఈ విషయంపై కేంద్ర నాయకులతో చర్చలు జరిపే నిమిత్తం శ్రీ పాండే వచ్చేవారంలో ఢిల్లీకి రానున్నారు.

నిక్సన్ హత్యకు కుట్ర

ఒక వ్యక్తి అరెస్టు

న్యూయార్క్, ఆగస్టు 42

అమెరికా అధ్యక్షుడు నిక్సన్‌ను హత్య చేయించడానికి ప్రయత్నించాడన్న ఆరోపణపై అంద్రూటాపింగ్ అనే యువకుని నిన్న అరెస్టు చేశారు.

అమెరికా అసిస్టెంట్ అటార్నీ విలియం గ్రే నేడిక్కడ ఈ విషయం తెలిపారు.

గత గురువారం రాత్రి అంద్రూటాపింగ్ అనే ఆ యువకుడు డబ్బుకు హత్యలుచేస్తానని చెప్పుకుంటున్న హెన్రీ అనే వ్యక్తిని కలిసి, నిక్సన్‌ను చంపవలసిందిగా ఒప్పందం చేసుకుని అతనికి కొంత డబ్బు ముట్టచెప్పాడని విలియం గ్రే తెలిపారు.

అతనికి వెయ్యిడాలర్లు యివ్వాలని అయన చెప్పాడు.

అంద్రూటాపింగ్‌ను సెంట్రల్ పార్కు పోస్ట్ ఆఫీసు వద్ద అరెస్టు చేశారు.

అతను హెన్రీ అనే వ్యక్తికి డబ్బు యిచ్చింది కూడా అక్కడే.

అనావృష్టి ప్రాంతాలు

(1 వ పేజీ తరువాయి)

సేయతాలూకాలను ఒకమోస్తరైన అనావృష్టి ప్రాంతాలుగా ప్రభుత్వం భావిస్తున్నది.

కడప జిల్లాలో

పులివెందుల, జమ్మలమడుగు, కమలాపురం, ప్రొద్దుటూరు, రాయచోటి, బద్వేల్, కడప, రాజంపేట.

రాజంపేట, బద్వేల్, ప్రొద్దుటూరు తాలూకాలు ఒక మోస్తరైన అనావృష్టి ప్రాంతాలని భావించబడుతున్నాయి.

కర్నూలుజిల్లాలో

డోన్, కోయిలకుంట్ల, ఆలూర్, పత్తికొండ, కర్నూలు, ఆదోని, నందికొట్కూర్, బనగానపల్లి, ఆళ్ళగడ, నంద్యాల, ఆత్మకూర్.

కర్నూలు, డోన్, ఆదోని, ఆలూర్, పత్తికొండ, కోయిలకుంట్ల, బనగానపల్లి తాలూకాలు ఒక మోస్తరైన అనావృష్టి ప్రాంతాలు పరిగణించబడ్డాయి.

ప్రకాశం జిల్లాలో

దర్శి, మార్కాపురం, పొదిలి, గిద్దలూరు, కనిగిరి, అద్దంకి, ఒంగోలు (మూడే), కందుకూరు

దర్శి పొదిలి, కందుకూరు, తాలూకాలు ఒక మోస్తరైన అనావృష్టి ప్రాంతాలుగా పరిగణించబడ్డాయి.

నెల్లూరు జిల్లా

ఆత్మకూరు, ఉదయగిరి, కావలి.

ఆత్మకూరు తాలూకాను ఒకమోస్తరైన అనావృష్టి ప్రాంతంగా ప్రభుత్వం పరిగణిస్తున్నది.

గుంటూరు జిల్లాలో

వినుకొండ, పల్నాడు, సత్తెనపల్లి.

హైదరాబాదు జిల్లాలో

ఇబ్రహీంపట్నం, చేవెళ్ళ (షాబాదు), హైదరాబాదు (పశ్చిమం), హైదరాబాదు (తూర్పు).

చేవెళ్ళ తాలూకా ఒక మోస్తరైన అనావృష్టిప్రాంతంగా పరిగణింపబడుతోంది.

మహబూబ్ నగర్ జిల్లాలో

వనపర్తి, నాగర్ కర్నూల్, మఖ్తల్, కల్వకుర్తి, అలంపూర్, అచ్చంపేట, గద్వాల్, ఆత్మకూర్, కొల్లాపూర్, షాద్‌నగర్

వనపర్తి, కల్వకుర్తి తాలూకాలను ఒక మోస్తరైన అనావృష్టి ప్రాంతాలుగా ప్రభుత్వం పరిగణిస్తోంది.

నల్గొండజిల్లాలో

దేవరకొండ, రామన్నపేట, భువనగిరి, సూర్యాపేట, మిర్యాలగూడెం, నల్గొండ, హుజూర్‌నగర్.

రామన్నపేట తాలూకా ఒక మోస్తరైన అనావృష్టి ప్రాంతంగా పరిగణింపబడుతోంది.

వరంగల్ జిల్లాలో

జనగాం తాలూకా ఒక మోస్తరైన అనావృష్టి ప్రాంతంగా ప్రభుత్వం పరిగణిస్తోంది.

మెదక్ జిల్లాలో

నారాయణ్ ఖేద్.

రాష్ట్ర అభివృద్ధి రుణ పత్రాల ఖాతాదార్లకు సూచన

హైదరాబాద్, ఆగస్టు 11

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అభివృద్ధి ఋణం పద్దుకు డబ్బు జమ కట్టిన వారికి 1972 సెప్టెంబరు 4 వ తేదీన సెప్టెంబరు 3వతేదీ వరకు అయిన వడ్డీతోసహా మొత్తం డబ్బును తిరిగి చెల్లించటం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ నేడొక ప్రకటనలో తెలిపింది.

ఏమైనప్పటికీ ఈ దిగువ తెలిపిన విషయంలో మినహా 1972 సెప్టెంబరు 4 వ తేదీ తరువాత ఋణంపైన సమకూడే వడ్డీని మాత్రం చెల్లించటం జరగదని ఆ ప్రకటనలో తెలిపింది.

ఈ మేరకి ప్రజలనుండి ఋణాలను సేకరించడానికి షరతులను ప్రభుత్వం ప్రకటించ నున్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అభివృద్ధి ఋణం (4 1/2 శాతం వడ్డీ) ఖాతాదార్లు తమ ఖాతాను కొత్తఋణంక్రింద మార్చుకొనే అవకాశం యివ్వబడుతుంది. ఈ అవకాశాన్ని వినియోగించు కున్నవారికి 1972 సెప్టెంబరు 4వ తేదీ నుంచి వడ్డీ కొత్త ఋణం గడువు ముగిసేతేదీ వరకు లభిస్తుంది. ఇంతవరకు ముందుచెల్లించిన వడ్డీ తేదీనుంచే చెల్లించడం జరుగుతుంది. ఈ సౌకర్యాన్ని వినియోగించుకొన దలచుకొన్నవారు ఈ దశలోతిరిగి చెల్లింపుకు దరఖాస్తుచేయనవసరంలేదని ఆ ప్రకటన తెలియజేసింది.

తమ డబ్బును తీసుకోదలచుకొన్న ఖాతాదార్లు ప్రభుత్వ ఋణ కార్యాలయం, ట్రెజరీ, సబ్ ట్రెజరీ, స్టేట్ బ్యాంకు బ్రాంచీ, లేదా అనుబంధ బ్యాంకులలో దరఖాస్తు చేయవలసి ఉన్నది.

రాచమల్లు

(1 వ పేజీ తరువాయి)

పాటి రామచంద్రనాయుడు ఎం. ఏ. ఆంధ్రదేశంలో అభ్యుదయ రచయితల సంఘం గత మూడు దశాబ్దాలుగా సాగించిన కృషిని వివరించారు. గత పది, పదిహేను సంవత్సరాలుగా అభ్యుదయ రచయితల సంఘం స్తబ్ధతలో కూరుకుపోయిన విషయాన్ని విపులీకరిస్తూ ఆ సంఘం అగ్రనాయకులు అలంకరించిన శ్రీ శ్రీ, కొడవటిగంటి, కె. వి. రమణారెడ్డి గార్లకు అందులో బాధ్యత లేదా ? అని ప్రశ్నించారు. అనేకకారణాలవల్ల సంఘంలో ఏర్పడిన స్తబ్ధతను రాజకీయంగా తమలో విభేదించే వారిపై నెట్టడం సబబుకాదన్నారు. గిరిజనులతో కలిసి విరసాన్ని నిర్మించడంకోసం అభ్యుదయ రచయితలసంఘం చచ్చిపోయిందని, ఆసంఘంలో అంతవరకూ ముఖ్యులుగా వున్న శ్రీశ్రీ,రమణారెడ్డి వగైరాలే అనడం ఎంతో సత్యదూరంగా, విడ్డూరంగా వుందన్నారు శ్రీ రామప్పగారు. అభ్యుదయ రచయితలు ఊటోపియన్లు కాదని, కేవలం కరుణరసం ఒలికించేవాళ్ళుకాదని గ్రామీణ వర్గ పోరాటానికి కలాలు అంకితం చేసిన వాళ్ళని ఆయన అన్నారు

అన్నిదాడులు శాస్త్రీయ సామ్యవాద సిద్ధాంతానికే అభిముఖంగావున్న ఈ సమయంలో వర్గ పోరాట పాక్షికత్వం చూపని వారు, సామ్రాజ్యవాదాన్ని ఎలుగెత్తి ఖండించనివారు, సోషలిస్టు దేశాల పట్ల అభిమానం లేనివారు ఏ విధంగానూ అభ్యుదయ రచయిత కాలేరని శ్రీరామప్పగారు వుద్ఘాటించారు

ఆ తర్వాత శ్రీ గజ్జల మల్లారెడ్డిగారు అభ్యుదయ రచయితల సంఘం ఆశయాల గురించి, విరసం పెడ ధోరణుల గురించి వివరించారు.

తీర్మానాలు

శ్రీ సొదుం జయరాం తీర్మానాలు ప్రవేశపెట్టారు. వియత్నాం ప్రజలపై అమెరికన్ యుద్ధోన్మాదులు సాగిస్తున్న దుర్మార్గమైన అమానుష మారణ విధ్వంసకాండను ఈ మహాసభ తీవ్రంగా ఖండించింది.

నమ్మశక్యం కానంత గుండెనిబ్బరంతో, విప్లవదీక్షతో, అంతిమవిజయంపట్ల అచంచల విశ్వాసంతో వియత్నాం వీరప్రజానీకం సాగిస్తున్నన్యాయబద్ధమైనపోరాటంపట్ల ఈ మహాసభ తన విప్లవ సంఘీభావాన్ని ప్రకటించింది

మానవత్వపు విలువలను ప్రేమించే ప్రతి వ్యక్తి, శాంతి, స్వాతంత్ర్యాలను ఆకాంక్షించే ప్రతి వ్యక్తి అమెరికన్ సామ్రాజ్యవాదుల పాశవిక హత్యాకాండ పట్ల తన ఆగ్రహాన్ని ప్రకటించాలని కోరింది.

మరో తీర్మానంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాహిత్యానికి సంకెళ్ళువేసే దుష్ట విధానాన్ని అనుసరిస్తూ విప్లవరచయితల సంఘంవారి కొన్ని ప్రచురణలను నిషేధించడాన్ని మహాసభ నిశితంగా విమర్శించింది.

కార్యవర్గం

ఈ క్రింది వారితో కార్యవర్గం ఎన్నికైంది:

అధ్యక్షులు: శ్రీ వై. సి. వి. రెడ్డి
కార్యదర్శి: శ్రీ సొదుం జయరాం

కార్యవర్గ సభ్యులు

శ్రీయుతులు నల్లపాటి రామప్ప నాయుడు ఎం ఏ, టి చెన్నారెడ్డి ఎం. ఏ. సొదుం గోవిందరెడ్డి, సి. చంద్రశేఖరరెడ్డి బి. ఏ. బి ఎల్, పి. ఎస్ హుసేన్‌బాషా ఐ. సుబ్బారెడ్డి. ఎం.ఏ. ఎల్. ఎల్.బి , గజ్జల మల్లారెడ్డి నియమకాక మరి యిద్దరిని కో ఆప్టు చేసుకొనుటకు కార్యవర్గానికి అధికారం యివ్వబడింది.

శ్రీ వై. సి. వి. రెడ్డి అభినందనలతో సభ జయప్రదంగా ముగిసింది.

దేవరకొండతాలూకా విద్యార్థి మహాసభ

సెప్టెంబరు మొదటివారంలో జరిపేందుకు నిర్ణయం

దేవరకొండ, ఆగస్టు 10

నల్లగొండజిల్లా, దేవరకొండ పట్టణంలో విద్యార్థి ఫెడరేషన్ కార్యాలయంలో యీ నెల 4 వ తేదీన విద్యార్థి ఫెడరేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది సమావేశానికి 60 మంది కార్యకర్తలు హాజరయ్యారు,

తాలూకా ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. గోవర్ధనరెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు. ఆయన ఫెడరేషన్ ఆశయాలను, గతంలో చేసిన పోరాటాలను వివరించారు

దేవరకొండతాలూకాలో 500 ఫెడరేషన్ సభ్యత్వం చేర్పించాలని తీర్మానించింది. సెప్టెంబరు మొదటి వారంలోనే తాలూకా తృతీయమహాసభ జరుపుటకు నిర్ణయించబడింది.

పై కార్యనిర్వహణకు గాను 15 మంది సభ్యులతో కార్యాచరణ సమితి ఎన్నుకోబడింది. ఈ సమితికి కన్వీనర్లు శ్రీయుతులు ఎ. వెంకయ్య, టి నారాయణాచారి, యం జగన్ మోహన్. ఇంద్రారెడ్డి, గోవర్ధనరెడ్డిలను ఎన్నుకున్నారు.

భారత్‌లో కాశ్మీర్ అంతర్భాగమే

శ్రీ ధార్ ప్రసంగం

శ్రీనగర్, ఆగస్టు 11

సిమ్లా ఒప్పందం "కాశ్మీర్ వివాదాన్ని" తిరగతోడించవన్న అభిప్రాయాన్ని ప్రణాళిక మంత్రి శ్రీ డి.పి. ధార్ నేడిక్కడ త్రోసిపుచ్చారు.

1947 లో ఆవిర్భవించిన జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రం భారతదేశంలో అంతర్భాగమేనన్నదే మన వైఖరి అని ఆయనఒకసభలో మాట్లాడుతూ స్పష్టీకరించారు.

కల్లూరు సమితి గ్రామంలో కలరా ఉధృతి: 14 మంది మృతి:

చాలినంత కలరా వాక్సిన్ సరఫరాలేని స్థితి: సత్వర నివారణచర్యల ఆవశ్యకత

(విశాలాంధ్ర విలేకరి)

కల్లూరు, ఆగస్టు 11

కల్లూరు సమితిలోని సుమారు 20 గ్రామాలలో కలరావ్యాపించి యిప్పటికే 14 మంది మరణించారు. 100 మందికిపైగా యీవ్యాధి సోకింది,

ఈ వ్యాధి తీవ్రతపట్ల గ్రామాలలోని ప్రజలు భయభ్రాంతులవుతున్నారు. కూలి దొరకక ఆకలికి అలమటిస్తున్న పేద ప్రజానీకమే అధికంగా యీవ్యాధికి గురవుతున్నారు.

ఒక్క రుద్రాక్షపల్లి గ్రామంలోనే ఒకే రోజు 8 గంటలలో 4 గురు వ్యక్తులు మరణించారు. 30 మందికి వ్యాధి సోకింది

సమితి ఆరోగ్య శాఖ సిబ్బంది వారికి అందుబాటులోవున్న మేరకు నివారణ చర్యలు గైకొంటున్నప్పటికీ, చాలినంత కలరా వాక్సిన్ సరఫరా లేనందున, గ్రామాలలో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోనందున రోజు రోజుకూ యీ వ్యాధి యితర గ్రామాలకు వ్యాపించు చున్నది.

ఈ పరిస్థితి విషమించక ముందే కాలయాపన చేయకుండా సత్వర నివారణ చర్యలు గైకొనటం అత్యవసరం.

విమాన ప్రమాదం

(1 వ పేజీ తరువాయి)

రూపు చెందినవారు

విమాన శిథిలాలనుండి ఇంత వరకు 8 మృతదేహాలను కనుగొనటం జరిగింది.

ఈ విమానం బొంబాయి నుండి ఇండోర్, భోపాల్, గ్వాలియర్‌ల మీదుగా ఢిల్లీ వస్తున్న సందర్భంగా యీ ప్రమాదం జరిగింది. భోపాల్‌లో విమానం గత రాత్రి 7.10 గంటలకు, గ్వాలియర్ నుండి గతరాత్రి 9.10 గంటలకు బయలుదేరినట్లు టెలిఫోన్ ద్వారా యిక్కడికి అందిన వార్తలు తెలియజేశాయి

అగ్నిమాపకదళాలు, పోలీసులు ప్రమాద స్థలానికి వెళ్ళారు.

భోపాల్‌లో 8 మంది ప్రయాణీకులు విమానంలో ఎక్కారని భోపాల్‌లోని ఇండియన్ ఎయిర్‌లైన్స్ ప్రతినిధి తెలియజేశారు.

హృదయవిదారక దృశ్యాలు

ఇండియన్‌ఎయిర్‌లైన్స్‌కు చెందినఫొకర్ ఫ్రెండ్‌షిప్ విమానం ఢిల్లీ శివార్లలోని మదీపూర్ గ్రామంవద్ద కూలిపోవటంతో గ్రామములో విషాదచ్ఛాయలు అలముకున్నాయి ప్రమాదంలో మరణించిన నలుగురు సిబ్బందితో సహా 18 మంది ప్రయాణీకుల మృతదేహాలు ముక్కలుముక్కలై పోయాయి. 2 కిలోమీటర్ల ప్రాంతంలో మృతదేహాలు విమానశిథిలాలు చెల్లాచెదురుగాపడివున్నాయి. ఢిల్లీ విమానాశ్రయంలో దిగటానికి కొద్ది నిమిషాలముందుగా ఈ ప్రమాదం సంభవించింది. ప్రమాద స్థలాన్ని నేటి ఉదయం అధికారులు కనుగొన్నారు.

మరణించిన 18 మందిలో మధ్యప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి మినిమాతా ఆగమ్‌దాస్ వున్నారు.

ఆమె మృతదేహాన్ని కనుగొనే నిమిత్తం ఆమె బంధువులు ప్రమాదస్థలానికి వచ్చారు. శ్రీమతి ఆగమ్‌దాస్ మృతదేహాన్ని గుర్తించటానికి పోలీసులు ఆమె బంధువులకు అనుమతి ఇచ్చారు.

ప్రమాద స్థలానికి అర్ధ కిలో మీటరు దూరంలో వున్న ఒక చెట్టుకు నీలిరంగు చీర వ్రేలాడుతూండటం కనుపించింది.

పోలీసు సూపరింటెండెంటు శ్రీ యం. బి. కౌశల్ విలేకరులతో మాట్లాడుతూ పోలీసు కానిస్టేబుల్ మొదట విమాన ప్రమాదాన్ని చూచారని అన్నారు.

ప్రమాదం జరిగినస్థలాన్ని గుర్తించినట్లు తెల్లవారుఝాము 4 గంటలకు ఇక్కడికి సమాచారం అందిందని చెప్పారు.

పౌర విమానయానశాఖ అధికారులు ప్రాథమిక దర్యాప్తును కొనసాగించేందుకు వీలుగా శవాలకు పోస్టుమార్టం చేయటాన్ని నిలిపివేశామని అన్నారు.

ప్రమాదం జరిగిన స్థలానికి అర్ధఫర్లాంగ్ దూరంలో విమానం ఇంజను పడివున్నదని ఆయన అన్నారు.

ఇటీవల సంభవించిన జపాన్ విమాన ప్రమాదంకంటే ఇది చాలా ఘోరమైందని అన్నారు. జపాన్ విమాన ప్రమాదంలోమరణించిన ప్రయాణీకుల మృతదేహాలుకొన్ని చెక్కు చెదరకుండా వున్నాయని అన్నారు. అయితే ఈ ప్రమాదంలో మరణించిన ప్రయాణీకుల మృతదేహాలు ముక్కలు ముక్కలుగా తెగిపోయి . కిలో మీటర్ల ప్రాంతంలో చెల్లాచెదరుగా పడివున్నాయని అన్నారు. అందుచేత మృతదేహాలను గుర్తించడం కష్టమని చెప్పారు.

పైలెట్ మృత దేహాన్ని కనుగొనటం జరిగిందని అన్నారు, అలాగే యువ దంపతుల మృత దేహాలను కూడా కనుగొనటం జరిగిందని చెప్పారు వారి మృతదేహాలవద్ద పాస్‌పోర్టులు పడివుండటంచేత వారిని గుర్తించటం సాధ్యపడిందని అన్నారు, ఇండోర్‌లో వీరు విమానం ఎక్కారని చెప్పారు. పౌర విమానయానశాఖ అధికారుల ప్రాథమిక దర్యాప్తు పూర్తి అయిన అనంతరం విమాన శిథిలాలను తొలగించటం జరుగుతుందని అన్నారు.

8 మృత దేహాలు లభ్యం

విమాన శిథిలాల నుంచి ఇంత వరకూ మొత్తం 8 మృత దేహాలను కనుగొనటం జరిగింది. పోలీసులు మిగిలిన మృత దేహాల కోసం గాలిస్తున్నారు,

ప్రమాద స్థలంవద్ద కో-పైలెట్ ముక్తియార్‌సింగ్ మృతదేహం విమానం ఇంజన్ శిథిలాల క్రిందవుంది. మృతదేహంపూర్తిగా కాలిపోయి వుంది. ఆయనను గుర్తించటానికి బంగారు గొలుసు, లోహపు కడియం మాత్రం మిగిలి వున్నాయి.

ప్రమాదంపై న్యాయవిచారణ

విమాన ప్రమాదంపై న్యాయ విచారణ జరిపించటం జరుగుతుందని పౌర విమానయాన శాఖ మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ ప్రకటించారు,

విలేజిడెవలప్‌మెంట్ ఆఫీసర్ల నిరశనం

హైదరాబాద్, ఆగస్టు 11

ఆంధ్ర ప్రదేశ్ విలేజి డెవలప్‌మెంటు ఆఫీసర్ల అసోసియేషన్ ప్రతినిధులు, నేడు సెక్రటేరియట్ ముందు నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించారు.

అఖిలభారత విలేజి లెవెల్ వర్కర్ల సమాఖ్య సభ్యులు శ్రీ కె. జగ్గారావు, శ్రీ వెంకటేశ్వరరావు (కృష్ణా) శ్రీ టి. డి. రామారావు (ఖమ్మం) నిరవధిక నిరాహార దీక్షజరుపుతున్నారు. వీరితోపాటు శ్రీయుతులు ఏ.మునీశ్వర్, వి రంగారావు ఎం. రాజేశం నేడు రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

విలేజి డెవలప్‌మెంటు ఆఫీసర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలని, సర్వీస్ నిబంధనలను ఖాయిచేసి, ప్రమోషన్ అవకాశాలు కల్పించాలని, వేతనాల పునర్వ్యవస్థీకరణ, సెలక్షన్ గ్రేడ్ అమలు తదితర కోర్కెల సాధనకై వీరు ఆందోళనను ఉపక్రమించారు.

నిరాహార దీక్షా కార్యక్రమాన్ని శాసనమండలి సభ్యులు శ్రీ వి. ఏ. రాఘవాచారి ప్రారంభించారు.

అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ టి. ఎల్. బాబూరావు ఆహ్వానం చెప్పారు.

కార్యదర్శి శ్రీ యం. అనంతరాములు మాట్లాడుతూ, తమ కోర్కెలపట్ల ప్రభుత్వం సవతితల్లి ప్రేమను చూపుతున్నదని, ఉద్యోగులు విధి లేక నిరాహార దీక్ష జరపాల్సి వచ్చిందని అన్నారు.

రాష్ట్ర ఎన్. జి. వో. అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ బి.డి. రామకృష్ణారావు, శాసన సభ్యులు శ్రీ ఎ శ్రీరాములు, శాసన మండలి సభ్యులు శ్రీ సి రామబ్రహ్మం ఉద్యోగుల కోర్కెలను బలపరుస్తూ ప్రసంగించారు.

అన్నారు.

మైక్రోఫైన్డ్ ఆస్ప్రో
త్వరగా కరుగుతుంది, త్వరగా ఇముడుతుంది
కనుకనే మామూలు బిళ్ళల కన్నా
రెట్టింపు త్వరగా పనిచేసి నొప్పిని తొలగిస్తుంది.



మైక్రోఫైన్డ్ ఆస్ప్రో: తలనొప్పి • పన్నునొప్పి • జలుబు • ఫ్లూ • గొంతునొప్పి • వంటి నొప్పులకు వాడండి.
మోతాదు: పెద్దవారికి: రెండు బిళ్ళలు, అవసరమైతే మళ్ళీ వేసుకోండి. పిల్లలకు. ఒక బిళ్ళ లేదా మీ డాక్టరు సలహా ప్రకారం వేసుకోవాలి
నొప్పిని అతిశీఘ్రంగా తొలగించడానికి ఆస్ప్రో మాత్రమే మైక్రోఫైన్డ్ చేయబడినది
A.G.58 TL

వాస్తవాధీనరేఖ నిర్ణయంపై కార్యక్రమం

5 రోజుల్లో ప్రారంభమవుతుందని లెఫ్టినెంట్ జనరల్ శ్రీ భగత్ వెల్లడి

సుచేత్‌ఘర్, ఆగస్టు 11

జమ్మూ-కాశ్మీర్‌లో వాస్తవాధీన రేఖ నిర్ణయం రానున్న 5 రోజులలో ప్రారంభమై 15-20 రోజుల్లో పూర్తి అయిపోతుందని భారత, పాక్ సైనిక ప్రతినిధుల చర్చల్లో పాల్గొన్న భారత ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ శ్రీ పి. ఎస్. భగత్ నేడిక్కడ పత్రికల వారికి చెప్పారు.

భారత-పాక్ సైనికాధికార్ల రెండవరోజున 9 గంటల పాటు చర్చ జరిపిన అనంతరం వాస్తవాధీన రేఖ నిర్ణయంపై ఏకీభావం కుదిరింది.

సంప్రదింపులు పూర్తి అయ్యాయనీ, యింకా మినిట్స్ వ్రాయవలసి ఉందనీ అది రేపు మధ్యాహ్నానికి పూర్తి అవుతుందనీ శ్రీ భగత్ వారికి చెప్పారు.

వాస్తవాధీన రేఖ నిర్ణయం సుదీర్ఘ కార్యక్రమం అనీ, ఉపసంహరణ వివరాలలోకి వెళ్ళవలసివుంటుందనీ చెప్పారు. దీని పద్ధతి గురించి అంగీకరించడం జరిగింది. రంగాల్లో కమాండర్ల స్థాయి సమావేశాలలో యిది అమలు జరుపుతారని శ్రీ భగత్ అన్నారు. కమాండర్ల స్థాయిలో ఉపసంహరణ 5 రోజులలో ప్రారంభమవుతుంది. ఇది పూర్తి కావడానికి 15 నుండి 20 రోజులు పడుతుంది.

డిసెంబరు 14 కాల్పుల విరమణ రేఖ వాత భారత సేనలు కొన్ని ప్రాంతాలను స్వాధీనం చేసుకొనాయన్న పాక్ ఆరోపణ గురించి విలేకరులు ప్రశ్నించారు. ఎవరు స్వాధీనం చేసుకున్నారు. అది ఏమిటి. ఎక్కడ అనేవి ఆసక్తికర ఇబ్బందులని భగత్ అన్నారు. వాస్తవాధీనరేఖ నిర్ణయం, సేనా ఉపసంహరణ ఒక్కసారే జరుగుతాయన్న విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ప్రకటన గురించి అడుగగా "అది ప్రభుత్వం నిర్ణయించ వలసిన విషయం" అన్నారు.

కొన్ని అంశాలపై పాక్ ప్రతినిధివర్గం రావల్పిండితో చర్చించడంవల్ల ఒప్పందం జరగడంలో జాప్యం అయిందని అంతకు ముందు ఢిల్లీవర్గాలు సూచన ప్రాయంగా తెలిపాయి

గుంటూరులో
ది 26-8-72 శనివారం
శ్రీ హజరత్ కాలెమస్తాన్ షా వలియా గారి 79 వ సంవత్సరపు
ఉరుసు
సందలు, ఉత్సవములు బహు వేడుకగా జరుగును గాన భక్తులెల్లరు రా ప్రార్థన.
ధర్మకర్త: రావి భావాజీమస్తాన్

దస్తావేజు పోయినది

16-6-1951 తేదీన విజయవాడ వాస్తవ్యులు శ్రీ తిరుమలరాజు సుబ్బరాజుగారివద్ద నుండి ముత్యాలంపాడులోని సర్వే డి నెం 383 దు 210 చ. గ. నివేశన స్థలమును నేను విజయవాడ సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో విక్రయ దస్తావేజు రిజిష్టరు చేయించుకొన్నాను. సదరు విక్రయ దస్తావేజు (డాక్యుమెంటు నెం. 1436 of 1951) పోయినది. ఎవరికైనా దొరికినచో నాకు ఇచ్చిన వారికి బహుమతి ఇవ్వబడును.

ఇట్లు
ఇస్కేపల్లి వెంకటనరసరాజు,
ముత్యాలంపాడు.

లాంచీ మునిగి 150 మంది మృతి

ఢాకా, ఆగస్టు 12

గతరాత్రి బురి గంగానదిలో మోటారులాంచి తల్లక్రిందులై 150 మంది మునిగి పోయారు.

సరదుల ఓవరో ఢీకొన్న ఫలితంగా యీ లాంచీకి యీ ప్రమాదం జరిగింది.

లారీ ప్రమాదంలో పోలీసు మృతి

నల్లగొండలో

హైదరాబాద్, ఆగస్టు 11

గతరాత్రి వేగంగా వెడుతున్న లారీ ప్రమాదానికి గురైన నల్లగొండ పోలీసు స్టేషన్‌కు చెందిన హెడ్‌కానిస్టేబుల్ శ్రీ ఎస్. నరసయ్య అక్కడికక్కడే మృతి చెందారని నేడిక్కడకు అందిన అధికార సమాచారం తెలిపింది.

కుటుంబ ప్రాతిపదికగా పన్నుల మదింపు

ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు లోక్‌సభలో సుశీలా రోహత్గి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 11

ఆదాయపుపన్ను, సంపద పన్నులను అంచనా వేసే నిమిత్తం భార్య, భర్త, ముగ్గురు మైనరు పిల్లలుగల కుటుంబాన్ని ప్రాతిపదికగా తీసుకొనే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆర్థికశాఖ డిప్యూటీ మంత్రి శ్రీమతి సుశీలా రోహత్గి నేడు లోక్‌సభలో తెలియజేశారు.

ప్రత్యక్ష పన్నుల విచారణ కమిటీ (వాంఛూ కమిటీ)లోని 5 గురు సభ్యులలో ముగ్గురు సభ్యులు ఈ ప్రతిపాదనను వ్యతిరేకించారని, మిగతా యిద్దరు సుముఖతను వ్యక్తం చేశారని ఆమె తెలియజేశారు.

కరెన్సీ మార్పిడి

సరిహద్దు ప్రాంతాలలో భారత్-బంగ్లాదేశ్ కరెన్సీలను, అధికార రేట్లకు విరుద్ధంగా మార్పిడి చేయటాన్ని నిరోధించేందుకు తగిన చర్యలు తీసుకునే విషయాన్నిగురించి భారతప్రభుత్వం, బంగ్లాప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నదని ఆర్థికశాఖమంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు లోక్‌సభలో శ్రీ హరికిశోర్‌సింగ్ ప్రశ్నకుసమాధానంగా తెలియజేశారు.

తిరిగి ఉత్తర, దక్షిణ కొరియాల చర్చలు

పాన్‌మున్‌జోమ్, ఆగస్టు 11

ఉత్తర - దక్షిణ కొరియాల కుటుంబ సభ్యులు తిరిగి కలుసుకొనే విషయమై ఉత్తరకొరియా రాజధాని ప్యాంగ్‌యాంగ్‌లో ఈనెల 30 న తిరిగి సంప్రదింపులు జరపాలని రెండు దేశాల రెడ్‌క్రాస్ నిర్ణయించింది.

ప్రదేశ్ సమితి సమావేశం తేదీల మార్పు

హైదరాబాద్, ఆగస్టు 11

కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సమావేశం ఈనెల 24 నుండి 28 వరకూ జరుగుతున్న దృష్ట్యా ప్రదేశ్ కమ్యూనిస్టు కార్యవర్గం, సమితి సమావేశం తేదీలు మార్చబడినాయి.

కార్యవర్గ సమావేశం ఆగస్టు 31 నుండి సెప్టెంబర్ 2 వరకూ జరుగుతుంది. సమితి సమావేశం సెప్టెంబర్ 12 నుండి 15వరకూ జరుగుతుంది.

సెప్టెంబర్ 11 వ తేదీన నగరంలో తెలంగాణా సాయుధ పోరాట రజతోత్సవాలలో పాల్గొనేందుకు వీలుగా ప్రదేశ్ సమితి సభ్యులంతా 11 వ తేదీనాటికే హైదరాబాద్ చేరుకోవాలని కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ నేడిక్కడ ఒక ప్రకటనలో తెలిపారు.

కళాశాలల్లో ఇంగ్లీషు మీడియం తరగతులు

ప్రారంభించే విషయమై ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ రాజగోపాల్ వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 11

కళాశాలల్లోని ఇంటర్మీడియట్, డిగ్రీ కోర్సులలో ఇంగ్లీషు మీడియం సెక్షన్లు ప్రారంభించేందుకు అనుమతించే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని విద్యా వ్యవహారాల సలహాదారు శ్రీ ఎం. వి. రాజగోపాల్ నేడిక్కడ తెలిపారు.

అయితే కనీసం 50 మంది విద్యార్థులైనా లేకపోతే ఇంగ్లీషు మీడియం ప్రారంభించడానికి అనుమతించడం జరగదని అయన స్పష్టం చేశారు.

ఉన్నత విద్యకు ఇంగ్లీషు విద్యాబోధన సౌకర్యం కల్పించాలన్న ప్రజల అభ్యర్థన దృష్ట్యా మరికొంత కాలంపాటు తెలుగుతో పాటు ఇంగ్లీషు మీడియమ్ కనీస స్థాయి వరకు అనుమతించాల్సిన అవసరాన్ని గుర్తించామని అయన చెప్పారు.

వచ్చే మూడు విద్యా సంవత్సరాలు అంటే 1972-73, 1973-74, 1974-75 సంవత్సరాలను పరివర్తన దశగా పరిగణించిందని, ఈ మూడేళ్ళల్లో ఇంటర్మీడియట్ డిగ్రీ తరగతుల్లో ఇంగ్లీషులో విద్యాబోధన సాగించే సెక్షన్లను ప్రారంభించేందుకు ప్రభుత్వం అనుమతించగలదని, అయితే ఎట్టి పరిస్థితుల్లోనూ కనీసం 50 మంది విద్యార్థులు లేనిదే ఇంగ్లీషు సెక్షన్లు ప్రారంభించడం జరగదని తెలుపుతూ, మరీ అసాధారణమైన ప్రతిభగల విద్యార్థులుంటే మాత్రం 45 మంది వున్నా అనుమతించగలమని శ్రీ రాజగోపాల్ వివరించారు.

తెలుగులో విద్యాబోధనవిధానాన్ని ప్రోత్సహించాలన్న ప్రభుత్వ విధానంలో ఎలాంటి మార్పువుండదని ఆయన స్పష్టీకరించారు.

ఇంగ్లీషు మీడియంలో విద్యార్థుల ప్రవేశానికి ఇంటర్మీడియట్ బోర్డు, విశ్వవిద్యాలయాలు నిర్దేశించిన నిబంధనలనే పాటిస్తారు.

ప్రైవేటు కళాశాలల్లో ఇంగ్లీషుమీడియం సెక్షన్లు ప్రారంభించడానికి ప్రభుత్వంనుంచి గ్రాంటులో పని లేకుండా అనుమతించవచ్చునని, ప్రభుత్వ కళాశాలల్లో ఈ అదనపుసెక్షన్లను, ప్రస్తుతంవున్న వసతులతో, ఉపాధ్యాయులతోనే సరిపుచ్చుకునే పద్ధతిలో ప్రారంభిస్తామని ఆయన చెప్పారు.

ఈ మూడు విద్యా సంవత్సరాల పరిస్థితిని సమీక్షించి, తెలుగు తదితర ప్రాంతీయ భాషల్లో విద్యా బోధనను పటిష్టం చేసేందుకు అనుసరించవలసిన చర్యలనుసూచించడానికి ఒక ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేస్తారని తెలిపారు.

ఉన్నతాధికార సంఘం సిఫార్సుల ప్రాతిపదికగా భవిష్యత్తులో ప్రభుత్వ విద్యావిధానంపై ఒక శ్వేత పత్రం ప్రకటించబడుతుందని శ్రీ రాజగోపాల్ చెప్పారు.

బందరు నుండి 50మంది వలంటీర్లు

విజయవాడ ప్రదర్శనకు

బందరు, ఆగస్టు 10

బందరు తాలూకా యువజన సంఘకార్యకర్తల సమావేశం ఈ నెల 6 వ తేదీన బందరు యువజన సంఘ కార్యాలయంలో శ్రీ సుంకర రామచంద్రరావు అధ్యక్షతన జరిగినది.

జిల్లా యువజనసంఘ కార్యదర్శి శ్రీ కొల్లి నాగేశ్వరరావు, కృష్ణాజిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ మోదుమూడి శ్రీహరిరావు ప్రసంగించారు. విజయవాడలో జరుగు పికెటింగుకు 50 మందిని, 15 వ తేదీ ప్రదర్శనకు 100 మంది యువకులను సమీకరించాలని నిర్ణయించబడింది.

కృష్ణా జిల్లాలో ఒకకారు వరిపంట రెండవకారు నీటి సహాయంతోకాని. లేక గాని, మినుము, పెసర ప్రత్తి, వేరుశనగ, నువ్వు వగైరా పంటలు పండే భూములను రెండు పంటలు పండే భూములుగా వర్గీకరించాలని, ప్రతివార్డుకు,ప్రతి గ్రామానికి ఒక చౌక బియ్యం డిపో ఏర్పాటు చేయాలని, పెడన-కాలేఖాన్‌పేట సిటీ బస్సును కాలేఖాన్ పేటవరకూ నడపించాలని, అలాగే బస్సులో కూర్చునేందుకు వీలుగా సీట్లు ఏర్పాటు చేయించాలని డిమాండుచేస్తూ తీర్మానించడమైనది.

ప్రాథమిక హక్కుల సవరణ

విచారణలో పాల్గొనడానికి రాష్ట్రప్రభుత్వం సంసిద్ధత

న్యూఢిల్లీ, ఆగస్టు 11

రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను సవరించే అధికారం పార్లమెంటుకు వుందా ? లేదా ? అన్న విషయంపై జరగబోయే విచారణలో తాను కూడా పాల్గొనడానికి అనుమతి ఇవ్వవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిన్న సుప్రీంకోర్టును కోరింది.

24, 25, 29 రాజ్యాంగ సవరణలను బలపరచేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున దరఖాస్తు దాఖలుచేసిన శ్రీ పి. పరమేశ్వరరావు తెలిపారు.

గోలక్‌నాథ్ కేసు విషయంలో తన తీర్పును తిరిగి పరిశీలించేందుకు సుప్రీంకోర్టు నిన్న నిర్ణయం చేసిన తర్వాత అక్టోబరులో జరగబోయే విచారణలో తానుకూడా పాల్గొనేందుకు అవకాశంకల్పించవలసిందిగా కోరినవాటిలో ఆంధ్రప్రదేశ్ మొదటిరాష్ట్రం.

కొత్తగా చేసిన మూడు రాజ్యాంగ సవరణలను సమీక్షించేందుకు అక్టోబరు 23 న విచారణ ప్రారంభం కాబోతున్నది. సుప్రీంకోర్టు ఫుల్‌బెంచ్ ఈ విచారణ జరుపుతుంది.

సాలూరులో 150 మంది పికెటింగ్

సాలూరు, ఆగస్టు 12

1970 నుంచి భూ సంస్కరణచట్టాన్ని అమలుజరపాలని, లీజు పట్టాల పద్ధతిని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ నిన్న సాలూరు తాలూకా ఆఫీసు ముందు కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన 150 మంది గిరిజనులు, హరిజనులు పికెటింగ్ జరిపారు.

శ్రీయుతులు వి. తాతయ్య, ఆర్. పరమేశు పికెటింగ్ దళాలకు నాయకత్వం వహించారు.

రెండు రోజులలో లీజు పట్టాలను పునరుద్ధరిస్తానని తహశీల్‌దారు హామీ ఇచ్చారు. కొత్తక్కి గ్రామ భూస్వాములపై తక్షణమే చర్యలు తీసుకుంటామని కూడా హామీ యిచ్చారు.

విశాఖపట్నంలో ఫైనాన్షియల్ కార్పొరేషన్ శాఖ

విశాఖపట్నం, ఆగస్టు 11

కోస్తా ప్రాంతంలోని 4 జిల్లాల్లో పది చిన్న, పెద్ద పరిశ్రమలకు రు. 38.5 లక్షల సొమ్మును మంజూరు చేసిన సర్టిఫికెట్లను నేడిక్కడ రాష్ట్ర ఫైనాన్షియల్ కార్పొరేషన్ మొదటిశాఖ ప్రారంభోత్సవ సందర్భాన అందజేశారు.

మొత్తం మంజూరు అయిన దరఖాస్తుల్లో సగం దరఖాస్తులు, అందిన మూడు రోజుల లోపలే మంజూరు చేయబడ్డాయి.

ఈ శాఖను పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ వెంగళరావు ప్రారంభిస్తూ పరిశ్రమలు నెలకొల్పడంలో పారిశ్రామికులు అనేక అవాంతరాలను ఎదుర్కొనవలసి వస్తున్నందుకు విచారాన్ని వ్యక్తపరిచారు.

పారిశ్రామికులు ఒక ఆఫీసు నుండి మరొక ఆఫీసుకు తిరగడంతోనే సరిపోతున్నదని, ఇకముందు అలాగ జరగకుండా ఈ శాఖ మేనేజర్ తగు జాగ్రత్తలు తీసుకొని, పారిశ్రామికుల ఇబ్బందులను తొలగించాలని కోరారు.

విదేశీకంపెనీలచే రు.1కోటి ఆదాయపుపన్ను బకాయి

న్యూఢిల్లీ, ఆగస్టు 11

భారత్‌లోని విదేశీ కంపెనీలు గతమార్చి నెలనాటికి రు. 1 01 కోట్ల ఆదాయపు పన్నులు బకాయిలు చెల్లించవలసి ఉంది.

బొంబాయిలోని బ్రిటిష్ ఫార్మాస్యూటికల్ కంపెనీ 'మే అండ్ బేకర్ లిమిటెడ్' ఒక్కటే రు. 23 లక్షల ఆదాయపు పన్ను బకాయిపడిందని లోక్‌సభలో నేడు తెలియచేయబడింది.

ఐరాస ప్రధాన కార్యదర్శి పెకింగ్ రాక

పెకింగ్, ఆగస్టు 11

ఐరాస ప్రధాన కార్యదర్శి కర్ట్‌వాల్డీమ్ చైనాలో 6 రోజుల పాటు పర్యటించే నిమిత్తం నేడిక్కడికి వచ్చారు.

మరణశిక్ష రద్దు

పట్నాయక్ ప్రభృతులకు

విశాఖపట్నం, ఆగస్టు 11

స్వాతంత్ర్య దిన రజతోత్సవ సందర్భంగా మరణ శిక్షలను రద్దు చేయాలనే ప్రభుత్వ నిర్ణయం వలన నక్సలైట్ ఖైదీలు శ్రీయుతులు నాగభూషణం పట్నాయక్, కాలేష్, రమణారెడ్డిలు ప్రయోజనం పొందనున్నారు. వీరందరికీ మరణ శిక్ష విధించిన విషయం పాఠకులకువిదితమే.

వీరి మరణశిక్షలను రద్దుచేయవలసిందిగా గతంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు అనేకమంది విజ్ఞప్తి చేయడం జరిగింది.

భూస్వాములను వ్యక్తిగతంగా హత్య చేయడాన్ని ఖండిస్తూ నక్సలైట్ నాయకత్వానికి రహస్య లేఖ రాసినవారిలో శ్రీ పట్నాయక్ ఒకరు.

కొద్ది వారాల్లోనే ధరల తగ్గుదల

ఆర్థికమంత్రి ఆశాభావం

న్యూఢిల్లీ, ఆగస్టు 11

ధరలను అదుపులో పెట్టడానికై ప్రభుత్వం తీసుకొన్న చర్యలవల్ల కొద్ది వారాల్లోనే ఫలితాలు కన్పిస్తాయని, నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చావన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ధరల పెరుగుదలపై పార్లమెంటు ఉభయ సభల్లో చర్చల సమయంలో వెలిబుచ్చిన అంశాలను పునర్విమర్శిస్తూ, పంపిణీ పద్ధతిని పటిష్టం చేసి, విస్తృతపరచాలని శ్రీ చావన్ అన్నారు.

ఇందుకు ప్రధాన బాధ్యత రాష్ట్రాలదే అవుతుందని, కాంగ్రెస్ కార్యకర్తలు, ముఖ్యంగా పార్లమెంటు సభ్యులు ఈ సమస్యను పరిష్కరించుటలో రాష్ట్ర ప్రభుత్వాలతో సహకరించాలని కోరారు.

ప్రతిపక్ష పార్టీలు ఈ సమస్యను రాజకీయ పరంగా ఉపయోగించుకునేందుకై ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు.

చర్చల్లో పాల్గొన్న శ్రీయుతులు డి. ఎన్. తివారి, మూల్‌చంద్ దగా పంపిణీపద్ధతిని రాష్ట్ర ప్రభుత్వాలు సక్రమంగా నిర్వహించలేవనే అనుమానం వెల్లడించారు. ఈ పథకాన్ని పర్యవేక్షణచేసే యంత్రాంగంలోకి లెజిస్లేటర్లను కూడా తీసుకోవాలని సూచించారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి మాట్లాడుతూ లెజిస్లేటర్లు తమ నియోజక వర్గాల్లో ప్రజలకు ప్రభుత్వ విధానాలు తెలియపరచి ప్రజల సహకారం పొందాలని కొన్ని సందర్భాల్లో స్థానిక సమస్యలను స్థానిక స్థాయిలోనే పరిష్కరించ వచ్చునని అన్నారు.

మద్రాస్, ఆగస్టు 10

మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుతం ఫైనాన్సు కమిషన్ ఛైర్మన్ శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధిని కలుసుకొన్నారు.

ముఖ్యమంత్రితో శ్రీ బ్రహ్మానందరెడ్డి 15 నిమిషాలు గడిపారు.

అజిత్‌సింగ్‌నగర్‌లో బహిరంగ సభ

ఇస్కస్ ఆధ్వర్యాన

విజయవాడ, ఆగస్టు 11

భారత-సోవియట్ ఒప్పంద ప్రథమవార్షికోత్సవ సందర్భంగా అజిత్‌సింగ్‌నగర్‌లోని లూనా సెంటర్‌లో ఇస్కస్ ఆధ్వర్యాన నేడు బహిరంగ సభ జరిగింది.

బహిరంగసభకు అధ్యక్షత వహించిన కాంగ్రెస్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ పి. కృష్ణమూర్తి ప్రసంగిస్తూ కాశ్మీర్ సమస్యపై సోవియట్ తన వీటో ద్వారా సామ్రాజ్యవాదుల కుట్రలను భగ్నం చేసిందన్నారు. రాష్ట్ర ఇస్కస్ ఉపాధ్యక్షులు శ్రీ పొన్నం వీరరాఘవయ్య ప్రసంగిస్తూ భారత, సోవియట్ ఒప్పందం అలీన విధానానికి వ్యతిరేకం కాదన్నారు.

యువజన నాయకులు శ్రీ జి. రాధాకృష్ణమూర్తి ప్రసంగిస్తూ సమసమాజ స్థాపనకు కృషిచేయాలన్నారు.

పట్టణ ఇస్కస్ ప్రధాన కార్యదర్శి శ్రీ మహబూబ్ ఆదం ఇస్కస్ చేస్తున్న కృషిని వివరించారు.

విద్యార్థి ఫెడరేషన్ అభ్యర్థుల ఎన్నిక

గుడిపల్లి హైస్కూలు యూనియన్‌కు

దేవరకొండ, ఆగస్టు 10

నల్లగొండ జిల్లా, దేవరకొండ తాలూకా గుడిపల్లి హైస్కూలులో విద్యార్థి యూనియన్ ఎన్నికలలో విద్యార్థి పరిషత్ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. గత సంవత్సరం యూనియన్‌కు ఫెడరేషన్ అభ్యర్థులే ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలలోకూడా యూనియన్‌కు విద్యార్థి ఫెడరేషన్ అభ్యర్థులే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విద్యార్థి పరిషత్‌కు మొదటి ప్రయత్నంలోనే తీవ్రమైన దెబ్బ తగిలింది. యూనియన్ అధ్యక్షులుగా పి. జనార్దనరెడ్డి, ఉపాధ్యక్షులుగా వి. సత్యనారాయణరెడ్డి, కార్యదర్శిగా శ్రీటి దయాకర్ రెడ్డి,సహాయ కార్యదర్శిగా శ్రీ బి లక్ష్మినారాయణ. క్రీడా కార్యదర్శిగా శ్రీ పి భూపతి రెడ్డి, సాంస్కృతిక కార్యదర్శిగా శ్రీ వి. శంకర్, విహారయాత్ర కార్యదర్శిగా శ్రీ టి. ప్రభాకరరెడ్డి, గ్రంథాలయ కార్యదర్శిగా శ్రీ కె. యాదగిరాచారి ఎన్నికైనారు.

ప్రపంచ చదరంగం పోటీ

13వ గేమ్‌లో ఫిషర్ గెలుపు

రెక్‌జవిక్, ఆగస్టు 11

బోరిస్ స్పాస్కీ, ఫిషర్‌ల మధ్య జరుగుతున్న ప్రపంచ చదరంగ పోటీలో 13 వ గేమ్‌లో ఫిషర్ గెలిచారు. తన 69 వ ఎత్తులో పొరపాటు చేయడంవల్ల స్పాస్కీ ఓడిపోవటంజరిగింది. ఆ పొరపాటు నుపయోగించుకొని ఫిషర్, ముందుకు పోవడంతో డ్రా అయ్యే అవకాశం పూర్తిగా పోయింది ఫిషర్ తన 74 వ ఎత్తువేయడంతోనే స్పాస్కీ రిజైన్ చేశారు, దీనితోస్కోర్ 5-8 కి పెరిగింది.

మామూలుగానే ఫిషర్ నేడుకూడా ఆటకు ఆలస్యంగా హాజరయ్యారు. తాను వేయవలసిన 13 ఎత్తులకూ స్పాస్కీకి 20 నిముషాలు మాత్రమే ఉంది. ఫిషర్‌కు 14 ఎత్తులకు 75 నిముషాలు ఉంది. అందువల్ల స్పాస్కీ తప్పనిసరిగా త్వరత్వరగా ఎత్తులు వేయవలసి వచ్చింది. నిన్న ఎక్కువ సమయం తీసుకున్న కారణంగా స్పాస్కీకి చివర్లో ఎక్కువ సమయం మిగల్లేదు.

సీల్డ్ మూవ్ తర్వాత స్పాస్కీ, ఫిషర్‌లు ఆట త్వరత్వరగా ఆడారు. 69 వ ఎత్తులో స్పాస్కీ రూక్‌ను క్వీన్ ముందు గడిలోకి జరపడానికిబదులు, బిషప్ ముందున్న మూడవ గడిలోకి జరిపి చెక్ చెప్పవలసింది. అలా అయితే గేమ్ డ్రా అయి వుండేది.

సినిమా ప్రకటనలు
తప్పక చూడండి !

ఉషశ్రీవారి
మానవుడు-దానవుడు

జెమినివారి
మంచిరోజులొచ్చాయి

రవిశంకర్ పిక్చర్స్‌వారి
మేనకోడలు


రంభా...కేబరా...
రంభా ఊర్వశి నాట్యాలకే మురిసి పోతారు దేవతల్కు
క్లబ్బు డాన్సులతో కేబరాలతో ఊపేస్తారు మనవాళ్ళు!
ఏది బాగుంటాయి!?
చూడండి!
శ్రీ సంజీవి మూవీస్
నీతి నిజాయితీ
నిర్మాతలు: M.లక్ష్మీకాంతరెడ్డి H.V.సంజీవరెడ్డి
కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: సింగీతం శ్రీనివాసరావు
శ్రీ ఫిలింస్
VEEKAY

నీ మాతృభాష హిందీ కాకపోయినట్లైతే

హిందీలో పోస్టు మెట్రిక్ స్టడీస్‌కు యిచ్చే 1850 స్కాలర్‌షిప్‌లలో ఒక దానిని నీవు పొందవచ్చు.

అర్హతలు :

1. నీ మాతృభాష హిందీ భాష కాకుండా వుండాలి. 2. నీవు హిందీ మాట్లాడే రాష్ట్రానికి చెందిన వాడవు కారాదు. 3. నీవు 1971 తరువాత అఖిల యూనివర్శిటీ లేదా బోర్డు పరీక్ష ప్యాసయి వుండాలి.

ఇచ్చు స్కాలర్‌షిప్‌లు :

1972-73 సంవత్సర కాలంలో ఈ క్రింద తెలియజేయబడిన పథకం ప్రకారం స్కాలర్‌షిప్‌లు లభించును.

ఆంధ్రప్రదేశ్	336	వెస్ట్ బెంగాల్	172
అస్సాం	57	అండమాన్ & నికోబార్ దీవులు	1
గుజరాత్	104	దాద్రా & నాగర్ హవేలి	1
జమ్మూ & కాశ్మీర్	18	గోవా, డామన్ & డయ్యూ	3
కేరళ	179	లక్కాడీవ్ మినికాయ్ దీవులు	1
మహారాష్ట్ర	105	మణిపూర్	4
మేఘాలయ	4	అరుణాచల్ ప్రదేశ్	2
మైసూర్	247	పాండిచేరి	2
నాగాలాండ్	2	త్రిపుర	6
ఒరిస్సా	85	మిజోరామ్	1
పంజాబ్	52	చండీగఢ్	1
తమిళనాడ్	347		

దరఖాస్తు ఫారముల ఇతర వివరములకు రాష్ట్రాల/కేంద్ర ప్రాంతాల విద్యాశాఖ డైరెక్టరేట్‌లను సంప్రదించండి. డైరెక్టరేట్లకు దరఖాస్తులు చేరవలసిన ఆఖరు రోజు 31-8-72.

మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ & సోషల్ వెల్‌ఫేర్,
గవర్నమెంట్ ఆఫ్ ఇండియా.

davp – 72/182.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పబ్లిక్‌వర్క్సుశాఖ

కన్‌స్ట్రక్షన్ సర్కిల్-గోదావరి బ్యారేజ్ ప్రాజెక్ట్ ధవళేశ్వరము

టెండరు నోటీసు నెం. 1/72-73

ఈ క్రింది మెటీరియల్సు సప్లయిచేయుటకు ప్రసిద్ధి చెందిన ఫరములు నుండి సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

వరుస నెం.	సప్లయి చేయవలసిన వస్తువుల వివరం	కావలసిన పరిమాణము	ఇ. యం. డి. రూపాయలలో	టెండరు డాక్యు మెంట్ల ఖరీదు	సప్లయి చేయవలసిన కాలం	టెండరు తీసుకొనుటకు ఆఖరు తేది
1	2	3	4	5	6	7
1.	6.5 నుండి 13 మీటర్ల స్టాండర్డ్ పొడవు ఇండియన్ స్టాండర్డ్ 226-62 స్పెసిఫికేషన్స్‌కు సరిపోయే మైల్డ్‌స్టీలు రౌండులు.					
(ఎ)	36 ఎం. ఎం. డయామీటరు	450 టన్నులు	37,000/-	రు. 10-30	1½ నెల	26-9-72
(బి)	20 ఎం. ఎం. డయామీటరు	120 ,,				
(సి)	16 ఎం. ఎం. డయామీటరు	250 ,,				

1) టెండరు డాక్యుమెంట్ల ఖరీదుతో దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేదీ 6-9-72 సాయంత్రము 4 గంటలకు టెండరు షెడ్యూల్సు 6-9-72 నుండి జారీచేయబడును.

2) టెండర్లు ఈ క్రింది సంతకందారునిచే పైన కాలం నెం. 7 లో తెలిపిన తేదీనగాని ఆలోపుగాని సాయంత్రం 4 గంటల వరకు స్వీకరించబడును. తిరిగి అదే రోజు సాయంత్రము గం. 4-30 ని॥లకు టెండర్లు తెరువబడును. టెండరు డాక్యుమెంట్లు ఈ క్రింది సంతకందారుని ఆఫీసులో పైన తెలిపిన తేదీన ఆఫీసు పని వేళలలో పొందవచ్చును. టెండరు డాక్యుమెంట్ల ఖరీదును ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, గోదావరి బ్యారేజ్ మెకానికల్ డివిజన్, ధవళేశ్వరం వారికి చెల్లించబడునట్లు రాజమండ్రి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇన్నీసుపేట బ్రాంచిమీద చెల్లించబడునట్లు డిమాండ్ డ్రాఫ్ట్ తీసి పంపాలి.

3) దరఖాస్తుదారులు ప్రత్యేకించి వారి దరఖాస్తుల్లో టెండరు డాక్యుమెంట్లు పోస్టులో పంపమని చెప్పనిచో దరఖాస్తులు పోస్టుద్వారా పంపబడవు. అట్లు కావలసినచో టెండరు డాక్యుమెంట్ల ఖరీదుకు అదనంగా రు. 5/- లు డిమాండ్ డ్రాఫ్ట్‌ద్వారా చెల్లించాలి. పోస్టుద్వారా పంపినపుడు అవి పోయిన లేక ఆలస్యంగా చేరిన డిపార్టుమెంటువారు బాధ్యులు కారు. టెండరు డాక్యుమెంట్లు సప్లయి చేయకపోయిన లేక అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్స్‌వల్ల టెండరు కాల్ రద్దుచేయబడినచో మినహా టెండరు డాక్యుమెంట్ల ఖరీదు తిరిగి యివ్వబడదు.

(సం) ఆర్. సి. రావు
సూపరింటెండింగ్ ఇంజనీర్ పి. డబ్ల్యు. డి.
కన్‌స్ట్రక్షన్ సర్కిల్ జి. బి. ప్రాజెక్టు
ధవళేశ్వరం.

విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: సి. రాఘవాచారి,
ముద్రణ: స్వతంత్ర ఆర్టుప్రింటర్స్ విజయవాడ-4 R. No. 1138/57

పెళ్ళికి ముందు తల్లిదండ్రులకి,
పెళ్ళయ్యాక కట్టుకొన్న భార్యకి,
ఆతరావత కన్నబిడ్డల సేవలో
అంకితమై పోయే స్త్రీ మూర్తి
అనురాగానికి, వ్యక్తిత్వానికి,
ఫలితం ఏమిటి?
చూడండి!

ఆగస్టు 18 విడుదల!

సుభాషిణీ ఆర్ట్ పిక్చర్సు

వింత దంపతులు

నిర్మాత-దర్శకుడు: కె. హేమాంబరధర రావు

కథ-మాటలు: భమిడిపాటి రాధాకృష్ణ
సంగీతం: కోదండపాణి కెమెరా: శేఖర్-సింగ్
కళ: బియస్.కృష్ణ కూర్పు: బి.గోపాలరావు
నిర్వహణ: కె.మహేంద్ర

NAVRANG

పూర్ణా రిలీజ్

16-8-72 రాత్రి 9-30 గంటలకు వివిధభారతి [విజయవాడ-బి, హైదరాబాదు-సి] కేంద్రములలో ప్రముఖ నటుడు శ్రీ నాగభూషణం వ్యాఖ్యానముతో "వింత దంపతులు" చిత్రం ప్రత్యేక రేడియో కార్యక్రమం వినండి!

పిల్లలపట్ల ప్రేమే తల్లికి ప్రాణమని అట్టి ప్రేమకోసం
ఎంత త్యాగానికైనా సంసిద్ధురాలని చాటి చెప్పే చిత్రం!

త్వరలో!



పతకమూరి సుబ్బారాయుడు సమర్పించు
భానూ మూవీస్

కన్నతల్లి

నిర్మాతలు:
డి.వివేకానందరెడ్డి, రుద్రరాజు సీతారామరాజు

దర్శకత్వం:
టి.మాధవరావు

రచన. ఆచార్య ఆత్రేయ
సంగీతం కె.వి.మహదేవన్
ఫొటోగ్రఫీ. మునీర్ అహ్మద్
నృత్యాలు. హీరాలాల్ కళ తోట
ఎడిటింగ్. బి.గోపాలరావు
నిర్వహణ. పి.నాగభూషణం



లక్ష్మీ ఫిలింస్

LAKSHMI

విశాలాంధ్ర ఆదివారం అనుబంధం 15/8/72

స్వాతంత్ర్య రజతోత్సవ ప్రత్యేక వ్యాసం

భారత జాతీయ విముక్తి పోరాటంలో స్త్రీలు - నేటి సమస్యలు

శ్రీమతి గుజ్జుల సరళాదేవి

"భారతదేశంలో స్త్రీలు సంవత్సరాల తరబడి తమ ముందున్న పరదాలను చించివేసి మాతృదేశం కోసం పని చేయడానికి ముందుకు దూసుకువచ్చారు, గృహిణులుగా తమ బాధ్యతలను నిర్వహించడమే గాక తాము ఇంకా ఏదో చేయాలని దేశం ఆశిస్తున్న సంగతి వారు గమనించారు. వారు చట్ట వ్యతిరేకమయినప్పటికీ ఉప్పు తయారుచేశారు. విదేశీ బట్టల షాపులముందు సారా దుకాణాల ముందు పికెటింగులు చేశారు. అమ్మకం దార్లకూ కొనుగోలుదార్లకు మధ్య ఏకీభావానికై ప్రయత్నం చేశారు. ఏ కొద్ది మంది పురుషులుమాత్రమో చేయగల్గినట్లుగా లాఠీ దెబ్బలు తిని జైళ్ళకు నడిచారు. స్వాతంత్ర్య సమరంలో స్త్రీల వీరోచితపాత్రపై గాంధీజీ ప్రశంసనీయ పలుకులివి!

స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటిషువారి పాలనలో క్రుంగుతున్న భారతదేశంలో ఎలాంటి రాజకీయ ఆర్థిక హక్కులూ లేక, మూఢ నమ్మకాలకూ సాంఘిక దురాచారాలకూ ఘోరంగా బలౌతున్న దయనీయ స్థితిస్త్రీలది.

భారతదేశ పురోగమనానికి తమహక్కుల సాధనకూ కూడా బ్రిటిష్‌వారితో పోరాటం సాగించి భారత బానిస బంధనాలను తెగ త్రెంచాలని గ్రహించారు

"స్వాతంత్ర్య సముపార్జన-స్త్రీల హక్కుల సాధన" ఈ రెంటినీ పరస్పరం సమన్వయించుకుంటూ జాతీయోద్యమంలో స్త్రీలు చైతన్యయుత వీరోచిత పాత్రను నిర్వహించారు. ఇందుకెన్నో అవమానాలను సహించాల్సి వచ్చినా, మరెన్నో కష్టాల నెదుర్కోవలసి వచ్చినా వెనుకంజ వేయక దృఢదీక్షతో మున్ముందుకే సాగారు.

వీరనారి ఝాన్సీలక్ష్మి

వివిధ దశలలో సాగిన స్వాతంత్ర్య పోరాటంలో మొదటినుంచీ కొనదాకా స్త్రీల పాత్ర గొప్పగావుంది 1857 లో స్వాతంత్ర్య పోరాటం ఒకరకంగా వీరనారి - రాణీ ఝాన్సీ లక్ష్మి తో ప్రారంభ మయిందనవచ్చును. బ్రిటీషువారి నిరంకుశ పాలనకు కోపోద్రిక్తురాలయిన ఝాన్సీ లక్ష్మి కత్తిదూసి కదన రంగానికి దూకింది దత్తపుత్రుని మూపునకట్టుకుని మూర్తీభవించిన మాతృమూర్తిలా, జూలు విదల్చిన ఆడపులిలా, కదనసింహంలా, రెండుచేతులా రెండుకత్తులుపట్టి రణరంగంలో స్వైర విహారం సాగించి బ్రిటీషువారిని గడగడలాడించింది. వారికి సింహస్వప్నమే అయింది స్వాతంత్ర్యోద్యమేతిహాసంలో చిరస్థాయిగా తాను నిలచి మహిళాఔన్నత్యాన్ని పెంచింది "ఇండియన్ జోన్ ఆఫ్ ఆర్క్" ఝాన్సీ పేరే ధైర్యసాహసాలకు మారుపేరయింది.

ఆనాటి ఝాన్సీ రాణితో పాటు రణరంగంలో దూకడానికి అనేక మంది స్త్రీలు తయారయ్యారు. బ్రిటిష్ చరిత్రకారుడు "రోడ్సు" ఝాన్సీ యుద్ధ సన్నాహాలలో మహిళలు విశేషంగా పాల్గొన్నారని వ్రాశారు.

1885లో 'జాతీయ కాంగ్రెసు' స్థాపించబడింది. దాదాభాయినౌరోజీ మొదలయినవారి నాయకత్వాన జాతీయోద్యమ కార్యక్రమం కొనసాగుతూవచ్చింది. అయితే అర్జీలు విజ్ఞాపనలు, విన్నపాలతో లాభంలేదని గుర్తించడం జరిగింది బెంగాలు విభజనతో ప్రజల కోపం కట్టలు తెంచుకుంది. 1905 వచ్చే సరికే ఏ మేధావివర్గానికో జాతీయోద్యమం పరిమితమైగాక మధ్యతరగతి వర్గంలోకి ప్రాకింది. వారిలో స్వాతంత్ర్య కాంక్ష తీవ్రతరం కాసాగింది స్వదేశీ ఉద్యమం, విదేశీ వస్తువుల బహిష్కరణ మొదలుగాగల ప్రత్యక్ష కార్యక్రమాలలోకి తిలక్, బిపిన్‌చంద్రపాల్, లాలా లజపతిరాయ్‌ల నాయకత్వాన దిగడం జరిగింది.

రెండో వైపున బ్రిటీషు పాలనకు వ్యతిరేకంగా టెర్రరిస్టు ఉద్యమం ప్రబలింది. బెంగాల్‌లో యువకులు బ్రిటీషు ఆఫీసర్లను చంపడం ప్రారంభించారు. అందులో అనేకమంది యువతులు కూడా పాల్గొన్నారు. బెంగాలులో విద్యార్థినులు ఒక బ్రిటీషు అధికారిని హత్యచేశారు. మరొకళ్ళు గవర్నరుపై విఫల హత్యా ప్రయత్నం చేశారు. వారే కల్పనాదత్ (కల్పనాజోషీ) వీణాదాస్, పూర్ణిమా బెనర్జీలు: ఆ రోజుల్లో ఏ యింట చూచినా వారి నామాలే జపించబడేవి. 'కుదీరాం బోస్' అనే యువకుడు బ్రిటీషు అధికారిని కాల్చివేశాడనే నేరానికి ఉరిశిక్ష విధించారు. ఆ వీర యువ కిశోరుని మాతృమూర్తి, వీర మాత తన కొమరుని దేశ భక్తికి పరవశించింది, పొంగిపోయింది. ఆనంద భాష్పాలతో అభినందించింది. 500 మంది స్త్రీలు ఊరేగింపుగా వెళ్ళి ఆ అదృష్ట మాతృమూర్తిని అభినందించి సభ జరిపారు కలకత్తాలో.

1920 లో స్వదేశీ ఉద్యమం, విదేశీ వస్తు బహిష్కరణ ఉద్యమం అనేక మంది స్త్రీలను ఆకర్షించింది. స్త్రీలు విదేశీ విలాస వస్తువుల వాడకం మానివేశారు. మహిళా లోకంలో ఆవిర్భవించిన జాతీయ చైతన్యానికిది మచ్చుతునక!

హోంరూల్ : అనిబిసెంటు

మహాత్మా గాంధీ నాయకత్వానికి రాక మునుపే ఇద్దరు స్త్రీలు ప్రముఖంగాజాతీయోద్యమానికి నాయకత్వం వహించారు వారిలో ఒకరు విదేశీయులు, మరొకరు స్వదేశీయులు అయిన డా॥ అనిబిసెంట్, "గానకోకిల" సరోజినీనాయుడు. సరోజినీనాయుడు వంగదేశంలోపుట్టి ఆంధ్రదేశంలోమెట్టింది సుమధుర గాయనేగాక కవయిత్రిగా ఎంత మృదువుగా, కోమలంగా వుండేదో స్త్రీల రాజకీయ హక్కులకై జాతీయోద్యమానికై రాజకీయ రంగంలో కఠినంగా వుండేది ఆమె ధైర్యసాహసాలకు, సమయోచిత వ్యంగ్యోక్తులకు ప్రముఖ జాతీయ నాయకులు కూడా బెదురుగానే వుండేది

1917 లో నడుపబడిన "స్వపరిపాలనోద్యమంలో" (హోంరూల్) స్త్రీలు ఎంతో ఎక్కువగాపాల్గొన్నారు ఈ ఉద్యమానికై స్థాపించబడిన "హోంరూల్ లీగ్‌లోకి వేలకొలదిగా స్త్రీలు రిక్రూటయారు.

మద్రాసులో పురుషులను ఆపివేసినపుడు స్త్రీలు ముందుకువచ్చి వారిని విడిపించడానికి కృషిచేశారు. స్త్రీలు ఎంతోఎక్కువగాపాల్గోవటంవల్ల యీ ఉద్యమం 10 రెట్లు బలపడిందో అన్న యీ ఉద్యమం నడిపిన ప్రముఖులలో ఒకరయిన మహిళా నాయకురాలు అనిబిసెంట్ మాటలవల్ల, జాతీయోద్యమానికి స్త్రీల పాత్ర ఎంత పుష్టిని కలిగించిందీ తెలుపుతుంది. 1916 లో అనిబిసెంట్‌ను నిర్బంధంలో వుంచినపుడు ఆమె విడుదలకై స్త్రీలు పెద్దయెత్తున దేశ వ్యాపిత ఆందోళన జరిపారు

1917 లో మద్రాసులో మిసెస్ మార్గరేట్ కజిన్స్ నాయకత్వాన హోంరూల్ ఉద్యమంతో పాటు స్త్రీలు తమకు పురుషులతో సమాన హక్కులు కావాలనే స్వతంత్ర ఉద్యమంలో జోడించి ఉద్యమాలలోపాల్గొన్నారు. సెక్రటరీ ఆఫ్ స్టేట్స్ ఫర్ ఇండియా ఎడ్విన్ మోంటేగ్ వద్దకు సరోజినీనాయుడు నాయకత్వాన రాయబారవర్గం వెళ్ళింది. ఆ రాయబారవర్గంకోసం పురుషులతో తమకు సమాన ఓటు హక్కు కావాలనే ఆశయంతో! అదే సందర్భంగా కలకత్తా జాతీయ కాంగ్రెసుకు అనిబిసెంట్ అధ్యక్షురాలు స్త్రీలకు ఓటు హక్కు కావాలని తీర్మానించడమయినది. బ్రిటన్ నుండి కమిషన్ను పంపుట ప్రారంభమయింది. 1919 లో సౌత్‌బరో సాంఘికంగా అభివృద్ధిగాని స్త్రీలకు ఓటు హక్కు సాధ్యం కాదన్నారు తిరిగి ఉద్యమం ఆందోళన సాగింది. 1926 లో స్త్రీలు శాసనసభలకు ఓటు (పోటీ) హక్కు ఇవ్వబడింది. మొటమొదటి మహిళా లెజిస్లేచర్ కౌన్సిలు సభ్యులు (భారతదేశంలో) ముత్తులక్ష్మిరెడ్డి మరలా ఆందోళన ప్రారంభమైంది 1927 స్త్రీలకు ఆస్థి హక్కును బట్టిఓటింగ్ 2:1 నిష్పత్తి అంగీకరించారు, లూథియన్ కమిటీ పురుషః స్త్రీల నిష్పత్తి 4½:1, తరువాత 7:1 అలా పెరింపు జరిపి వెనక్కు తీసుకున్నారు, తిరిగి ఆందోళన సాగింది.

1933 లో భారత రాజ్యాంగ సంస్కరణల కోసం ఏర్పాటయిన ఇండియన్ కాన్‌స్టిట్యూషనల్ రిఫారమ్-జాయింట్ పార్లమెంటరీ కమిటీ ప్రతినిధివర్గం (1) పురుషులతో సమంగా ఎలాంటి రిజర్వేషను లేకుండా ఓటింగు నేరుగా (2) కులమత భేదాలు లేకుండాను ఎలెక్షన్ జరగాలని కోరారు. వారితో రాజకుమారిఅమృతకౌర్‌పాల్గొన్నారు కానీ లభించలేదు 1935 రాష్ట్ర సంఘాలలో పాల్గొనడం స్థిరపరచారు బ్రిటీషువారు తయారుచేసిన 1935 ఇండియన్ యాక్ట్‌లో 1937లో విజయలక్ష్మి పండిట్ రాష్ట్రమంత్రి అయింది. ఎట్టకేలకు స్వాతంత్ర్యపోరాటంతో సాగిన రాజకీయ హక్కు స్వాతంత్ర్యంతో పాటు స్త్రీలకు లభించింది.

ఆర్థికంగా ఆస్థి హక్కులు వగైరాల కోసం పోరాటాలు సాగాయి యథాతథంగా వాటితో పాటు జాతీయ పోరాటం ముందుకే సాగింది.

జాతీయోద్యమ మహిళా ముఖ్యులలో శ్రీమతి కమలాదేవి చటోపాధ్యాయ ఒకరు అభ్యుదయ భావాలతో బాగాపనిచేసిన దామె.

1921 లోనే జరిగిన 'మోప్లా' తిరుగుబాటులో అనేకమంది స్త్రీలు వలంటీర్లుగా నమోదయి పాల్గొన్నారు.

అసమాన త్యాగాలు

అలాగే 1921-22 సహాయ నిరాకరణోద్యమంలో వేలాది స్త్రీలు వీధులలోకి వచ్చారు. ఊరేగింపులు, నినాదాలు, నాలుగురోడ్ల కూడలులలో బైఠాయింపులు, సత్యాగ్రహాలు, పికెటింగుల్లో పాల్గొన్నారు. ఎండ కన్నెరుగని వారు వీధిన పడి లాఠీ దెబ్బలు తిన్నారు. తమ నగలను విలాస వస్తువులను తీసి వేశారు. సన్యాసినుల్లా స్వాతంత్ర్యమే ధ్యేయంగా స్వదేశీ ఖాదీ ధరించారు. [illegible] రోజూ నూలు వడికేవారు. అత్తింటినుంచి పుట్టింటినుంచి కొసరి కూడపెట్టుకున్న విలువైన వస్త్రాలు. నగ నాణ్యాలు విసర్జించటమంటే ఏ సర్వసంగ పరిత్యాగులకు మాత్రమే సాధ్యమయే ఈ విలాస విసర్జన వారు ఆచరించారంటే మామూలు మాటలలో చెప్పుకుంటే చాలదు. స్త్రీ ధనంగా పదిలంగా పొందుపరచుకునే నగలు చిల్లపెంకుల్లా విసరి వేశారంటే వారి చైతన్య దీప్తి ఎలా వెలుగొందిందీ వేరుగా వివరించ పనిలేదు.

1929-30 చట్ట ధిక్కారణోద్యమంలో స్త్రీలు ధైర్యసాహసాలతో ముందుకు వచ్చి లాఠీ దెబ్బలుతిని జైళ్ళ పాలయ్యారు.

1930ఏప్రియల్‌లో ప్రఖ్యాతమైన సత్యాగ్రహంవచ్చింది. ఈ ఉద్యమం బ్రిటీషువారు ప్రకృతిసిద్ధమైన సముద్ర ఉప్పుపై వేసిన పన్నుకు వ్యతిరేకంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ మొట్టమొదట ఈ ఉద్యమం క్లిష్టమయినదీ. అనేక కష్టనష్టాలనుభవించవలసి వుంటుంది కనుక స్త్రీలు ఈ ఉద్యమంలో పాల్గొంటే ఇబ్బందులకు గురౌతారని అనుకున్నారు. కానీ స్త్రీలు ఆయన భయ సందేహాలను పటాపంచలు చేసివేశారు వారికై వారు రంగంలోకి దూకారు. ఎవరి విజ్ఞాపన, ఆదేశం లేకుండానే దండి సందర్భంగా గుజరాత్‌లో 12 మైళ్ళు కాలినడకన స్త్రీలు వెళ్ళి సత్యాగ్రహం చేశారు. అక్కడ 18-70 మధ్య వయస్కులు2000మందిస్త్రీలు అరస్టయ్యారు వారు ఉప్పు తదితర పన్నులు చెల్లించుటకు నిరాకరించారు.

నిప్పులు చెరిగే ఎర్రని ఎండలో కాలినడకన వెళ్ళేవారు మైళ్ళ తరబడి ఎక్కడ పోలీసులు అడ్డగిస్తే వెనక్కు తిరగకుండా గొంతులెండుతూన్నా, కడుపు మాడుతూన్నా, నెత్తి చుర్రుమంటున్నా బైఠాయింపు సాగించేవారు. యువతులు, వృద్ధులు, పేదలు - ధనికులు, విద్యావంతులు - అవిద్యావంతులు అయిన మహిళలు అందరూ మహత్తర సహాయ నిరాకరణ యుద్ధంలోకి పరుగెత్తారు! మహిళా దళాలతో జైళ్ళు పొంగిపొర్లాయి!

మహాత్మాగాంధి అరెస్టుఅయ్యారు. సరోజిని నాయుడు ఈ మహోద్యమానికి సారథ్యం వహించారు స్త్రీలు శాంతియుత "యుద్ధ కౌన్సిల్సు" నిర్వహించారు దేశంలోని అన్ని చోట్ల ఈ ఉద్యమాన్ని స్వయంగా నిర్వహించారు

ఆ ఉధృతమయిన ఉద్యమం అందుకున్న పతాక స్థాయి ఏమంటే స్త్రీ పుద్యమం యొక్క అత్యంతాభివృద్ధి ఆ స్త్రీల చేతనే ప్రారంభింపబడి వారి నాయకత్వంలోనే సాగింది. నా మాటలోగాక శ్రీమతి గ్రే మాటలలో చెప్పాలంటే 1921-41మధ్యకాలంలోని సుమారు 20సంవత్సరాలలో అంతవరకు నిర్లక్ష్యంగా వున్నటువంటి భారత స్త్రీలు ఎంతో చైతన్యయుతమైన బాధ్యతాయుత పౌరులుగా మార్పు చెందారు పాంబే కూడలులలో తమ దోవ ఏదో తమకే తెలియని స్త్రీలు తమ పట్టణాన్ని ఆవరించుకున్న సముద్రాన్నిఎపుడూ కంట చూడని స్త్రీలు దేశ భక్తితో తమంతట తాముగా దేశ సేవికలై ఊరేగింపులలోనూ సత్యాగ్రహాలలోనూ పాల్గొన్నారు. మత్తు పానీయాలు, ఇతర దుకాణాల ముందు పికెటింగులు చేశారు. త్రాచు పాములాంటి ట్రాము పట్టాలమీద పడకవేసి [illegible] ముప్పయ్యేసి గంటలపాటు ట్రాఫిక్‌ను నిలిపివేశారు ఈ విధంగా ఎందరెందరో ఆత్మత్యాగం చేశారు.

ఉధృత స్థాయి

ఈ మధ్యకాలంలోనే భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించబడింది. పార్టీ వెనుకనున్న రైతుకార్మిక, వ్యవసాయ కార్మిక వర్గాల ప్రజలూ, మహిళలుకూడా యీ ఉద్యమాలలోకి సమీకరించబడ్డారు. ఆయాసంఘాల క్రింద మహిళలు జాతీయరంగంలోకి కదిలారు. పార్టీ కార్యక్రమం, కదలిక సమీకరణల ద్వారా జాతీయోద్యమానికి రక్త పుష్టిని చేకూర్చింది.

1942 క్విట్ఇండియా ఉద్యమంతో జాతీయోద్యమ స్వరూపం ఉధృదశకు చేరుకుంది. విదేశీ వస్తుబహిష్కరణ ఉధృతంగా అమలు జరుపబడింది విదేశీ వస్తువులు, వస్త్రాలు ఇండ్లలోనివి. షాపులలోనివి వీధులలో కుప్పలుపోసి నిప్పుపెట్టి భోగిమంటలను వేశారు.

ఈ దశలోనూ అనేకమంది స్త్రీలులాఠీ దెబ్బలకు గురయ్యారు. టియర్‌గ్యాస్‌ప్రయోగాలకుగురయ్యారు తుపాకిగుండ్లకు బలయ్యారు జైళ్ళలో కుక్కబడ్డారు కడకు అండర్ గ్రౌండ్‌లకు వెళ్ళారు. అరుణాఅసఫాలి అండర్ గ్రౌండ్‌లో వుండే పత్రికలు, రేడియో నడిపారు.

స్వాతంత్ర్యంవచ్చి 25 సంవత్సరాలుగడిచాయి 25 వ స్వాతంత్ర వార్షికోత్సవాలు జరుపుకుంటూన్న ఈ సందర్భంలో స్త్రీలు 25 సంవత్సరాల ముందు ఎక్కడ వుండేవారు? 25 సం॥లలో ఎక్కడికి వచ్చారు? ఇంకా ఎక్కడికి వెళ్ళాలి? అనే ప్రశ్నలు ఎదురవటం సహజం స్వాతంత్ర్యానంతరం బ్రిటిష్ పాలనలో కంటె స్త్రీల అభివృద్ధి ఏమీకాలేదంటే ఎంత పొరపాటవుతుందో అంతా అయిందని చేతులు ముడుచుకు కూచుంటే అంతకు రెట్టింపు పొరపాటవుతుంది. ఒకరకంగా స్త్రీల రాజకీయ హక్కులు సాధింపబడి నట్లే. [illegible] సభలకూ [illegible] భారత [illegible] సభలలో [illegible]న్నారు. స్థానిక సంస్థలలో పదింట ఒకటో అరో స్త్రీ రిజర్వ్‌డ్ సీట్లలో ఎన్నిక కాబడినవారున్నారు. అయితే యింతవరకూ ఎన్నో పోరాటాలు జరిగినా తండ్రి ఆస్థిలో కొడుకుతోపాటు కూతురు సమాన వారసురాలు కాగలిగే ఆర్థికహక్కు చట్టరీత్యానే లభించలేదు, 1956-6 పాసయిన వారసత్వ చట్టం లోపభూయిష్టంగా వుంది. సాధించుకొన్న కొద్దిపాటి హక్కులను తిరుగతోడే ఛాందసవాదులను నిత్యం ఎదుర్కోవలసి వస్తోంది. సంపూర్ణ ఆర్థిక హక్కు కావాలంటూనే వున్నది పోకుండా అత్యంత మెలకువగా కాపాడుకోవలసివుంది

నేటి సమస్యలు

సాంఘికంగా చూచినపుడు ఇంకా కొన్ని మూఢనమ్మకాలు.దురాచారాలు సాగుతూనే వున్నాయి వాటి ఫలితంగా స్త్రీ నష్టపోతూనే వుంది. 1955-5 హిందూ మారేజి యాక్టు ప్రకారం ముస్లిం స్త్రీలో బహుభార్యా విధానానికి హద్దు గీయబడలేదు 1957-58 లలో కేంద్ర రాష్ట్ర 'వరకట్న నిషేధ చట్టాలు ప్యాసయాయి. కానీ అమలు నామమాత్రంగా కూడా లేదు పరికదా దాని వికృతరూపాలు ఎలా వెర్రితలలు వేస్తున్నదీ అది స్త్రీ విద్యను ఎలా వినాశనకారి అయి అభివృద్ధిని కుంటు పరుస్తున్నదో అన్నది బహిరంగరహస్యమే! బాల్యవివాహాల రద్దుకు, పునర్వివాహాలకు, విడాకుల చట్టం వచ్చింది

కాగా, గ్రామాలలో ఒక మేరకు బాల్య వివాహాలు జరుగుతూంటే మరొక మేరకు పట్టణాలలోను, పల్లెల్లోను ముఖ్యంగా విద్యాధికులలో వైవాహిక సౌభాగ్యానికి నోచుకోక వృద్ధ కన్యలుగా వారి జీవితం అడవి గాచిన వెన్నెలవుతోంది ఒకరకంగా యిది వరకట్న మహాత్మ్యమని చెప్పక తప్పదు విడాకులు సాధారణంగా పురుషుల అవసరాల మేరకే ఉపయోగపడుతోంది దురదృష్టవశాత్తు స్త్రీ నిస్సంతానవతయిన ఏ క్షణం విడాకుల పాలపడాలో అని భర్త పునర్వివాహానికి గుట్టుగా అంగీకరించి కంటనీరు కంటగ్రుక్కుకునే ఘటనలు వున్నాయంటే అవాస్తవం కాదు

వరే స్త్రీ విద్య గురించి చెప్పాలంటే మూడింట యిద్దరు నిరక్షరాస్యులు స్త్రీ అవిద్య ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో మరింత స్పష్టమవుతుంది

ఉద్యోగాలలో, పారిశ్రామికంగా పని చేస్తున్న స్త్రీలు హాస్టళ్ళు, ఆధునిక వంట సౌకర్యాలు చౌకగా లేక, పిల్లలకు చౌకలో సరైన కిండర్ గార్డెన్సు, క్రెచీలు లేక ఏ కొద్దిమందో ఉద్యోగాలలోవుండే స్త్రీలు ఇంటి బాధ్యతలు, బైట బాధ్యతలు ఈ డబల్ డ్రెయిన్ అయి సతమతమవ్వాల్సి వస్తోంది ఆధునిక గృహ పరికరాలు సామాన్య గృహిణికి అందుబాటులో వున్నప్పుడు-బిడ్డలకు సరైన వసతి సౌకర్యాలు జాగ్రత్తలు వున్నపుడు అన్నిరంగాలలోనూ స్త్రీ నిరాఘాటంగా రాణించ గలదు.

ఇవన్నీ యిలావుండగా దేశంలో ప్రబలుతూన్న పేదరికం నిరుద్యోగ మహమ్మారి స్త్రీలను కూడా మ్రింగి వేస్తున్నాయి పెరిగే ధరలతో స్త్రీ గృహ నిర్వహణకై సర్కస్ చేయవలసి వస్తోంది. రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక, మధ్యతరగతి, మేధావి ఆయావర్గ స్త్రీలు ఆయావర్గ సమస్యలనుంచి విడివడి తప్పించుకోలేక పోతున్నారు.

వీటన్నిటికీ నిజమయిన పరిష్కారం లభించాలంటే వర్గ రహిత శాస్త్రీయ సోషలిజమే ధ్యేయం కావాలి అందులోనే స్త్రీకి నిజమయిన ముక్తి విముక్తి అందుకు తగినంత చొరవతో చైతన్యంతో మరొకమారు జాతీయోద్యమ చరిత్రలో తమ పాత్రను పునరావృతం చేయవలసివుందని ఈ స్వాతంత్ర్య రజతోత్సవ సందర్భంగా మననం చేసుకోవడమే గాకశపథం తీసుకోవాలి



సంగీతం పాడే గడియారం



గడియారం సంగీతం పాడుతుందా? అంటే ఆశ్చర్యపోయే వాళ్లు. అది సుప్రసిద్ధ జర్మన్ సంగీత స్వరకర్త వాగ్నర్ స్వరాల్ని ఆలాపిస్తుందంటే మరింత ఆశ్చర్యపోతారనటం నిజం' మ్యూనిచ్‌కు చెందిన ఆచార్య స్ప్రెంగ్ యీ గడియారాన్ని తయారుచేశారు. ఈ గడియారం విశ్వాకారంలో వుంటుంది. గడియారం ఉపరితలం భూమీ, గంటలు చుక్కలు, ముళ్లు చంద్రుడులా వ్యవహరించుతాయి.

గ్రంథసమీక్ష

Communism and Bengal's Freedom Movement

—GAUTAM CHATOPADHYAYA

People's Publishing House, New Delhi.

మేలు ప్రతి : రూ. 20 లు

For Copies :

1. Visalaandhra Publishing House, Vijayawada-2.
2. Visalaandhra Book House,
   Sultan Bazar, Hyderabad.

గౌతం చటోపాధ్యాయ ప్రముఖ మార్క్సిస్టు మేధావి, పరిశోధకుడు, బెంగాల్ స్వాతంత్ర్యోద్యమంపై కమ్యూనిజం కలిగించిన ప్రభావం, పెక్కుమంది బెంగాల్ విప్లవకారులు, ఏ విధంగా కమ్యూనిజం వైపు ఆకర్షితులైందీ ఈ గ్రంథంలో విపులంగా చర్చించారు.

ఇంతవరకూ వెలుగులోకిరాని అనేక అంశాలు యిందులో వున్నాయి.

1871 ఆగస్టు నెలలో ప్రథమ అంతర్జాతీయ కమ్యూనిస్టుసంస్థ, లండన్‌లో జరిపిన ఒక సమావేశం చర్చలు, ఆనాటి 'ఈస్టరన్ పోస్టు' అను ఆంగ్ల దినపత్రికలో ప్రకటితమైనాయి. కలకత్తాలోని కొందరు యువకులు, తామొక సంఘంగా ఏర్పడి అంతర్జాతీయ కార్మిక సంస్థ అనుబంధాన్ని కోరుతూ దరఖాస్తు పెట్టుకున్నారు. లండన్ చర్చలలో కారల్ మార్క్సు పాల్గొన్నాడు. భారతదేశం నుండి యిట్టి దరఖాస్తు రావడం, మార్క్సుతో సహా అంతర్జాతీయ కార్మిక సంస్థ నాయకులను ఎంతగానో ఉత్తేజ పరచింది.

ఈ దరఖాస్తు పెట్టుకున్న విప్లవకారులెవరో మాత్రం ఇప్పటికీ తెలియదు.

1830 లో రాజా రాంమోహనరాయ్, ఫ్రెంచి నౌకలో బ్రిటన్ వెళ్ళినప్పటినుండి, అనేకమంది బెంగాలీ తీవ్రవాదులు, విప్లవకారులు ఏవిధంగా మొదట్లో, ఫ్రెంచి మహావిప్లవంపట్ల, ఆ పిమ్మట, 1917 సోవియటు విప్లవంపట్ల ఆకర్షితులైనారో ఆ గాథలన్నీ రచయిత ఎంతో కష్టపడి సేకరించారు. వలస దేశాల విప్లవోద్యమ పురోగతిపై 1920 లో కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ రెండవ మహాసభలో, లెనిన్, యం. యన్. రాయ్‌ల మధ్య వివాదాన్ని గురించిన ప్రస్తావన ఉంది.

వలస దేశాలలోని బూర్జువా ప్రజాతంత్ర విప్లవాలు మౌలికంగా విప్లవ స్వభావం కలవి. వానిలో హృదయపూర్వకంగా కమ్యూనిస్టులు పాల్గొనాలి. అదే సమయంలో తమ అస్తిత్వాన్ని కాపాడుకోవాలి, ఇది లెనిన్ పంథా.

బూర్జువావర్గం వలసదేశాల్లో విప్లవకరమైనది కాదు. వీలైనంతత్వరలో సామ్రాజ్యవాదంతో చేతులు కలపటానికే ప్రయత్నిస్తుంది కనుక ఎత్తుగడల రీత్యా ఆవర్గంతో కలిసి పనిచేసినప్పటికీ, ఐక్యసంఘటనకు విశేష ప్రాధాన్య మివ్వరాదు. ఇది రాయ్ వాదన.

లెనిన్ అకాలమరణం, రాయ్‌తో కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ తెగతెంపులు చేసుకున్నప్పటికీ, రాయ్ వాదనను మరో రూపంలో, కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ ఆరో కాంగ్రెసు ఆమోదించటం, తత్ఫలితంగా భారత కమ్యూనిస్టు ఉద్యమం దీర్ఘకాలం ఒంటెత్తు పోకడలకు లోనుగావటం తదితర అంశాలన్నీ రాజకీయ పాఠకులకు చిరపరిచితాలే.

లెనిన్-రాయ్ వివాదం లోటుపాటులు సహజంగానే ఈ గ్రంథ పరిధిలోకిరావు కమ్యూనిజం వైపు మొదట ఆకర్షితులైన బెంగాల్ విప్లవ కారులు 1920 లో తాష్కెంటులో భారత కమ్యూనిస్టు పార్టీని స్థాపించిన ఉదంతం, జాతీయోద్యమంపట్ల వీరు పూర్తి వేర్పాటు వైఖరి ప్రదర్శిస్తుండగా, వారిని పదే పదే యం. యన్ రాయ్ మందలించటానికి సంబంధించిన ఉదంతాలు ఈ గ్రంథంలో పేర్కొనబడ్డాయి.

గోపీన్ చక్రవర్తి, రాధారమణమిత్ర, గోపాల బసక్‌వంటి విప్లవ కారులు. తాము కమ్యూనిస్టు సిద్ధాంతాల వైపు ఎలా ఆకర్షితులైందీ వివరిస్తూ రచయితతో జరిపిన సుదీర్ఘ గోష్ఠి ప్రసంగాలు గ్రంథానికి అనుబంధంగా జతచేయబడ్డాయి.

బెంగాల్‌లో కమ్యూనిస్టు ఉద్యమ ప్రారంభాన్ని గురించి తెలుసుకోగోరే ప్రతి ఒక్కరూ అధ్యయనం చేయవలసినగ్రంథం.

—బలరామమూర్తి

రష్యాలో షెల్లీ ప్రశస్తి

పెర్సి బిస్సీషెల్లీ 150 సంవత్సరాల క్రిందట తన 29 వ ఏటనే మరణించారు.

ఆయన సమాధి ఫలకం మీద "హృదయాలకు హృదయం" అని వ్రాయబడివుంది.

అంతకంటే మంచి మాట ఇంకేముంటుంది? ఆయన కవితలోని ప్రతి పంక్తి మానవుల సంతోషాలను, దుఃఖాలను ఆశలను తెలిపే హృదయ స్పందనలను ప్రతిధ్వనించింది.

1820-30 సంవత్సరాలనాటికే రష్యాలో షెల్లి రచనలు ప్రచారంలోకి వచ్చాయి ఆయన రచనలను గురించిన మొదటివిమర్శనాత్మక పరిశీలన 1864 లో వెలువడింది. షెల్లీ సృజనాత్మక కవితనేగాక; పూర్వ కవుల రచనలలో చాలా అరుదుగా కనిపించే విషయాలను తనచుట్టూవున్న ప్రపంచం పట్లను రాజకీయ, సామాజిక ఘటనల పట్లనూ అత్యంత ఆసక్తిని కూడా ప్రకటించారు.

షెల్లీని అభిమానించే వారిలో చెకోవ్ ఒకరు, షెల్లీని గురించి టాల్‌స్టాయ్ ఇలా అన్నారు. "ఆంగ్లేయ కవులలో షెల్లీ మహోన్నత ఆశయాల గలవాడు ఆయన ఎల్లప్పుడూ సాహసికుడు, నిజాయితీపరుడు గానే వున్నాడు."

ఆయన కవితల అనువాద వెల్లువ 1880-1890 దశకాలలో తలఎత్త నారంభించింది.

ఆయన రచించిన "ప్రోమెతియస్ అన్‌బౌండ్"ను తొలిసారిగా సోవియట్ నాటక సమాజం 1918 మే నెలలో ప్రదర్శించింది. ఆ నాటకాన్ని గురించి సోవియట్ రచయిత ప్రథమ మహాసభలో ప్రస్తావిస్తూ మాక్సిమ్ గోర్కీ యిలా అన్నారు:

"ప్రోమెతియస్ మానవ సంస్కృతి యొక్క శిఖరాలలో ఒకటి."

ఆయన రచించిన "సెన్సి" నాటకాన్ని కూడా సోవియట్ ప్రేక్షకులు చూశారు. అందులో వున్న ఉద్విగ్నత, విప్లవోత్సాహమూ వారి హృదయాలను కదిలించివేశాయి.

సోవియట్ పరిపాలన కాలంలో ఇంగ్లీషులో షెల్లీ రచనలు తొమ్మిదిముద్రణలు పొందాయి. అవి రష్యన్, ఇస్తోనియన్, లాట్వియన్, ఆర్మేనియన్‌భాషలలోకి అనువదించబడి దాదాపు 2 లక్షల ప్రతులు అమ్ముడు పోయాయి.

ఆయనను గురించి అనేక పుస్తకాలూ, వ్యాసాలూ వెలువడ్డాయి. ఆచార్య నెవా ఇవషోవా రచించిన 19 వ శతాబ్దపు పశ్చిమ యూరపియన్ సాహిత్య చరిత్రలో షెల్లీకి ఒక అధ్యాయం ప్రత్యేకించ బడింది, అన్నా ఎలిస్త్రతోవా, సోవియట్ విద్యాసంస్థలకై 19 వ శతాబ్దపు విదేశ సాహిత్యం గురించి ప్రచురించిన వచన వారీ పుస్తకాలలో షెల్లీని గురించి ఒక గ్రంథం వ్రాశారు,

ఇంగ్లీషు కవితకు బైరన్ లాగనే ఒక నూతన పరిధిని ఏర్పరచిన వాడుగా షెల్లీని సోవియట్ విమర్శకులు పరిగణిస్తారు. ఆయన కొత్త సంగీతాన్ని, కొత్తలయను, కొత్త కవితా రూపాలను మాత్రమేగాక ఒక కొత్త సాంఘిక జాగృతినికూడా తీసుకువచ్చారు.

షెల్లీకి పూర్వం ఎవరూ కూడ 'మాస్క్ ఆఫ్ ఆనార్కి' లాంటి కవితను వ్రాయలేక పోయారు.

ఇంకా తెల్లవారతనం...!

డా॥ రాంబాబు

ఇంకా తెల్లవారతనం...
చూడగలం, చూడగలము!!!
ఆలోచన విధంలోన
ఆఫీసుల వేళల్లో
పోలీసుల వేషాల్లో
షోకీలల లాగుల్లో
వర్ధిల్లే అనుకరణం
అనుబంధం [illegible]!
ఇంకా తెల్లవారతనం
చూడగలం చూడగలము!

* * *

న్యాయాధిపతి మెదడులో
న్యాయవాది వాదంలో
న్యాయాలయ పంథాల్లో
కునికిపాట్లను వదిలేచే
శిక్షాస్మృతి మన పద్ధతు
కక్షగ మారినయప్పుడు:
దిగిసే ఉరికంబాల్లో
ఇంకా తెల్లవారతనం
చూడగలం, చూడగలము!

* * *

విద్య, వైద్య, ఉద్యోగా
న్వేషణ చేసేటప్పుడు:
ఫైళ్ళలోన పొదుగులుండు
లంచగొండితనంలోన,
ఆశ్రిత వర్గాభిమాన
ఆధారాల లోతుల్లో:
ఇంకా తెల్లవారతనం
చూడగలం, చూడగలము!
జనసమస్య లణచేసే
ప్రజాస్వామికం మాటున
దారుణ, మారణ, కేళీ
విన్యాసం చేయునపుడు:
లాఠీ, బూటీలోన
ఇంకా తెల్లవారతనం
చూడగలం, చూడగలము!

* * *

పట్టినదల్లా మట్టిగ
పదికిరాక పోతుంటే
ప్రతిభను యీ రాజ్యంలో
గుర్తింపక పోతుంటే
దూరపు కొండల నునుపుగ
భావించే అలవాటున
నిస్పృహ జ్వాలా కీలలు
కమ్ముకు ముంచేస్తుంటే
ఇంకా తెల్లవారతనం
చూడగలం, చూడగలము

* * *

ప్రభువుల చిత్తానికంటు
దరఖాస్తుల పంపినపుడు,
చిత్తగించ ప్రార్థనంటు
సంతకమును చేయునపుడు
తోటి మానవుల మనం
ద్రోహులుగా పరిగణిస్తూ,
కృపాకటాక్షం ముందు
వంగి సలామన్నప్పుడు,
దిగజారిన తరానికి
కర్మను ముడివేసినపుడు
దట్టించిన సీసమునకు
ఉత్తేజం చేస్తుంటే,
ఇంకా తెల్లవారతనం
చూడగలం చూడగలము!

* * *

రూపాయికి విలువ తగ్గి
మనిషి తరుగుతున్నపుడు,
ధాన్యాదుల ధరలు పెరిగి
రక్తం పలితూగనపుడు,
వాతావరణం సైతం
వైరివర్గ మవుతుంటే
గళం, కలం, పదం, కదువు
కష్టలుడిగిపోతుంటే
ఇంకా తెల్లవారతనం
చూడగలం, చూడగలము!

* * *

ఎంగిలి మెతుకుల కోసం
కుక్కలతో కీచులాడు
సోదరుని దైన్యంతో
తక్కిన కూటికి అర్రులు
చాచే ద్రోహం ఎవరో
ఇంకా తెల్లవారతనం
చూడగలం, చూడగలము!

* * *

కులాలు, మతాలు, జాతులు
అధునాతనమగుచుంటే
సౌహార్ద్రం నెతిదిక
పదుగా వర్ధిల్లపోతే
రాజకీయ - రంగుల్లో
రాక్షస రమణీయకతను
ఇంకా తెల్లవారతనం
చూడగలం, చూడగలము!

* * *

తిండిలేని నాజూకులు
బుద్ధి లేని వాగ్ధోరణి
తలలు మార్చు [illegible]
అలవాట్లే రాణిస్తూ
తెలుపు, నలుపు లేదలో
కొల్లగొట్టు కొంటుంటే
అమాయకుల ఆత్మాహుతి
అనుక్షణం జరుగునపుడు:
ఇంకా తెల్లవారతనం
చూడగలం, చూడగలము!

* * *

ఇతిహాసాలకు భవం
చెప్పుకు పోతూ పోతూ
దాచిన మన సత్వానికి
[illegible] పోయినపుడు:
ఇంకా తెల్లవారతనం
చూడగలం, చూడగలము!

* * *

కట్టు, బొట్టు, జుట్టు మాట
కట్టీగా వాదేసే
కాకాయుష్యులోన
భజంత్రీల కీర్తనలో
ఇంకా తెల్లవారతనం
చూడగలం, చూడగలము!

* * *

ఉపాధినీయని పట్టా
స్వీకారోత్సాహంలో
చెదురుచూపు భవిష్యత్తు
అంధకార బంధుర్ముఖ
గగ్గోలిన విద్యార్థుల
వాడిన ముఖాలలోన
ఇంకా తెల్లవారతనం
చూడగలం చూడగలము!

* * *

[illegible]
[illegible]
[illegible]
[illegible]
ఇంకా తెల్లవారతనం
చూడగలం, చూడగలము!!!



జంగ్లీ

సీరియల్ కథ

మూలం: కిషన్ చందర్

హిందీనుంచి } నిడమర్తి ఉమారాజేశ్వరరావు
తెనుగుసేత } నిడమర్తి శ్యామలాదేవి

తరనా మేనత్త మొగుడు ఫతేచంద్ మహాపిసినారి, చిరుద్యోగం చేసుకుంటూ వున్నాడు. ఆయన మామూలు బడిపంతులు. ఆయనకి యిరవై రెండేళ్ళ వయస్సు కలిగిన మూగ కొడుకొకడున్నాడు. తండ్రిలాగే వాడుకూడా సరూపి. వాడి పొడ ఎముకలు ముందుకి పొడుచుకవచ్చి వుంటాయి. పెద్దతిన్న కోడి మెడలాగ మెడ ఒక నక్కుడు వాలివుంటుంది వాడి అద్దంలో ముక్కు ఒక పెద్ద గిలకముడి వ్రేలాడుతూంటుంది అనుకోండు పెద్దవాడై, తండ్రిపాదన వరుసై తనను అక్కరకు వస్తాడనీ, తన ముసలితనంలో తనకు ఆసరా అవుతాడనీ ఫతేచంద్ ఎన్నో ఆశలు పెట్టుకున్నాడు. ఏ మెట్రిక్కో ప్యాసై, అటు తర్వాత తన లాగే ఏ మిడిల్‌స్కూలుకో హెడ్మాస్టరు కాకపోతాడా అని కలలు గన్నాడు. అటువంటి తన కొడుకు మూగ వాడు కావడంతో ఫతేచంద్ ఆశాసౌధాలన్నీ పేక మేడల్లా కూలిపోయాయి. మూగవాడు కావడంతో, వ్యవసాయపు పనులకు తప్ప మరెందుకూ పనికి రాకుండా పోయాడు. పోనీ, తనకు కుటుంబ పోషణకు సరిపడా వరకైనా ఉందా అంటే అదీ లేకపోయె. అయినే వుంటే నుంగలెందుకన్నట్లు, భూవసతే వుంటే తనకి బడిపంతులు గిరీ చేసే కర్మెందుకు పట్టుతుంది? తనకు పూరకంత లేదు, మెడకోటాలన్నట్లు, యిప్పుడీ తరనా ఒకటై తయారైంది. వెనక చేసిన పాపానికో శిక్షగా భగవంతుడే దీన్నిక్కడికి పంపినట్లున్నాడు. పోక పోతే ఏమిటీ పీడ. తరనా తండ్రి దగ్గర్నుంచి తరనా పరారీ అయినట్లాయనకి అంతకుముందే టెలిగ్రాం అందింది. పైగా, దారేపోయే శనేశ్వరమా మా యింటికి రమ్మన్నట్టు, పోలీసు నిఘాలో వున్న యీ తరనాని ఎన్ని రోజులని తన యింట్లో ఉంచుకునేట్టు!

పంతులుగారికి దిగాలుగా ఉందంటే, ఉండదూమరి?

పంతులుగారి పెళ్ళాం ఆయనకి "నామాట విని, తరనాని యిక్కడ ఉంచవద్దంటి. నాలుగురోజులు పోయాక, మన అబ్బాయికి దాన్నిచ్చి ముడిపెడదాం" అని సలహా యిచ్చింది.

"నీ సలహా వినడానికి బాగానే వుంది గాని, పెళ్ళి చేస్తే, ఏమవుతుందో యాలై చూసాయాలు నీ దానికిస్తారా? తరనా చెప్పిన కథంతా విని, మళ్ళీ మొదటి కొస్తావేమిటే? పైగా కులం వాళ్ళందరితోటీ వైరం పెట్టుకోవాల్సొస్తుంది."

"తరనా నిప్పులా ఉంది. పిల్లలా వయసులో వుంది. ప్రతిపన్నాట్లు ఏదోవాళ్ళి వస్తుంది. ఇంతోటి మీ మూగ కొడుక్కి పిల్ల ఎక్కణ్ణుంచి వస్తుందనుకుంటున్నారు? మారు కులం పిల్లని మనం చేసుకోము. మన వాళ్ళెవరూ మనకి పిల్లనివ్వరు. ఇంక మన పిల్లాడికి పెళ్ళయ్యేదెప్పుడంట?"

"రామ రామ, ఇది మహాపాపమే!"

"ఇంతకీ మీరనేదేమిటండీ?"

ఫతేచంద్ కటువుస్వరంలో "ఉహూఁ! ఆ పిల్ల మన యింట్లో ఒకక్షణం ఉండటానికి వీల్లేదు."

"అయితే, యిప్పుడేం చేస్తారు?"

"పోయి, పోలీసువాళ్ళకి అయాకే చెప్పేస్తాను."

గుమ్మం బయట ఏదో అలికిడి అయినట్లుకాగా, దంపతులిద్దరూ ఉలిక్కిపడ్డారు. పంతులుగారు తలుపుతీసి, చుట్టూ పరికాయించి చూశారు. గుమ్మంవద్దన ఎవరూ కనిపించలేదు. తరనా బయటి వరండా చివర కూర్చుని కుంపటిమీద రొట్టెలు కాలుస్తోంది

పంతులు తలవంచుకుని యింటినుండి బయటికి వెళ్ళిపోయారు. సాయంకాలంవేళ చమన్‌కోట పడమటి దిక్కునగల పర్వత శిఖరం వెనుక సూర్యుడు అదృశ్యమయ్యే సమయానికి, చమన్‌కోటమీదుగా పఠాన్‌కోట వెళుతున్న ఒక లారీ వాలా మహాదేవ్ లారీని దాగు చేశాడు.

"ఇప్పుడీ లారీని హీనపక్షం అమృతసర్ దాకా నిరాటంకంగా నువ్వు లాక్కెళ్ళొచ్చు, ఎలాగో తంటాలుపడి, ఆ మూలం అతుకుల పెట్టాను."

బఖ్తియారుని చూసి మందహాసం చేస్తూ "అమృతసర్ దాకా చేరుకోగలిగితే అంతకంటె యింకేం కావాలి సర్దార్జీ!" అన్నాడు మహాదేవ్

మహాదేవ్ బండిని స్టార్టు చేశాడు అది ఒక పట్టాన స్టార్టు కాలేదు.

బఖ్తియార్ దిగాల్గా మహాదేవ్ నుద్దేశించి, "దీని సిగ్గోసిరి, దీని యిదాన, పెట్రోల్ యింకా తగలెయ్యడం దేనికి? జానేదేవ్ గురూ!" అన్నాడు.

మహాదేవ్ రాపీగా రహస్యమయ స్వరంలో "నాస్త, ఆగు భాయీ! ఒక్క క్షణంలో దీన్ని దాగు చెయ్యకపోతే చూడు" అన్నాడు. మరి కొంచెం సేపట్లోనే మహాదేవ్ చిరునవ్వు నవ్వుతూ "ఇప్పుడంతా అవ్వల్ రైట్‌గా వుంది," అన్నాడు.

లారీమొదట్లో నత్తలా నడిచి, అంతలోనే స్పీడు అందుకుంది. లారీ స్పీడు అందుకోగానే బఖ్తియార్ మహాదేవ్ ముఖకవళికలు పరిశీలించి చూశాడు. మహాదేవ్ ముఖం సంతోషాతిశయంతో వెలిగిపోతోంది. "ఏం గురూ, సాహెబ్‌గా గుర్తుకొచ్చిందా ఏమిటి, మాంచి ఖుషీగా వున్నావు!" అని ప్రశ్నించాడు బఖ్తియారు.

మహాదేవ్ మళ్ళీ అంతకుముందులాగే రహస్యభరితమైన మునిముని నవ్వులు నవ్వుతూ, "సాహెబ్ లేదు, బీబీలేదు. అంతకంటె పెద్దదే వుంది. తర్వాత!"

జరిగిన కథ:

నవ్వుతూ, తుళ్ళుతూ, బేపర్వాగా కాలక్షేపంచేసే గిరిజన యువకుడు జంగ్లీకి అడవి అంటే ఎంతయిష్టమో, అంత దయా, పొడుగూను. తండ్రి ఆకస్మిక మృతితో, వడ్డీవ్యాపారి బాకీకి ఎద్దుజతలోబాటు సర్వం పోగొట్టుకున్న జంగ్లీ, బొంబాయి వెళ్ళాలనీ, డబ్బు కూడబెట్టి తిరిగి వచ్చి ఎద్దు జత కొనుక్కొని వ్యవసాయం చేసుకోవాలనీ కలలుగంటూ, బొంబాయి రోడ్డుపైలగివున్న లారీలో దూరుతాడు. టార్పాలిన్ క్రిందనగలున్ని చేర్ల సందున అప్పటికే ఒక యువతి దాక్కొని వుంటుంది. డ్రైవరు మహాదేవ్, క్లీనరు బఖ్తియారూ ఆడపిల్లల్ని గూర్చి చెప్పుకునే అసభ్యమైన మాటలు చెవిని పడ్డ తరనా భయపీడితురాలవుతుంది. లారీ దుడుకుకి మీదపడ్డ జంగ్లీపై తరనా కస్సుమంది. చిక్కుచిచ్చి కూర్చున్న జంగ్లీని తబుర్లేపైనా చెప్పమన్న తరనాకు జంగ్లీ తనగోడు చెప్పుకుంటాడు. ఏభున్నర వందల ఓలి తీసుకొని తనను తన తండ్రి పండు ముసలిఅయిన గ్రామ పటేలుకిచ్చి కట్టపెట్టడానికి నిర్ణయించాడనీ, అందుకని తాను అకాల్‌గఢ్‌లో వున్న తనపినతల్లి దగ్గరకు పారిపోతున్నానని చెప్తుంది తరనా. తీరా లారీ అకాల్‌గఢ్ చేరుకునేసరికి, తరనా తండ్రి, ముసలివరుడూ, పోలీస్ ఇన్‌స్పెక్టరూ, తరనా పినతల్లీ రోడ్డుమొగపై నిలబడివుంటారు. ఇన్‌స్పెక్టరు ఆజ్ఞమేరకు ఒకపొడుగాటి సలాకు తీసుకొని హవల్దారు ఉన్నిగట్టాలలో పొడిచివెతికిస్తాడు. తరనాను తన రొమ్ముకు ఆనుముకొని సలాకు పోటునుండి జంగ్లీ ఆమెను కాపాడాడు.

తరనా ఏడుస్తూ, చమన్‌కోటలో మిడిల్‌స్కూలు హెడ్మాస్టరైన తనమేనత్త భర్త దగ్గర ఆశ్రయంపొంది, ఏడవ తరగతి పూర్తిచేసిన తను చదువు కొనసాగించి, తర్వాతనే బొంబాయి వస్తానని జంగ్లీతో చెప్పింది.

లారీ పఠాన్‌కోట సెంటరు చేరుకుంది. డ్రైవరు, క్లీనరు లారీ దిగి ఢాబాకి పోవడంతో జంగ్లీ తరనాలుకూడా క్రిందకు దిగి, కాకా హోటళ్ళ దగ్గరకు చేరుకుంటారు. వీధి గాయకుడూ, వీధి నర్తకి జంగ్లీ, తరనాలకు తిండి పెడతామనీ, తమతో కలిసి ప్రదర్శనలో పాల్గొనమనీ చెప్తారు. జంగ్లీ మురళి వాయించి శ్రోతలను ముగ్ధులను చేశాడు. తరనా చిరునవ్వులు చిందిస్తూ, చిల్లర డబ్బులు వసూలు చేసింది. వీధి నర్తకి గాయకులు తరనా, జంగ్లీలకు భోజనంపెట్టి తమతో ఉండిపొమ్మని ప్రలోభపెట్టారు. జంగ్లీ సరే అనబోతుండగా, వాళ్ళిచ్చిన రెండు రూపాయలను తరనా విసిరికొట్టి, ఏడోక్లాసుదాకా చదువుకొన్న తను బొమ్మరిసాని చేసే అడుక్కుతినే పనికి చస్తే ఒప్పుకోనని నిక్కచ్చిగా చెపుతుంది.

తరనా, జంగ్లీ లిద్దరూ తిరిగి లారీలో చేరారు. ఈలోగా లోడ్ చేసిన ఖర్జూరం, ఆక్రోట్ వగైరా ఎండుపళ్ళ పెట్టెలను కన్నంపెట్టి, కడుపారా తిన్నారు. హాయిగా యిద్దరం కలిసి బొంబాయి పోదాం రారాదా అని తరనాను జంగ్లీ ఆహ్వానించాడు. తను చమన్‌కోటలోని తన బంధువులయింట పదహారో తరగతి పూర్తిచేసిన తర్వాత బొంబాయి వస్తానని తరనా చెప్పింది. చమన్‌కోట రాగానే తరనా దిగిపోయింది. జంగ్లీ నిరుత్సాహపోయాడు. మరమ్మత్తు రావడంతో లారీని వదిలిపెట్టి మహాదేవ్, బఖ్తియార్లు హోటలుకు పోయారు.

జంగ్లీకి చిరాకెత్తి, చమన్‌కోట అడవిలోకి పోయి, చల్లని నీళ్ళుతాగి, పచ్చికమీద నిద్రించి, నిద్రలో తరనాను గురించి కలలుగని, అకస్మాత్తుగా లేచి, గాభరాగా లారీ దగ్గరకు బయల్దేరాడు.

ఇక చదవండి —

లారీ మెల్లి మెల్లిగా పోతూంటే, ఆకస్మాత్తుగా తన నెవరో నెట్టినట్టు కాగా జంగ్లీ ఉలిక్కిపడి, వెనక్కు తిరిగి చూశాడు. ఎట్టి ఎదుట తరనా నిలబడివుంది.

"నువ్వా!"

తరనా ఉలుక్కుండా పలుక్కుండా కొంత సేపు అలాగే నిలబడింది. తర్వాత మౌనంగానే అతని దగ్గరకు వచ్చి చతికిలబడింది.

"తరనా, నువ్వు తిరిగి వచ్చేశావేమిటిలా?"

తరనా అప్పటికీ ఏమీ మాట్లాడలేదు. వాడిపోయిన తోటకూరకాడలా అతని కాళ్ళ ముందు కుప్పకూలిపోయి, ఉన్నిగట్టాపై తల పెట్టుకొని, ఆమె సుకుమార హృదయం ముక్కముక్కలై పోయిందా అన్నట్టు కంటికి కడివెడుగా ఏడ్వసాగింది

జంగ్లీకి ఆమెపట్ల ఎనలేని జాలి కలిగింది. వాడామె చేతిపై తన చేతిని వేసి, ఆమె భుజాన్ని మెల్లిగా నిమురసాగాడు. వెన్వెంటనే ఆమె అతని చేతిని విసిరికొట్టి, నిప్పులు కురిసే కళ్ళతో చూస్తూ "ఛీ, ముట్టుకోకు నన్ను. మీ మగాళ్ళంతా ఒక్కటే, కుద్ర కర్కోటకులు తండ్రేమిటి, పిన తండ్రేమిటి, మేనమామేమిటి, నువ్వేమిటి- ఆడవాళ్ళపట్ల మీరంతా యమదూతలు!"

ఆ మాటలతో తన వీపుమీద ఎవరో కొరడా ఝుళిపించినట్లుకాగా, జంగ్లీ గాభరాగా వెనక్కు తగ్గాడు. అలాంటివాడు కాదేతను! మరి ఈ తరనా తనని గురించి అలా ఎందుకంటోందబ్బా! అనుకుంటూ వాడు ఆశ్చర్యంగా తరనా వంకచూడసాగాడు.

మహాదేవింకా ముసిముసినవ్వులు నవ్వుతూనే వున్నాడు.

మహాదేవ్ నవ్వుచూస్తున్నకొద్దీ బఖ్తియార్‌కి చిర్రెత్తుకొచ్చి, "మళ్ళీ ఏమొచ్చింది, నవ్వుకి?" అని అడిగాడు.

మహాదేవ్ తాపీగా "ఒక పిల్ల ఉంది" అన్నాడు.

బఖ్తియార్ కళ్ళు తెరిచినట్లుగానే ఉండిపోగా, ఆత్రుతగా "ఎక్కడ? ఏది? రోడ్డంతా ఎడారిలా వుంటే ఎక్కడా ఎవరూ నాకు కనిపించడంలేదే!" అన్నారు.

"లారీ వెంబడే పరుగెత్తుకుంటూ వస్తోంది."

"ఎప్పటి మాట, నువ్వు చెప్పేది?"

"సరిగ్గా, నేను ఇంజను స్టార్టు చేశాను చూడు. అప్పుడు."

"తర్వాతేమైంది?"

"ఆ తర్వాత నేను లారీని మెల్లిగా ముందుకు పోనిచ్చాను. అప్పుడాపిల్ల నెమ్మది నెమ్మదిగా లారీని పట్టుకోవాలని తంటాలు పడింది. ఇదంతా నా కెలా కనిపించిందంటావేమో, యిదిగో యీ అద్దంలోంచి కనిపించింది" అంటూ మహాదేవ్ ఒక మూలగా వున్న అద్దం వంక చూపాడు.

బఖ్తియార్ నోటివెంట "ఆ తర్వాత!" అన్నమాట అతి కష్టంమీద వెలువడింది. దాదాపు అతని ఊపిరి నిలిచిపోయినంత పనైంది.

"తర్వాత ఆ పిల్ల పరుగెత్తుకుంటూ, పడుతూ లేస్తూ లారీకి బాగా దగ్గరికి వచ్చేసింది, అంతే, ఆ తర్వాత మాయమై పోయింది."

"ఏమిటి, మాయమై పోయిందా?"

"అన్న మాటేగా! ఇప్పుడాపిల్ల అద్దంలో కనిపించడం లేదు మరి."

"ఆడ దెయ్యం కాదు కదా? ఇంతకీ మాయమై పోయిన ఆ పిల్ల జపోకే మడ్డి మొఖమా? ఏమన్నా కంటికి కాస్త నదరుగా వుందా?"

"బిరు ముఖమేం కాదు, మాంచి అందమైన పిల్ల."

"అయితే, రోడ్డేమన్నా దాన్ని మింగేసిందంటావేమిటి?"

మహాదేవ్ మాంచి హుషారుగా, లారీకి బ్రేకు వేస్తూ, "అబ్బెబ్బే, ఆ పిల్ల లారీపై కెక్కిందని, యిప్పుడు లారీలోనే ఉండి ఉంటుందని నా ఉద్దేశం" అన్నాడు.

సూర్యాస్తమయం అయింది చీకటి నలు దిక్కులా ఆవరిస్తోంది.

మహాదేవ్ లారీ లైట్లను వెలిగించి, అలాగే వుంచాడు. జంగ్లీ, తరనాలిద్దరూ యిప్పుడా కాంతిపుంజంలో పక్క పక్కగా నిలబడి వున్నారు - భయంభయంగా-మహాదేవ్, బఖ్తియార్లిద్దరూ వాళ్ళ ఎదుట చిరునవ్వులు నవ్వుతూ నిలబడ్డారు.

"ఇప్పుడేం చెయ్యాలంటావ్?" అని మహాదేవ్‌ని ప్రశ్నించాడు బఖ్తియార్.

"ఏం చెయ్యాలేమిటి! మొట్టమొదట దౌడ మీద ఈడ్చి ఒక్కటి పుచ్చుకోవాలి" అంటూ మహాదేవ్ జంగ్లీ బొడ మీద సాచి ఒక్కటి కొట్టాడు. జంగ్లీ గింగిరాలు తిరిగి కిందపడి లేచాడు. వాడిలా లేచాడో లేదో, బఖ్తియార్ వాడి పొట్టలో లాగి ఒక్కటాపు తన్నాడు. జంగ్లీ గిర్రునతిరిగి కిందపడ్డాడు. ఈ మారు లేస్తూనే తన మొలలోని చాకును పైకితీసి పట్టుకున్నాడు.

తరనా పారిపోవాలని ప్రయత్నించింది. కాని మహాదేవ్ ఆమెను ఒక చేత్తోపట్టుకున్నాడు. ఆ కబంధహస్తపుపట్టుకి బాధతో తరనా విలవిలలాడి పోయింది.

బఖ్తియార్‌కూడా తన చాకును దూశాడు. "నేనేమో ఒక్కణ్ణే, మీరు యిద్దరున్నారు" అన్నాడు జంగ్లీ.

మహాదేవ్ మందహాసంచేసి. "నాభరా పడకు. నీతో ఎవళ్ళమో ఒకళ్ళమే పోట్లాడుతాంలే" అన్నాడు.

"ఇంతకీ ఉరకనా? దుఠకనా? ఏ పద్ధతితో తేల్చండి" అని వివరణ అడిగాడు జంగ్లీ.

ఈ కొండ ప్రాంతంలో రెండు రకాల కత్తియుద్ధాలు జరుగుతూంటాయి. ఒకటేమో 'ఉరకన్' పద్ధతి. ఈ పద్ధతిలో యిద్దరు ప్రత్యర్థులు చేతుల్లో చాకులు ధరించి ఎదురుబదురుగా కలబడతారు. ఆ యిద్దరిలోనూ ఎవరైతే ముందుగా రెండవ వాడి రక్తాన్ని చిందింప చేస్తారో, వాడు గెలిచినట్లన్నమాట.

రెండవరకం 'దుఠకన్'. ఈ పద్ధతిలో ప్రత్యర్థి శరీరం నుంచి రక్తం చిందింపచేసినంత మాత్రాన చాలదు. వాడి వీపు మీద గాయం చేసి, రక్తం చిందింప చెయ్యాలి. ఈ లోగా శరీరపు ముందు భాగంలో ఎన్ని గాయాలు చేసినా, వాటినుండి ఎంత రక్తం కారినా, గెలుపు ఓటముల విషయంలో అదేమీ లెక్కలోకి రాదు.

బఖ్తియార్ పళ్ళు పిండుతూ "ఉరకనేం ఠర్క, దుఠకనే పోటీలో ఎవరు గెలిస్తే యీ పిల్ల వాళ్ళకి దక్కుతుంది. అదే పందెం" అన్నాడు.

జంగ్లీ రెండడుగులు ముందు వేసి. తన చాకును బఖ్తియార్ ముఖం ముందు ఝళిపించి. "అయితే సరే, కానుకో!" అన్నాడు.

బఖ్తియార్ పక్కకి తప్పుకొని, జంగ్లీపై దాడి చేశాడు, బఖ్తియార్ మెరుపువేగంతో దాడి చేసాడేమో, జంగ్లీ ఆ దెబ్బకాచుకొని. ఒకడుగు వెనక్కి తగ్గాడు. బఖ్తియార్ తన దృష్టినంతటినీ జంగ్లీపైనే కేంద్రీకరించి, ముందుకురకబోతూ చిరునవ్వు నవ్వి, మహాదేవ్ నుద్దేశించి "చూస్తోవుండు మహాదేవ్, యీ కొండ ముండా కొడుకు వీపును సొరకాయని కోసినట్లెలా కోసి పారేస్తానో!" అన్నాడు గర్వంగా.

అలా అంటూనే బఖ్తియార్ పిడిచేతిలోని తన చాకుతో జంగ్లీ ఎడమచేతిపైకి దాడి చేశాడు. కాని. జంగ్లీ ఆ దెబ్బను కూడా కాచుకున్నాడు. బఖ్తియార్ వెనక్కి తగ్గగానే, జంగ్లీ అతని ముఖంపైకి దాడి చేశాడు. కాని బఖ్తియార్ ఒడుపుగా నేలపై కూర్చుని ఆ దెబ్బను తప్పించుకున్నాడు. అతడిని పట్టుకోడానికై జంగ్లీ ఎప్పుడైతే క్రిందికి వంగాడో, అప్పుడు బఖ్తియార్ కాలకు నీరిన పోటు సుగనిలా పిల్లిమొగ్గవేసి పక్కకు దొర్లాగాడు. జంగ్లీ తనను సమీపించబోయేలోగానే లేచి నిలబడి, వాడిపై మెరుపువాడి చేశాడు. బఖ్తియార్ చాకు వాడిమొన జంగ్లీ చేతికి దీసుకుపోయి, రక్తం ధారగా తరనా కాలిపై టపటపమంటూ కారింది. తరనా భయంతో మరింత వెనక్కి తగ్గింది మహాదేవ్ మణుకు తన పిడికిలి పట్టును ఎంత మాత్రం సడలనివ్వలేదు. సరికదాపోరాటం జోరు హెచ్చినకొద్దీ, మహాదేవ్ పిడికిటి పట్టు దృఢతరం కాసాగింది.

బఖ్తియార్ రెండవ పోటు జంగ్లీ భుజం మీదపడి. మందపాటి ఉన్ని కమీజును చీలుకుని, వాడి భుజాన్ని గాయం చేసింది ఆ గాయంనుండి రక్తం ఆగకుండా కారుతోంది. అట్లాంటి ఉన్ని కమీజే కనుక లేకపోతే ఆ గాయం మరింత లోతుగా తగిలివుండేది. అప్పటికి గాయంనుండి కారే ఉడుకురక్తం తన చొక్కాలోపల రొమ్ముపైగా కారుతున్నట్టు జంగ్లీ అనుభవంలోకి వచ్చింది. దానితో వాడికోపం కట్టలుతెగింది. ఒళ్ళు తెలియని పిచ్చి ఆవేశం వాడిని ఆవహించింది. పళ్ళు పటపటా కొరికి, కళ్ళు అరమోడ్చి, జంగ్లీ బహునేర్పుగా బఖ్తియార్‌పైకి లంఘించాడు బఖ్తియార్ రెండుమూడు సార్లెలానైతేనేం తప్పించుకున్నాడుగాని, అకస్మాత్తుగా వాడి కుడిచెయ్యి జంగ్లీ ఎడమ చేతికి చిక్కింది. బఖ్తియార్ తన చేతిని విడిపించుకొని, మెరుపువేగంతో జంగ్లీ కుడిచేతిని తన ఎడమచేత్తో దొరక పుచ్చుకున్నాడు. ఇప్పుడిద్దరూ ఎవరి కుడిచేతిని వారు రెండవవాని పట్టు నుండి విడిపించుకోవాలని చేసే ప్రయత్నంలో ఒకరితో ఒకరు కలియబడి క్రింద మీద పడుతూ దొర్లుతున్నారు. రక్తం ఏరుదట్టి యిద్దరి బట్టలు చింతనిప్పుల్లా ఎర్రబడ్డాయి. ఇద్దరూ రొప్పుతూ బుసలు కొడుతున్నారు. మరుక్షణంలో బఖ్తియార్ జంగ్లీ వీపుపై కెక్కి కూర్చున్నాడు. వేటలో విజయం సాధించిన ధూర్తవ్యాఘ్రంలాగా పెను సంతోషంతో ఒక్క అరుపు అరిచి, బఖ్తియార్ తన చాకును పైకెత్తాడు, సూదిమొనా, తెల్లని వాయిగలవాడి చాకు లారీ వెల్తుర్లో తళతళ మెరిసింది అదిజంగ్లీ వీపులో కసుక్కున దిగకముందే, వాడు మాంచి ఒడుపుగా కింద నుంచి కింతే ఒక పెద్దపిల్లిమొగ్గ వేశాడు. ఆ దెబ్బకు బఖ్తియార్ క్రింద బొక్క బోర్లపడ్డాడు. అతని తల జంగ్లీ మోకాళ్ళ సందున యిరుక్కునివుంది. జంగ్లీ తన చాకును మెరుపువేగంతో పైకెత్తి దానితో బఖ్తియార్ వీపును పైనుంచి క్రిందకి వ్రతుని గాటు పెట్టాడు. బఖ్తియార్ వీపు నుండి రక్తం ధారగా కారింది. జంగ్లీ ఒక్క గంతువేసి. బఖ్తియార్ నుండి విడివడి, పక్కకు తప్పుకున్నాడు. తప్పుకుంటూనే, ప్రక్కనే పడివున్న బఖ్తియార్ చాకును తన చేతిలోకి అందుకున్నాడు.

బఖ్తియార్ లేచి కూర్చోగానే తన చేత్తో వీపును తడుముకున్నాడు. వాడి చెయ్యంతా రక్తసిక్తమై పోయింది. అదృష్టవశాత్తూ గాయం లోతుగా తగల్లేదు. చర్మం పైపైన గీరుకు పోయిందంతే, చాకు యుద్ధంలో ప్రవీణులెవ్వరూ ప్రత్యర్థులపై కసిదీరా దెబ్బతియ్యరు. కేవలం గాయం చేసి వదిలేస్తారంతే. బఖ్తియార్ చాకును జంగ్లీ బఖ్తియార్ వంకకి ఓసిరేశాడు దాన్ని బఖ్తియార్ తన ఎడమ చేత్తో పట్టుకొని, మడిచి, జేబులో పెట్టుకొని తలదించుకు నిలబడ్డాడు.

బఖ్తియార్ నిరాశగా "పిల్ల నీదే!" అన్నాడు.

మహాదేవ్ గద్దిస్తూ "నీకేనట నీదీ! బాడీ కెలా అవుతుంది?" అని ప్రశ్నించాడు.

బఖ్తియార్ మహాదేవ్‌ను సమీపించి "లేదు మహాదేవ్! ఈ కొండవాడు దుఠకన్‌లో నన్ను ఓడించాడు కాబట్టి, యీపిల్ల న్యాయంగా వాడికే చెందుతుంది" అన్నాడు.

మహాదేవ్ తరనా చేతిపై తన పట్టును మరింత బిగిస్తూ, "ఉండు నేనిప్పుడే వాడి ఎముకల్ని విరిచి పోగులు పెడతాను!" అన్నాడు. బఖ్తియార్ తడొంచుకొని మహాదేవ్ దగ్గరికి వెళ్ళాడు. రక్తసిక్తమైన తన చేతిని అతనికి చూపిస్తూ "ఇది చూడు!" అన్నాడు. మళ్ళీ వెనక్కి తిరిగి, తన వీపును చూపి. మహాదేవ్, యీ నెత్తుటి ధారలు చూశావా, నేను దుఠకన్‌లో ఓడిపోయాను. అందుకని, యీ పిల్ల వాడికే చెందుతుంది," అన్నాడు.

మహాదేవ్ గద్దిస్తూ "చచ్చినా నే పిల్లనివ్వను!" అన్నాడు.

బఖ్తియార్ రెండడుగులు వెనక్కువేసి, తన చాకును పైకితీసి, "నువ్వు పిల్లనివ్వక పోయావో, పోయావో ... పోయావో ... మేమిద్దరం కలిసి నిన్ను కీమా కైమా చేసి పారేస్తాం. నువ్వు మెయ్యి చెప్పు లెక్క చెప్పు. గెలుపు గెలుపే, ఓటమి ఓటమే మహాదేవ్! నీ కింతోటిచిన్న విషయంకూడా తెలియక పోతే ఎలాగయ్యా బాబూ!" అన్నాడు.

జంగ్లీ ఒకడుగు ముందుకేసి, బఖ్తియార్ సరసన నిలబడ్డాడు. ఇద్దరి చేతుల్లోనూ చాకులు తళతళ మెరుస్తున్నాయి.

మొదట్లో అయితే, మహాదేవ్ వాళ్ళిద్దరి వంకా మింగేసేలా కొంకొంచూస్తూ నిలబడ్డాడు. కాని, అంతలోనే వాడి కోపం చల్లగా చప్పబడిపోయింది. అతను తరనా చేతిని వదిలేశాడు. వెకిలినవ్వొకటి నవ్వేసి, "రేయ్ కొండవాడా! నువ్వు గెలిచావ్, మేం ఓడిపోయాం పోరా పో, వెనక్కిపోయి లారీ ఎక్కి కూర్చో," అన్నాడు.

లారీ, గంటల తరబడి పోతూనేవుంది. మహాదేవ్, బఖ్తియార్లిద్దరూ కొంతసేపు మౌనంగా కూర్చుండిపోయారు. ఉన్నట్టుండి బఖ్తియార్ గట్టిగా పాట అందుకున్నాడు

లారీలోపల తరనా వెక్కివెక్కి ఏడుస్తోంది. ఏడుస్తూనే ఒట్టచింపి జంగ్లీ భుజానికి కట్టుకట్టింది. ఆమె కన్నీళ్ళు జంగ్లీ భుజంపై రాలాయి తరనా కన్నీళ్ళు జంగ్లీ చేతికి కన్నీరులాకాక, పన్నీరులా తగిలింది. ఎంత దెబ్బతిన్న వానికి మంచుబడిలా తగిలింది. సుతిమెత్తని పూలజల్లులా తాకింది.

బఖ్తియార్ తన గొంతును మరింత పెద్దగా సాగించాడు.

తరనా ఏడుస్తూ ఏడుస్తూ గాయపడిన జంగ్లీ భుజంపై తన తలను ఆన్చింది.

బఖ్తియార్ గొంతు పెరిగి పెరిగి, పర్వతాలపై పరివ్యాపించి యున్న అశువు అసు దీసుకొని, పర్వతాలను తగిలి ప్రతిధ్వనిస్తోంది మానవుల ఆశలనూ, ఆకాంక్షలనూ తీర్చే తరుణోపాయం ఏమిటని గొంతెత్తి ప్రశ్నిస్తున్నట్టుందా పాట.

తరనా వెక్కివెక్కి ఏడుస్తూ "రాజా!... రాజా!" అంది.

రాజు మెల్లగా తరనా తలను పైకెత్తాడు భుజం మీదనుండి ఆమెను తన దగ్గరకు లాక్కని గాఢంగా కౌగలించుకున్నాడు. కన్నీటితో తడిసిన ఆమె చెక్కిళ్ళను మళ్ళీ మళ్ళీ ముద్దుపెట్టుకోసాగాడు ఎర్రని ఆమె చెంపలను, కెంపువంటి ఆమె పెదవులను పదే పదే ముద్దు పెట్టుకున్నాడు. తరనా తన మనస్సులో వాంఛించిన చోటునల్లా రాజు తనకు తెలియకుండానే చుంబించాడు. వెక్కిళ్ళతో కంపిస్తున్న తరనా శరీరమంతా అతని పెనుపులకు అభిముఖమై ఒదిగిపోయింది.

లారీ చాలా దూరం గడిచిపోయింది! బఖ్తియార్ స్వరం కీచుకుమంటున్న అడవిలో లయమైపోయింది

లారీ అమృతసర్ చేరాక, లారీలోని ముతక ఉన్నిని చనన్‌షా మిల్లులో దిగేసి, ఢిల్లీకి తీసుకుపోవడానికుగాను ఉన్నిబట్టల పేళ్ళను లోడ్ చేసుకున్నారు. లారీ ఢిల్లీ చేరే సమయానికల్లా, ఆ నలుగురి మధ్యా ఎటువంటి అరమరికలూ లేని సౌహార్దం, సామరస్యం ఏర్పడ్డాయి మహాదేవ్, బఖ్తియార్లకు ఆ గిరిజనులిద్దరి మీదా ఒక విధమైన సానుభూతి, అనుకంపా కలిగాయి. తమ లారీయే కనుక వెళ్ళేమాటుంటే, ఆ అమాయకులిద్దర్నీ తప్పకుండా బొంబాయిలో దింపేసి ఉండేవాళ్ళే. కాని, చనన్‌షా కంపెనీవాళ్ళు వాళ్ళని ఢిల్లీ నుండి ఆగ్రా వెళ్ళమని తాఖీదు పంపారు. ఆగ్రానుంచి లారీని తిరిగి ఢిల్లీకి చేర్చాల్సివుంది. అందుచేత వాళ్ళిప్పుడు తరనా, జంగ్లీలను మహా అయితే ఆగ్రాదాకా చేర్చగలరంతే.

లారీ ఆగ్రా చేరాక. మహాదేవ్ వాళ్ళని రాజామండీ స్టేషను దగ్గర దించాడు. బఖ్తియార్ వాళ్ళకి రైల్వే స్టేషను చూపించి, "ఇలా లారీలోపడి తిరిగితే బొంబాయి మీరెప్పటికీ చేరుకోలేరు. ఇక్కడనుంచి రైలు నేరుగా బొంబాయి పోతుంది. ఏదో విధంగా టికెట్ కలెక్టరు బాబుకి మస్కాకొట్టి, స్టేషను లోపలికి వెళ్ళిపొండి బొంబాయిపోయే బండి రాగానే, చల్లగా వెనకవక్క నుండి అందులో దూరిపోండి. రాత్రి బండిలోనే కనక ఎక్కగలిగితే ప్రయాణం మజాగా సాగిపోతుంది. రాత్రి పూటైతే, టికెట్ చెకింగు చెయ్యడానికి అట్టే ఎవరూ రారు," అని ఉపదేశించాడు.

తరనా, రాజా లిద్దరూ మహాదేవ్, బఖ్తియార్లకు మరీ మరీ కృతజ్ఞతలు చెప్పుకున్నారు.

బఖ్తియార్ మహాదేవ్ చెయ్యి పుచ్చుకొని "పద, పోదామింక మహాదేవ్!" అన్నాడు. కాని, మహాదేవ్ అక్కడే నిలబడిపోయాడు, ముందు, వాడు తలగోక్కున్నాడు. తర్వాత, గుబురుగా పెరిగిన తన గడ్డాన్ని పైకి ఎగదువ్వుకున్నాడు చివరికతను తలఊపుకుని, తన జేబులో నుండి ఐదు రూపాయల నోటును బయటకుతీసి, తరనా చేతిలో వుంచి, "ఇది దారిలో చిల్లర ఖర్చుల కోసం" అన్నాడు.

"టిక్కెట్టు లేకపోయినా అడంగులకి ఎలాగోలా చేరుకోవచ్చు కాని, తిండే లేకపోతే బొంబాయి చేరుకోనేదెలా?" అన్నాడు మహాదేవ్.

తరనా కళ్ళు చెమ్మగిలాయి. వాళ్ళకు బాబు చెప్పేందుకు అవకాశమివ్వకుండా, మహాదేవ్ బఖ్తియార్ చెయ్యి పుచ్చుకు లాక్కుపోయి లారీలో ఎక్కికూర్చున్నాడు. కొద్ది క్షణాల్లోనే లారీ వెనక్కు తిరిగి మాయమైపోయింది. తరనా తన చేతిలోని ఐదు రూపాయల నోటును రాజాకిచ్చి, "ఇదిగో తీసుకో, నీ దగ్గరుంచు" అంది

రాజా చిరుకోపంతో "అక్కర్లేదు నీ దగ్గరే ఉంచుకో" అన్నాడు.

రాజా స్వరంలో పొంగి పైకొచ్చిన కోపం తరనాకి ఒక విధమైన వింత తృప్తి, సంతోషాన్ని కలిగించాయి

ఆమె ముసిముసి నవ్వులునవ్వి, నోటును తన దొరకట్టులోపల భద్రం చేసి, "పద పోదాం!" అంది

రాజా ఆశ్చర్యంగా "ఏమిటి, అప్పుడే బండి వచ్చేసిందా!" అన్నాడు.

"అబ్బే, అప్పుడే యొచ్చింది! రాత్రైతేగాని రాదు. నేనిప్పుడు నిన్ను తోలుకుపోయి, నీకో మాంచి వస్తువు చూపిస్తాను"

రాజు తల అడ్డంగా ఊపి, "ఊహూఁ! చూడటం గీడటం కాదు, తిండితిప్పల సంగతి చూడు ముందు — నాకు మా చెడ్డ ఆకలిగావుంది."

తరనా విరుపటలాడుతూ "నీ కెప్పుడూ ఆకలి గొడవే! మహాదేవ్ మనకి పైసాలివ్వక పోతే అప్పుడేం చేసి ఉండేవాడివేం?" అని కసురుకుంది.

రాజు ఎంతో బోళాబోళాగా "ఏముంది, ఆకలితోనే పడివుండును. ఇప్పుడు చేతిలో పైసాలు పెట్టుకుని ఆకలితో మాడటమెలా!" అన్నాడు.

తరనా ఫక్కుననవ్వి, "అబ్బో, పిల్లగాడికి చురుకుపాలెక్కువైందే! సరేపద, ముందు భోజనంచేసి. తర్వాతనే ఆ వస్తువు చూడానికి పోదాం" అంది.

భోజనం పూర్తయాక ఆగ్రా సందు గొందుల వెంబడి దారి అడుక్కుంటూ, అంతలోనే మరచిపోయి గుబురుగుబురు గుంపులా అక్కడే తిరుగుతూ, చివరికెలాగైతేనేం పట్టణం బయటకు చేరుకొన్నారు. అప్పుడిక రాజు తేలిగ్గా ఊపిరి పీల్చుకొని "పట్నం లోపల నాకు ఊపిరి అందక ఉక్కిరిబిక్కిరై పోయింది!" అన్నాడు.

రాజుకి పట్టణం యింత సన్నిహితంగా చూడటం యిదే మొదటిసారి. పఠాన్‌కోట, అమృతసర్, ఢిల్లీలు దాటి వచ్చారన్న మాటేగాని ఎక్కడాకూడా నగరంలోపలికి వెళ్ళి, దగ్గర్నుంచి చూసే అవకాశం వాడికి దొరకలేదు.

"నీకు పట్నం నచ్చిందా?" అని ప్రశ్నించింది తరనా.

"పట్నం పైకి పటారమేగాని, లోపల అంతా గలీజు, ముడికింపు!"

"ఇంకా?"

"మంచి ముఖాలన్నీ ఏదో గాభరాగా, బెదురు బెదురుగా కనిపిస్తున్నాయి"

"ఇంకా?"

"జనం, తమ వెనకనుండి ఏ ఆపదో తరుముకు వస్తూంటే, దాన్నుంచి తప్పుకోవాలని ఆదరా బాదరా, హడావడిగా పారిపోతున్నట్టు కనిపిస్తారు. అపుసుగాని తరనా! వీళ్ళంతా ఎవరో తరుముకు వస్తున్నట్టిలా పరుగెత్తుతారెందుకు? ఎక్కడికి పోవాలి వీళ్ళంతా!"

తరనా గంభీరముద్రదాల్చి "ఏమో బాబూ, ఆ సంగతి నాకుమాత్రం ఏం తెలుసు? మన మిప్పుడెక్కడికి వెళ్ళాలన్నదే నాకు తెలుసు" అన్నది.

"ఎక్కడికి వెళ్ళాలి?"

"తాజమహల్ చూడ్డానికి"

"తాజమహలా! ఏమిటది?"

"అక్కడ రెండు సమాధులున్నాయి."

"ఏమిటీ! రెండు గోరీలున్నాయా? బాను గాని, నాకు తెలియకడుగుతా, మనమింకా బతికే ఉన్నాంగా, గోరీల్లోకి వెళ్ళి ఏంచేస్తాం? అదే, అదే, చూసి ఏం చేస్తాం? గోరీల దగ్గరికి తురకాళ్ళకదా వెళ్తారు?"

"తురకాళ్ళొక్కళ్ళే కాదు ఈ గోరీలను చూడ్డానికి ప్రపంచంలో అన్నిచోట్ల నుండీ జనం వస్తారు"

"రెండు గోరీలు చూడ్డానికి, అన్ని దేశాల జనం వస్తారటనా?!" రాజు పకపకా నవ్వాడు "ఏయ్ తరనా, నువ్వు నన్ను పిచ్చి వుల్లాయి కింద జమకడుతున్నావులా వుందే!"

"అబ్బెబ్బే, అదేంలేదు రాజా! సత్యప్రమాణపూర్తిగా నిజం చెప్తున్నాను ఎందుకు నీ కళ్ళతో నువ్వే చూస్తావుగా!"

రాజు కొంచెం సేపు తరనా వెంట మౌనంగా నడిచాడు. ఆలోచనలతో వాడి ముఖంమీద ముడతలు పడ్డాయి. మరి కొంత సేపయ్యాక జంగ్లీ —

"అది సరేగాని, యీ గోరీలు చూడ్డానికి ప్రపంచంలో అన్ని దేశాలనుంచీ జనం వస్తూంటారని నీ కెలా తెలుసు?" అని అడిగాడు.

"నే ఆయిదోతరగతి చరిత్ర పుస్తకంలో చదివాను. అందులో తాజ్‌మహల్ బొమ్మ కూడా చూశాను"

"ఏమిటన్నావ్, చరిత్రా? చరిత్రంటే ఏమిటి?"

"చరిత్రా, చరిత్రంటే..." అంటూ తడుముకుని, గంభీరంగా ఆలోచించి, తరనా చెప్పింది. "ఎవరైనా ఓ మనిషి ఉన్నాడనుకో వాడేదైనా గొప్పపని చేస్తాడనుకో అప్పుడది చరిత్ర అవుతుంది."

రాజా మౌనంగా ఉండిపోయాడు చాలాసేపు మాటామంతీ లేకుండా తరనాను మౌనంగా అనుసరించాడు. ఉండుండి, చివరికి వాడు "అంటే...నేనే ఉన్నాననుకో. ఒకవేళ నేను బొంబాయిలో ఎద్దుల జత కొనుక్కోడానికి సరిపడ డబ్బు సంపాదించి తీసుకొచ్చాననుకో, అది చరిత్ర అవుతుందంటావా?"

తరనా పకపక మంటూ పగలబడి నవ్వింది. రాజు చేతిని తన చేతిలోకి తీసుకొని, దాన్ని హుషారుగా ఊపుతూ "రాజా! ఏమిటేమిటి! నువ్వు కూడా చరిత్ర కర్తవై పోతున్నావే!" అంది.

(సశేషం)

తెలుగులో సోవియట్ బుక్స్

			పేజీలు	రూ. పై.
	పేర్వేరు చక్రాలు	మతియేవ్	20	0_50
	వర్షంలో నక్షత్రాలు	నికోలాయ్ నొసోవ్	105	2_00
3.	చిన్నారి కోడిపుంజు బంగారు మేనిగాను	టాల్‌స్టాయ్	24	0_60
4.	కొమ్ముల గొర్రెపిల్ల	ఫుఘూర్‌బేక్ జెయ్‌షెనాలియేవ్	24	0_80
5.	అన్నిటికంటె బలమైన దెవరు?	పరేరియ్‌సూస్లోవ్	24	0_80
6.	మొసలి కాజేసిన సూర్యుడు	కొర్నెయ్‌చుకోవస్కి	24	0_50
7.	ఉన్నారు ఇలాంటి అబ్బాయిలు	ఆగ్నియాబర్తో	16	0_50
8.	కథలు	గోర్కీ	182	2_40
9.	జమీల్యా	ఐత్ మాతోవ్	100	0_40
10.	తొలి ఉపాధ్యాయుడు	”	104	0_70
11.	హనీకేక్స్ పెడతానూ- కాయం పెడతానూ	కాత్యానా మాత్రినా	24	1_00
12.	నిత్యజీవితంలో భౌతిక శాస్త్రం I	యాకొవ్ పెరెల్మాన్	294	3_70
13.	ప్రాచ్య ప్రపంచంలో జాతీయ విమోచనోద్యమం	వి. ఐ. లెనిన్	565	1_40
14.	కార్మికవర్గం అంతర్జాతీయత	”	410	2_50
15.	నీలం నోట్‌బుక్	ఇ. కజకెవిచ్	185	2_50
16.	అతివాద బాల్యచాపల్యమూ - పెటీబూర్జువా మనస్తత్వమూ	వి. ఐ. లెనిన్	44	0_60
17.	మార్క్సిస్టు రాజకీయ ఆర్థిక శాస్త్ర మూలసూత్రాలు	లియోంటివ్	136	4_00
18.	సోవియట్ విద్యాలయాలు - బోధన సమస్యలు	మకరెంకో	228	3_00
19.	మనం చూడని ప్రపంచం	లెపెనొద్కొవ్	208	4_40
20.	ప్రేమ జ్యోతి	చెకోవ్‌స్కి	393	4_00
21.	ఆధునిక చరిత్ర	ఎ. వి. ఎఫిమోవ్	603	9_00
22.	తత్వశాస్త్ర సంక్షిప్త చరిత్ర	క్లియబిక్	100	1_70
23.	మార్క్సిస్టు తత్వశాస్త్రము	వి. అఫనాసియేవ్	515	5_00
24.	వచ్చాయి మంచి రోజులు	ఎమ్. సైల్‌మాక్	230	3_00

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
ఏలూరు రోడ్డు - విజయవాడ-2.
విశాలాంధ్ర బుక్ హౌస్
సుల్తాన్ బజార్ - హైద్రాబాద్

ADMARK

వైజ్ఞానిక వార్తలు

విత్తనాలకు వేన్నీళ్ళ వైద్యం

అనగనగా ఓ ఊళ్ళో పెద్దభూస్వామి వున్నాడు ఓ రోజు ఒక బీదవాడు అతని దగ్గరకు వచ్చి "అయ్యా, నేను బీదవాడ్ని, మీరు నాకు కొద్దిగా వరి విత్తనాలు అప్పు యిస్తే నాకున్న కొద్ది పొలంలో నాటుతాను. పంటరాగానే మీ అప్పు మీకు తీర్చేస్తాను" అని అడిగాడు. ఆ భూస్వామి పరమ దురాశాపరుడు ఓ సోలెడు ఉడకబెట్టిన వరి విత్తనాలు కొలిచి 'అలాగే, దానికేముంది పట్టుకెళ్ళు' అని యిచ్చాడు. ఆ బీదవాడు ఎంతో శ్రమపడి పొలం దున్ని విత్తనాలు జల్లాడు. విత్తనాలు ఉడకబెట్టినవైనా యితను నిజంగా శ్రమపడటం వల్ల ఆ విత్తనాలలోంచి మొక్కలు మొలిచాయట.

ఇదొక జానపద కథ కాని నిజంగా ఉడకబెట్టిన విత్తనాల్లోంచి మొక్కలు మొలిపించాడు ఒక సోవియట్ శాస్త్రవేత్త. ఈయన పేరు ఎమిన్‌గైబుల్లా. ఈయన ప్రత్తి విత్తనాల్ని నాటేముందు వాటిని ఒక్క నిముషంపాటు మరుగుతున్న వేడి నీళ్ళలోవుంచి ఆ తరువాత భూమిలో నాటితే మామూలుగా మొక్కలు మొలిచాయి. ఈ ఏడాది వసంత ఋతువు చాలా ఆలస్యంగా ప్రారంభం కావడంతో ప్రత్తి విత్తనాలను నాటే కార్యక్రమం వాయిదాపడింది. ఈ విధంగా ప్రత్తి ఆలస్యంగా పండుతుంది, అలా కాకుండా త్వరగా పండేటట్లు చేయాలంటే కొంచెం వేన్నీళ్ళవైద్యం చేస్తే విత్తనాలు చప్పున మొలకెత్తవచ్చునన్న అభిప్రాయంతో ఆయన మరుగుతున్న నీళ్ళలో వీటిని ఒక్క నిముషంపాటు వేసి ఆ తరువాత భూమిలో జల్లాడు. ఆయన ప్రయోగం ఫలించింది నాలుగవ రోజుకల్లా విత్తనాలు మొలకెత్తాయి. 'గులిస్తాన్' అన్న ప్రభుత్వ క్షేత్రంలో ఈ ప్రత్తి మొక్కలు ఏపుగా పెరుగుతున్నాయి.

"పక్షవాత రోగులకు శుభవార్త"

మాస్కోలోని యూరి మినైలో అన్న శాస్త్రవేత్త ఒక కొత్తరకం సాధనాన్ని రూపొందించాడు. దీనిపేరు "మిడ్‌టన్" దీని సహాయంతో బయో-కరెంట్ చికిత్స యివ్వవచ్చు. తన స్నేహితుని సహాయంతో ఈ ప్రయోగం విజయవంతంగా జరిపాడు.

తన స్నేహితుని చేతికి ఒక రబ్బరుబెల్టు బిగించి దానిని కరెంట్ తీగలకు కనెక్షన్ యిచ్చాడు. తన చేతికి కూడా అదేవిధంగా అమర్చుకున్నాడు. తన సాధనం 'మిడ్‌టన్' స్విచ్ నొక్కాడు. వెంటనే ఆసిల్లోగ్రాఫ్ తెరమీద, వంకరటింకర గీతలు నాట్యమాడటం ప్రారంభించాయి. ఈగీతలు, యూరిమినైలో చేతి కండరాల యొక్క బయో-కరెంట్ గీతలు? యూరి తన చేతిని అనేక రకాలుగా కదిలించాడు. అతని స్నేహితుని చేయి కూడా కదలడం ప్రారంభించింది. తనకు తెలియకుండా తన చేయి కదులుతోందేమిటాని చూసి కదలకుండా చేయాలని చేయి గట్టిగా కదలకుండా వుంచాడు. అయినా అతని యిష్టంలేకుండా అతని చేయి యూరి చేయి కదలికకు అనుగుణంగా కదిలింది. యీ ప్రయోగం దీనివల్ల ఉపయోగం ఏమిటి? ఉదాహరణకు ఎవరికైనా పక్షవాతం వచ్చి శరీరంలో ఒక పక్క చచ్చుపడిపోయిందనుకోండి, ఆ భాగం యిక కదలదు. కాని ఆ భాగాన్ని "మిడ్‌టన్" పరికరంతో కనెక్షన్ యిస్తే (పై ప్రయోగంలో విధంగా మరొక కనెక్షన్ యింకొకరికియివ్వాలి) బయో-కరెంట్ సహాయంతో చచ్చుపడిపోయిన భాగాల్లో చలనం వస్తుంది ఈ విధంగా ప్రతిరోజూ ఒక అరగంట జరిపితే, నెల్లాళ్ళలో ఆ వ్యక్తికి పక్షవాతం పోతుంది.

శరీరంలోని కొన్ని భాగాలు-చేయి, కాలు మొహం-వీటిలో కండరాల సమూహం వున్నాయి. వీటికి కొన్ని ప్రత్యేకమైన విధులున్నాయి. ఆరోగ్యంగా వున్న ఒక వ్యక్తి చేతికి, పక్షవాతంతో చేయిపడిపోయిన వ్యక్తి చేతికి కనెక్షన్ యిస్తే, ఆరోగ్యవంతమైన వ్యక్తి చేయి కదలిక, పక్షవాతం వున్న వ్యక్తిమెదడులో ప్రేరణ కలిగించి యీ విధులను నిర్వర్తించేటట్లు చేస్తుంది అని యూరిమినైలో పేర్కొన్నారు.

మధ్యాహ్నపు ఎండనీడలు

— శ్రీ పచ్చూరి జె. డబ్ల్యు. వేసిన చిత్రం ఫోటో

సాహితీ స్రవంతి

సాహిత్యంలో అధునాతన ధోరణులు

> గత కాలపు వాటి నన్నింటినీ తిట్టి దిగజార పొయ్యడం, తీవ్ర వామవాద, మహా విప్లవవాద ధోరణుల మీద గుక్క తిప్పుకోకుండా మాట్లాడడం యీ వేళ పెద్ద ఫేషన్ అయిపోయింది. ఈ ధోరణులు మొత్తం మీద చూస్తే శైథిల్యానికీ, నాగరికత నిరాకరణకూ మాత్రమే చిహ్నాలని వి. ష్చెర్బినా, ఈ వ్యాసంలో వ్రాస్తూ సోషలిస్టు వాస్తవికతకూ వానికీ మూలగతం గానే ఏం లేడాలున్నాయో చెబుతున్నారు.

వి. ష్చెర్బినా

"ఏకీభూత పారిశ్రామిక సమాజ" సిద్ధాంత ప్రవక్తలలో ఒకడైన ఫ్రెంచి సమాజ శాస్త్రవేత్త రేమాండ్ ఆరాన్. మానవతా ఆదర్శాలనేవి పుక్కిటిపురాణాల ప్రతిధ్వనులు మాత్రమేననీ, ప్రస్తుత పరిస్థితులలో వాటికి విలువ, అర్థం లేవనీ అంటారు. అంటే ప్రతివ్యక్తి, ప్రతి కళాకారుడూ తన నైతిక సూత్రాన్నీ, ధర్మసూత్రాల్నీ మాత్రమే చెప్తూంటాడని ఆరాన్ వాదం.

నవకాలం-నాటి అధునాతన సాహిత్యంలోని పాత్రల ప్రధాన విశిష్ట లక్షణాలలో ఒకటి ధార్మిక విలువలను నిరాకరించడం, నైతిక ధర్మాల్నీ కళా సౌందర్యాన్నీ విడతీసేందుకు అభివృద్ధినిరోధకులైన పాశ్చాత్య సిద్ధాంతవేత్తలు సర్వవిధాలా ప్రయత్నిస్తున్నారు.

వైముఖ్యత

అతి తీవ్రవాదం, కుహనా విప్లవవాదం, అరాచకవాదం, విధ్వంసకవాదం వంటి, పురోగతి వ్యతిరేకములైన, అభివృద్ధి నిరోధక, సౌందర్యభావనలలో సాహిత్య రంగంలోని విచ్ఛిన్నకర ధోరణులు స్పష్టంగా వ్యక్తమవుతున్నాయి. పైన చెప్పిన వాదాలు జీవితంయెడ వైముఖ్యత మించి అదనం ఏమీ చెప్పవు. అవి మానవజాతి యొక్క ధార్మిక విలువలన్నింటినీ నిరాకరిస్తాయి.

విప్లవవాదం పేరుతో బలప్రయోగాన్నీ, అరాచకాన్నీ బోధించడం జరుగుతూంది. జీన్‌పాల్ సార్త్రే ఇతః పూర్వ తీవ్ర - అతివాద ధోరణి దీనికి ఉదాహరణ. ఆయన తన అస్తిత్వవాదంతో రాజకీయ తీవ్రవాదాన్నీ, నామమాత్రపు బలప్రయోగవాదాన్నీ జోడించారు. బలప్రయోగం, భయోత్పాతం ఏకైక వర్గపోరాట రూపంగా ఉద్ఘాటించిన తీవ్రవాద పత్రిక 'లే కాజెదు ప్యూప్లే'కు కొంతకాలం అధిపత్యం వహించారు. కాని ఈ తీవ్ర వామవాదావేశాలు సార్త్రేలో ఎంతోకాలం వుండలేదు.

"రాజకీయరంగం"లో విధ్వంసకవాదం కలగలిపే ప్రస్తుత కాంతిధోరణులు కళారంగంలోకూడ అటువంటి ధోరణులతో కలుస్తున్నాయి. తీవ్రవామవాద, మహావిప్లవవాద ధోరణులు సాధారణంగా ప్రామాణిక కళాత్మక విలువల్ని నిరాకరించడమేకాదు. సాహిత్యాన్నీ, కళలనూ విధ్వంసం చేయ గోరుతాయి. ఆధునికమానవుని కవి ప్రయోజనం లేవని నిరూపించడానికి సర్వవిధాలా ప్రయత్నిస్తారు. సాహిత్యాన్ని నిరాకరించేటందుకు తీవ్రవాదులు ఎంత వరకూ పోతారంటే అది బూర్జువా సంబంధాలను ఆదర్శప్రాయంగా చూపుతుందనీ, పెట్టుబడిదారీ విధానానికి మూలాధారాలను కాపాడుతుందనీ నిందిస్తున్నారు. వారి అభిప్రాయంలో ప్రాచీన సాహిత్యం యావత్తూ బూర్జువా సమాజంలో మానవత్వ వ్యతిరేకతను ముసుగువేస్తూంది.

సాహిత్యం 'స్వతంత్రం'గా వుండాలనే వాదంతోపాటు తద్విరుద్ధవాదనలు, ఏకపక్ష వాదనలు కూడా వున్నాయి. ఆధునిక పరిస్థితులలో సాహిత్యం 'నిరుపయోగం' అని చెప్తూనే, నరాసరి రాజకీయ విషయాలను చర్చించే వ్యాసాలూ, వార్తా పత్రికలు, రేడియో, టెలివిజన్ మొదలైనవీ వాని స్థానం తీసుకొంటాయంటారు.

నాగరికత రద్దు

సామాజిక, సాంస్కృతిక విప్లవానికి బదులు ఈ నవ్యవామలాట సిద్ధాంత వేత్తలు నాగరికతను రద్దుచేసి ఒక విధమైన హీన సంస్కృతితో కూడిన, విప్లవం రావాలంటున్నారు. ఈ విప్లవం కర్తవ్యం సహజ వాంఛల ప్రాథమికానికి ప్రాముఖ్యం యివ్వడం, దాంపత్య సంబంధాలలో సంపూర్ణ స్వేచ్ఛ కలిగించడమూను, తర్క వ్యతిరేకమూ, నాగరికతా విచ్ఛిన్నకమూ అయిన ఈ విప్లవం ఇతః పూర్వపు సాంస్కృతిక, నైతిక బంధాలన్నింటి నుంచీ మానవుణ్ణి విముక్తి పరుస్తుందని వారి వాదం.

నవ్యవామవాదులు విప్లవ భావనను స్త్రీ పురుష సంబంధాలకూ, హింసాప్రవృత్తికీ ముడిపెట్టడం ఈనాటి ప్రధాన లక్షణం. ఈ దృక్పథంలోంచి చూస్తే సూసాన్ సొంటాగ్ మాటలు చాల గమనార్హం. అతి నవ్య అత్యాధునిక ధోరణులకు ప్రతినిధిగా, అమెరికన్ యువతలోని 'వామవాద' తిరుగుబాటు ధోరణులకు ఒకవిధమైన 'స్టోరేజ్' బేటరీగా ఆమె ఖ్యాతి ఇటీవలి కాలంలో గబ్బుపట్టిపోయింది.

'నిర్వచనలకు వ్యతిరిక్తం' అనే పుస్తకంలోనూ, 'పార్టిజాన్ రివ్యూ' అనే పత్రికలో వరసగా వేసిన వ్యాసాలలోనూ సౌందర్యావబోధ గురించి ఆమె అభిప్రాయాలను బోధించింది. కళకున్న బోధనాత్మకపాత్రను, సైద్ధాంతిక పాత్రను, సంస్కృతితో దానికిగల సంబంధాలను ఆమె పూర్తిగా నిరాకరించింది. ధార్మిక, నైతిక, సామాజిక సమస్యలకు సమాధానాలు కనుక్కొనే ప్రయత్నాలన్నీ నిరాకరించేరు. కళ, క్రియలూ, అనుభవాలూ మాత్రమే ఆమె చూస్తుంది. వస్తువనేది కాని, ఏ సమస్యకూ సమాధానం గాని వుండదంటుంది.

"స్టైల్స్ అఫ్ రాడికల్ విల్" అనే పుస్తకంలో ఆమె ప్రాచీన కళాత్మక సంస్కృతిని నిరాకరించాలంటుంది. దానికి బదులు అ-కళ కావాలన్నారు. అందులో రచయిత వుండడు. వాస్తవికతా వుండదు. అబద్ధాలూ, నిబద్ధాలూ కూడా వుండవు. మానవ అస్తిత్వ రంగాలన్నింటా ఆ విధమైన సంస్కృతీ విరామం జరిగినప్పుడే మనిషికి నిజమైన స్వతంత్రం అట.

ఈ నవ్య తీవ్రవాద ఉద్యమం ఆత్మవ్యాఘాతకం, పెట్టుబడిదారీ సమాజంలో వున్న సంక్షోభాన్ని అది ప్రతిబింబిస్తూంది. మనస్ఫూర్తియైన సామాజిక, ధార్మిక అసంతృప్తినది కనబరుస్తూంది.

నూతన కాలంలో నూతన సామాజిక, ధార్మిక గతిక్రమాలు సందర్భ వద్దాయి. నూతన ప్రశ్నలు, నూతన భావోద్వేగాలు ఏర్పడ్డాయి. అయితే ఏంగిల్సు చెప్పినట్లు అసురూప కార్యక్రమం లేకపోవడం, సంస్కృతీ నిరాసం - ఇవి గతంలోనూ, ఇప్పుడూ కూడ అరాజ్యవాదుల తిరుగుబాటులో అంతర్భూతమైవున్నాయి. అనూటయథార్థం. సాధారణ రూపంలో సంస్కృతిని పూర్తిగా నిరాకరించడమూ, సాహిత్యం మొదలైన మనో వ్యాపార సృష్టులకు సంస్కృతిని పోటీ పెట్టడం- ఇవి విప్లవ చైతన్య జనితాలు కావు. ప్రతి దానినీ బాదనే విశ్వజనీన అరాజ్యవాద 'విమర్శ'ల ఫలితం కాని.

సోషలిస్టు వాస్తవికత

సాహిత్యం తన జీవననిర్ధారక కర్తవ్యాన్ని నెరవేర్చేందుకు, సోషలిజం వాస్తవాన్ని దాని లోతులనుంచి పరిశీలన జరిపేందుకు. మానవజాతి జీవిత రంగాలన్నింటితో దానికిగల పరస్పరాధారాదేయతను పెంపొందింపచేస్తుంది. సజీవ గతిక్రమాలలోనూ. వాస్తవికత పురోగతిలోనూ రచయితకుగల అభినివేశం సోషలిస్టు వాస్తవికతావాద సోవియట్ సాహిత్యానికి నూతన బలాన్నిస్తూంది. ఉన్నత, కళాత్మక అవకాశాలను నిర్ణయిస్తుంది.

జీవితం గురించిన వాస్తవిక దృష్టి ఉన్నత ఆదర్శాల సమ్మేళనం సోషలిస్టు సిద్ధాంతానికిగల ఉత్తమ గుణం ఉన్నత ధార్మిక విలువల వారసత్వం తీసుకోవడమేగాక సోషలిజం వానిని సుసంపన్నం చేస్తుంది. అయితే ఆ విలువలను ప్రజా సముదాయాలకు సమకూర్చే బాధ్యత తీసుకొంటుంది. సృజనాత్మకతలో, ఆ యుగానికి చెందిన మూలగత సామాజిక, మేధో, నైతిక సమస్యలలో ప్రజానీకం విస్తృతంగా పాల్గొనేట్లు చేస్తుంది. సోవియట్ సాహిత్యం, కళలలోని సంస్కృతీ సమన్వయం ప్రజానీకం యొక్క వర్తమానం నుంచీ, భవిష్యత్తు నుంచీ. వారి భవిష్యం నుంచి విడదీయరానివిగా భావింపబడుతున్నాయి, సోషలిజం యొక్క మహత్కార్యం ఒకటి ఇదే.

పుస్తక సమీక్ష

శిథిలాలయం

(స్త్రీ పాత్రలేని నాటిక)

అంతరాంతరాలు

(నాటిక)

చింతపల్లి హనుమంతరావు

రెండు నాటికలు వెల : రు. 2-00
జయశ్రీ పబ్లికేషన్స్ విజయవాడ-1
ప్రతులకు :
స్టూడెంట్స్ బుక్ సెంటర్
విజయవాడ-2

"కళ జగతిలో అవినీతిని, అన్యాయాన్ని, అక్రమాలను నిర్మూలించే ఆయుధం" అన్న ఆశవున్న శ్రీ చింతపల్లి తమ 'శిథిలాలయం'లో ఆ ఆశకు అదో యిదో కొంచెం ఆశ్రయం యిచ్చాడు.

"మౌఢ్యంనుండి విముక్తి చెందేందుకు, మానవ సమాజం మరో మలుపు తిరిగేందుకు తిరోగమన, పురోగమన శక్తుల మధ్యసాగే సంఘర్షణలో ఎందరో మంచి మనుషులు రక్తతర్పణ చేస్తారు. విజయం సాధిస్తారు అంత్య సాధనకు యువతరం నడుంకట్టాలని చెప్పేరు (రచయిత దృష్టిలో) నాటికలో జీవం వుంది సంఘటనవుంది. విషయంవుంది. అయితే వాస్తవికతే కొంచెం లోపించింది. సామాజిక అవగాహన కన్నా వైయక్తిక వాద ధోరణులు చోటు చేసుకున్నాయి. అవి లేకుంటే ఇది మంచి నాటికే.

ఆ వూరిలో శిథిలమైన ఆలయ పునరుద్ధరణ కోసం చందాలు పోగు చేశారు. ఆవూరిమోతుబరి, కుహనా రాజకీయనాయకుడు అప్పారావు నాయుడు, ఏ రోటికాడ ఆ పాట పాడి, దేవుడు పేరుతో జేబులు నింపుకునే స్వార్థపరుడు గోవిందయ్య ఆ గుడి విధ్వంసానికి పూనుకున్న "పెద్ద మనుషులు."

దానికన్నా ఇప్పుడో అప్పుడో తెగిపోవడానికి సిద్ధంగావున్న చెరువుకట్ట బాగుచేయించాలని పట్టుబట్టారు యువకులు. దానికి నాయకత్వం వహించాడు ప్రసాదం, ప్రజలు తలుచుకుంటే ఏదైనా చెయ్యగలరన్న నమ్మకమున్న వాడు అతను. పెద్దమనుషులకు ఎదురు తిరిగాడు. తన లక్ష్యం సాధించి వూరును ఆపదనుండి కాపాడి ఆ పెత్తందారీ దుష్టశక్తుల దౌర్జన్యానికి బలియైనాడు ప్రసాదం,

నీతి, నిజాయితీకి నిలయమైన వాడు తెల్లనివన్నీ పాలు, నల్లనివన్నీ నీళ్ళు అనుకునేవాడు ప్రసాదం తండ్రి పురుషోత్తం. తండ్రి స్వభావాన్ని పుణికి పుచ్చుకున్నవాడు ప్రసాదం అన్న స్వామి. ఈ రెండు పాత్రలను ప్రసాదం వ్యక్తిత్వాన్ని స్పష్టం చేసేలా కథా గమనానికి పుష్టి కల్పించే విధంగా మలిచాడు రచయిత.

దైవం, న్యాయం, నీతిపేరుతో జరుగుతున్న వంచన, అన్యాయం, అవినీతిని బహిర్గతం చేయడంలో రచయిత చేసిన ప్రయత్నం ప్రశంసనీయమే కానీ "మానవ సమాజ వికాసానికి తోడ్పడని మూఢ నమ్మకాలను. సహించలేనంటూనే "మీరు పూజించే దైవానికి నా రక్తం తర్పణ చేయాలన్నా ఆనందంగా అంగీకరిస్తాన"ని ప్రసాదంతో తండ్రికి చెప్పించటంలోనూ, "నేనంత మూర్ఖుడిగా బ్రతకాలనే మీ కుండివుంటే నన్నెందుకింతవాడ్ని చేశారు. పుట్టగానే నన్ను చంపివుంటే మీకీబాధ వుండేదికాదుగా" అనిపించటంలో రచయిత స్వవచన వ్యాఘాతానికి కార్కాణం.

సంభాషణా సరళి ప్రతిభావంతంగానూ, పదునుగానూ నాటికను రక్తి కట్టించేలా వుంది.

చెరువుకట్ట తెగి, వూరు సర్వం మునిగిపోయే ప్రమాదమున్నపుడు ప్రసాదం వెళ్ళేవరకు వూరు జనమంతా కదలకుండా వున్నట్లు చెప్పడం ప్రసాదం పాత్రను ప్రస్ఫుటం చేయటానికే కానీ ముంచుకొచ్చిన ప్రమాదాన్ని ప్రజలు గుర్తించక పోవటమనేది అవాస్తవికంగా వుంటుంది తర్వాత చిట్టచివర ప్రసాదం, అతని తండ్రి మరణించాక వూరు నాశనమవుతున్నా పూనుకున్న కర్కోటకుడు అప్పారావు "క్షమించమనటం" దానిమీద శివం ఒక పెద్ద డైలాగ్ వినటం 'టైటిల్' కోసమనిపిస్తుంది. హీరో, అతని తండ్రి మరణించటంతోనే నాటిక ముగిస్తే క్లైమాక్సు న్యాయం చేకూరేది,

'అంతరాంతరాలు'

రచయిత, పెద్దనటుడు, కళాకారుడు అయిన 'సర్వకళా క్రీడకుడు' సారథి ఏవేవో వూహలతో, ఆశలతో ఏమేమో చేయాలని, ఏమీ చేయలేక నిరాశ, నిస్పృహలు నిండి ఆవేశం ఆవరించి, మానవత్వం ఆస్తుడసడూ మరచిపోయే మనిషి.

చదువుకున్నది, గొప్పగాయకురాలు అతని భార్య కాంతి. ఆమె అతనినెక్కడ చులకన చేస్తుందోనన్న భయంకొద్ది అతనిలోని (అనవసరంగా) ఆవేశం కట్టలు తెంచుకొని, అతని ఊహలలోని ఏవేవో పాత్రలలో లీనమై పోతాడు. ఒక సందర్భంలో ఒక రిహార్సల్ చేస్తూ ఆ పాత్రలో లీనమై ప్రక్కనున్న భార్య గొంతు నులిమి వేస్తాడు. ఆమె మరణించటంతో నాటిక విషాదాంతమవుతుంది. శ్యాం, చంద్రయ్య నాటికలోని మరో రెండు పాత్రలు. సారథి సాధన చేసే నాటిక (అంతర్నాటకం) లో కాంతి మినహా మిగిలిన పాత్రలన్నీ వుంటాయి. అంతర్నాటకం ద్వారా నాటికలోని పాత్రల మనస్తత్వాలను పోల్చే ప్రయత్నం చేశారు రచయిత. అయితే నాటికలో శ్యాం పాత్రకు అంతర్నాటకంలో పాత్రకు వైరుధ్యంవుంది. ఇది రచయిత అస్పష్ట భావానికి నిదర్శనం.

సారథి రిహార్సల్ చేస్తూ పాత్రలో లీనమై ప్రక్కనున్న భార్య గొంతును నులిమేయటం, ఆమె కడపటి శ్వాసకు చేరుకొనేదాకా అక్కడేవున్న శ్యాం చూస్తూ వూరుకోవటం పూర్తి అవాస్తవికం. అసమంజసంగా వుంది. తీరా ఆమె చనిపోయాక సారథితో" ఆమెను నువ్వే హత్యచేశావ్"అనేందుకు మాత్రమే శ్యాం పాత్ర ఉపయోగపడింది.

నటుడు. రచయిత అయిన సారథి పాత్రకు కూర్చిన సంభాషణలనుబట్టి రచయిత ఆ పాత్రద్వారా తనలోని అసంతృప్తి విశాలావాదాన్ని వ్యక్తం చేశాడేమోననిపించక మానదు —

"ఈనాడు ఆంధ్రదేశంలో రచయితను ప్రయోక్త మింగుతున్నాడు"అని ముందుగా 'ఒక మాట'లో రచయిత చెప్పినదాన్ని బలపర్చుకోవటం కోసం వ్రాసిన నాటికగానే యీ అంతరాంతరాలనిపిస్తుంది.

సమాజంలోని వివిధ అవలక్షణాలను సారథి పాత్ర ద్వారా 'సుదీర్ఘ సంభాషణల రూపేణా' చెప్పించినా అవి భావస్ఫోరకంగా లేవని చెప్పకతప్పదు.

సమస్య ఎలాంటిదైనా దాన్ని విషాదాంతం చెయ్యటానికి అలవాటు పడినట్లు కనిపించే శ్రీ చింతపల్లి లేఖిని ఈ రెండు నాటికల్లోనూ దాని సాంప్రదాయాన్ని వదులుకోలేక పోయింది.

బిగువు, సంఘటన గల రచన చేయటంలో చెయి తిరిగిన ఈ రచయిత మరింత విశాలమూ, విస్పష్టమూఅయిన సామాజిక పరిశీలనతో తమ కలాన్ని కదిలిస్తారని ఆశిద్దాం.

—జీవి

శ్రమ ఉత్కృష్టత

భూమిలోనఁ బుట్టు భూ భార మెల్లను
తనువులోనఁ బుట్టు తత్వమెల్ల
శ్రమములోనుఁ బుట్టు సర్వంబు దానౌను
విశ్వదాభిరామ వినుర వేమ.

భౌతిక వాదం

చమురు గలుగు దివ్వె సరవితో మండును
చమురు లేని దివ్వె సమసిపోవు
తనువు తీరెనేని తలపులోడనె తీరు
విశ్వదాభిరామ వినుర వేమ

"భూస్వామి"

పరమ హంస ననుచు పరవగట్టుక భూమి
పర ధనముల కొనన పడెడువాడు
పరమహంసగాఁడు పరమ హింసుడటంద్రు
విశ్వదాభిరామ వినుర వేమ.

మావోగారి చైనాలో నాటక రంగం

ఎమ్. తరసోవా

ఏ యితర కళా రూపం కంటె కూడ నాటక రంగం ఎక్కువ జనాదరణ పొందిన దేశంగా చైనాకు మంచిపేరుంది. "సాంస్కృతిక విప్లవా"నికి పూర్వం జాతీయ సినిమా నాటక సమాజానికి చెందిన గ్రూపులు 2900, మరో 100 ఇతర నాటక కంపెనీలు, నృత్య సంగీత నాటక సమూహం ఆ దేశంలో పని చేస్తూ వుండేవి. అవన్నీ వందలాది ప్రదర్శనలను ఇస్తూ వుండేవి. ఆ ప్రదర్శనలలో పౌరాణిక నాటకాలు, చారిత్రక నాటకాలు, జాతీయ నాటకాలు, విదేశీ నాటకాలు మొదలైనవన్నీ వుండేవి. చైనా సాహిత్యంలోనూ, విదేశీ సాహిత్యంలోనూ ఉత్తమమైన నాటకాలు వాటిలో వుండేవి.

అయితే అదంతా పాతకాలపు మాట నేటి పరిస్థితి దానికి పూర్తిగా భిన్నం. "సాంస్కృతిక విప్లవం" ఆరంభం కావడంతో చైనా నాటకరంగ సంస్కరణ "పాత సంతతి నాశనం చేయకుండా కొత్తను నిర్మించలేము" అనే మావోసే-టుంగ్ సూక్తి అమలు జరపబడటం ద్వారా సాగింది. తత్ఫలితంగా జాతీయ సినిమా నాటక సమాజం ప్రదర్శిస్తున్న నాటకాలన్నిటికీ స్వస్తి చెప్పబడింది, మావో భార్య అయిన చియాంగ్ చింగ్ అధ్వర్యాన "విప్లవ సంస్కారం" పొందిన పెకింగ్ మ్యూజికల్ డ్రామా ఒక్కటే వుంది. నేటి చైనాలోని నాటక రంగం అంతా ఆమె కంట్రోలు క్రిందనే వుంది.

"సాంస్కృతికవిప్లవం" పర్యవసానంగా చైనాలోని నాటక సమూహాలన్నీ మూసివేయబడ్డాయి.

1950 దశకంలో ఆరంభమైన యంగ్ చైనీస్ బాలెట్ రెండు రకాల ప్రదర్శనలను ఇస్తోంది. అవి "తుపాకియే అధికారాన్ని సంపాదిస్తుంది" అనే మావో సిద్ధాంతాన్ని కీర్తించే గ్రే హెయిర్డ్ గరల్ "రెడ్ విమెన్స్" బెటాలియన్ అనే నాటకాలు.

స్తబ్ధత

"నూరు పుష్పాలు వికసించాలి" అనేది మావో సూక్తి అయినా చైనా నాటక కుసుమగుచ్ఛంలో నేడుపూలు లేవు. 1966లో నిషేధింపబడి రద్దు పర్చబడిన కళాసంస్థలు ఈనాటికీ మూతపడేవున్నాయి సాంస్కృతిక మంత్రిత్వశాఖకూడా స్తబ్ధంగానే వుంది. పూర్వం నాటక రంగంలో పనిచేస్తూవుండిన కార్యకర్తలు ఇంకా మావో సే-టుంగ్ భావాల సరళిలో "పునర్విద్యా" తర్ఫీదు పొందుతూనే వున్నారు. నాటకరంగ కార్యకలాపాలన్నీ మావో సే-టుంగ్ భావాల ప్రచారానికి మాత్రమే పరిమితమై వుండాలనే ఆదేశాల మూలంగా దేశ సాంస్కృతిక జీవితంలో ఏర్పడిన స్తబ్ధతమరింత స్తబ్ధమైంది.

1966-70 మధ్య కాలంలో చైనా నాటకరంగం "తుపాకియే అధికారాన్ని సంపాదిస్తుంది" అనే మావో సిద్ధాంతాన్ని ప్రచారం చేయడంలో నిమగ్నమైవుంది. అందుకోసం పైన చెప్పిన రెండు నాటకాలతోడు మరో అయిదు "ఆదర్శ" నాటకాలు తయారు చేయబడ్డాయి. వాటన్నిటిలోనూ సైనికులదే ప్రధానపాత్ర.

నూతన విధానం

కాని 1971 ఆకురాలు కాలంలో లిన్ పియావో, అతని అనుచరులూ రాజకీయ రంగంనుంచి బహిష్కరింపబడిన తరువాత చైనా నాటక రంగంలో కూడ చిహ్నాత్మకమైన మార్పులు కొన్ని వచ్చాయి. నాటకాలలో సైనిక పరమైన కథావస్తువులే వుండాలనే ఒత్తిడి తగ్గింది. 1971 సంవత్సరాంతానికి కొత్త ప్రదర్శనం ప్రకటించబడింది. దాని ప్రకారం విప్లవాత్మక విమోచన యుద్ధం గురించిన కథావస్తువులతో నాటకాలు రాయడం అవసరమని చెప్పబడింది. అందులోనూ 1949 తరువాత చైనాలో ప్రజాజీవితం మీద ఎక్కువ కేంద్రీకరింప బడాలని సూచింపబడింది. ఆ విధంగా అనేక నాటకాలలో కథానాయకులుగా సైనికులకు బదులు పార్టీ నాయకులు ప్రవేశపెట్టబడ్డారు. అయినా ఈనూతన విధానంపట్ల మనం ఆశాభావం కలిగివుండటానికి వీలులేదు. ఎందుచేతనంటే ఈ కొత్త నాటకాలలో కొన్ని పాతపాత్రలు పోయి మరికొన్ని కొత్త పాత్రలు వచ్చాయన్న మాటేగాని "మావో సే-టుంగ్ భావాల"ను ప్రచారం చేయడమనే ధోరణి మాత్రం మారలేదు. ఈనాటకాలు చైనాలోని వాస్తవ పరిస్థితిని ప్రతిబింబించడానికి బదులు మావో సిద్ధాంతాలమీదనే ఎక్కువ కేంద్రీకరించబడుతున్నాయి.

మానసిక నాడీ రోగాలు :

నిద్ర లేమి

ఏమి చేయవలెను?

1. కారణాన్ని కనుగొని దాన్ని సరి చేయండి.
2. టీ, కాఫీలను విడిచిపెట్టండి. డాక్టరు గారి అనుమతి లేకుండా ఏట్టి మందులను ఉపయోగించవద్దు.
3. మీ ఉద్యోగము కూర్చొని పనిచేయవలసినదైతే శరీరానికి శ్రమ కలిగించే వ్యాయామములు రోజూ చేయండి.
4. ప్రతీ ఉదయం జల చికిత్సలు మీకు తోడ్పడతాయి. చన్నీళ్ళు, వేడినీళ్ళు ఒకే పర్యాయము స్నానానికి వుపయోగించండి; ముందు వేడి నీరు పోసుకొని తర్వాత చన్నీరు పోసుకొనండి. అదే సమయంలో ఉప్పులో శరీరాన్ని రుద్దుకొనండి.
5. పడక సుఖప్రదంగా ఉండాలి.
6. సాయంకాలపు భోజనం తేలికగా ఉండాలి. పండుకొనడానికి మూడు గంటలు ముందు తినాలి.
7. పడక ఎక్కేకముందు ఒక కప్పు వేడి పాలు గాని, వేడి సూపుగాని త్రాగవచ్చు.
8. పండుకొనకముందు వేడినీటి పాదస్నానం మంచిది. తర్వాత గోరువెచ్చని నీటితో స్నానం చేయండి. పొత్తికడుపుపై గట్టిగా పిండిన తడిగుడ్డ పరవండి. ఇది రాత్రి అంతా ఉండాలి.
9. త్వరగా నిద్ర పట్టనపుడు ఆందోళన కనబర్చవద్దు. పూర్తిగా విశ్రాంతి తీసుకొనండి. సంతోషకరమైన విషయాన్ని గూర్చి తలంచుకొనండి. లేక ఆ రోజున జరిగిన విషయాలుకాక, వాటికి భిన్నమైన వాటిని గూర్చి తలంచుకొనండి.
10. నిద్ర పట్టకపోవుటకు కొన్ని రోగ పరిస్థితులు కారణం కావచ్చు. సామాన్య పద్ధతులవల్ల మేలు కనబడనపుడు డాక్టరు చేత పరీక్ష చేయించుకొని, ఏదైన భౌతిక కారణముంటే దానికి చికిత్స చేయించుకొనండి.

నిద్ర పట్టకపోవుటను నిద్ర లేమి, లేక అనిద్ర అంటారు. ఇది పెక్కు మందిని బాధిస్తున్న సర్వసామాన్య సమస్య. ఇట్టివారు ఆందోళన చెందుట సహజం. మెలకువగా వున్నపుడు మెదడు, నాడీమండలం పనిచేస్తూ ఉంటాయి. ప్రతి తలంపు, ప్రతీ కదలిక, చూచిన ప్రతీ వస్తువు, వినిన ప్రతీ శబ్దము నాడీమండలముపై భారం కలిగిస్తాయి. వీటికి విశ్రాంతి దొరికేది నిద్రలో మాత్రమే. ప్రతీ వారికి యింత నిద్ర కావాలి అనే నియమం లేదు. వృద్ధులకంటే నిద్ర ఎక్కువఅవసరమయ్యేది యువతీ యువకులకు. తక్కువ నిద్రతో ఎక్కువ ప్రయోజకులు, ఎక్కువ కాలం జీవించినవారు లేకపోలేదు. దేహానికి విశ్రాంతి నిచ్చి, దినమంతటిలో పని కల్పించిన అంశాలకు విభిన్న విషయాలపై మనను నిలిపి, నిద్ర లేకపోయినా, మెదడుకూ నాడీమండలానికీ అవసరమైనంత విశ్రాంతిని కలిగించేవారూ ఉన్నారు. అందుచేత కొంత నిద్ర లేకపోయినా ప్రమాదకరం కాదు. ఇట్టివారు చింతించవలసిన అవసరం లేనేలేదు.

నిద్ర సరిగా పట్టకపోవడానికనేక కారణాలు. ఎక్కువసేపు మానసికంగా కఠిన శ్రమ - మరీ ముఖ్యంగా సాయంకాలం పూట - ఈ కారణాలలో మొదటిదిగా పేర్కొనదగును. అజీర్తి వల్లనూ, నొప్పి వల్లనూ, జ్వరమువల్లనూ, కాలుచేతులు చల్లబడుట వల్లనూ, కొన్నిసార్లు నిద్ర పట్టదు. రాత్రి పడక ఎక్కేకముందు కడుపు నిండుగా భోజనం చేయుట పొరపాటు. పాదాలను చలిగాలిలోపెట్టి నిద్రించ ప్రయత్నించడం సాధ్యంకాదు. బ్రైట్స్ డిసీజ్ అనబడు వృక్క రోగము, అధిక రక్తపీడనం, రక్త హీనత, నాడీ దౌర్బల్యము, ఉన్మాదము నిద్ర సరిగా పట్టనీయని కొన్ని పరిస్థితులు. ముదిరిపోయిన గుండె రోగము, శ్వాసకు అవరోధం కల్గించినందునను, మెదడులోని రక్త ప్రసరణానికి ఆటంకమేర్పర్చినందునను (పండుకొన్నపుడు) నిద్ర పట్టడం కష్టం. వీటిలో ఏది ఆ నిద్రకు కారణమైనా దీనికి చికిత్స చేయించి సుఖంగా నిద్ర పోవచ్చు.

స్వీకారం

బళ్ళారి రాఘవ
స్మారక సంచిక
92 వ జయంతి సందర్భంగా

సమర్పణ
మెజస్టిక్ & లక్ష్మీ ప్రెస్ వర్కర్స్,
కల్చరల్ యూనిట్, రాజమండ్రి-2

సంపాదక వర్గం :
రా. సూ. వా., సి. బి. పిచ్చయ్యలు,
కొట్టావు లక్ష్మణస్వామి,
బి. వి. ఆర్. నాయుడు.

భూసంస్కరణలతోపాటు
సమిష్టి వ్యవసాయం రావాలి
(వ్యాస సంపుటి) : ఒక రూపాయి
రచన : తుమ్మల గోపాలకృష్ణయ్య
తెనాలి, గుంటూరు జిల్లా.

THERE'S A PUNCH IN EVERY PEG!
the manly, vigorous, rummiest rum.
PRODUCE OF INDIA
HERCULES
XXX RUM
DISTILLED BLENDED AND BOTTLED UNDER GOVERNMENT SUPERVISION
STRENGTH
PROOF
PRODUCE OF CANE
KHODAY R.C.A INDUSTRIES BANGALORE-9
CONT. QUART. 750 ML.

Hercules is the full-bodied Rum that packs a punch. Here's strong Rum with the smooth taste that comes from the **House of KHODAYS.** For the man who is a Man, there's no better drink than **Hercules.**

Manufactured by
KHODAY INDUSTRIES PRIVATE LIMITED
Bangalore.

A Quality Product from
THE HOUSE OF KHODAYS
ESTD. 1894

FOCUS.KIP.469

★ సినిమా ★

చిత్ర సమీక్ష

నీతి నిజాయితీ

మాటాడలేకపోయినా (మూగవాడైనా) మాటలకందని భావాలు, మానవత్వపు విలువలు ప్రకటించగల మనసున్న మంచివాడు, నీతిపరులు, నిజాయితీగలవారి చుట్టూ నీతి నిజాయితీ మాటున ధనపిశాచం ఆవరించిన మాటనేర్చిన స్వార్థపరులు. వంచకులూ వుంటారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఈ పెట్టుబడిదారీవ్యవస్థలోనీతి నిజాయితీలకున్న విలువ ఎంతో సంజీవిమూవీస్ 'నీతినిజాయితీ' చిత్రం చూస్తే తెలుస్తుంది. తెలుగు చిత్రానికి ప్రప్రథమంగా స్క్రీన్‌ప్లే దర్శకత్వం నెరపిన శ్రీ శింగీతం శ్రీనివాసరావు దర్శక సారథ్యములో నిర్మాతలు ఎం. లక్ష్మీకాంతరెడ్డి, హెచ్. వి. సంజీవరెడ్డి చేసిన ఈ ప్రథమ ప్రయత్నంలో ఓ ప్రత్యేకత, కొత్తదనం వుండటం విశేషం.

మామూలుగా సాగిపోతున్న 'సినిమా ఫార్ములాకు' కొంచెం దూరమై, వాస్తవికతకు కొంచెం చేరువై, నాటకీయతకు సముచిత స్థానమిచ్చి, వ్యంగ్య, హాస్య రసపూరితమైనవిగా, వినోదంతో పాటు కొంచెం విజ్ఞానం కూడా కలిగించేందుకు చేసిన ఒక ప్రయోగం యీ చిత్రం.

ఈ ప్రయోగానికి పరిపుష్టిని చేకూర్చగలిగిన దర్శకుడు ఆయన ప్రతిభను ప్రతిభావంతంగా ప్రతిబింబించ గలిగిన ఛాయాగ్రాహకుడు (నటవర్గంతోపాటు,) నిర్మాతలు అభివందనీయులు.

కథ విషయానికొస్తే కోటీశ్వరుడు భుజంగరావు కొడుకు లిద్దర్లో తండ్రి గడించిన ఆస్తిని జాక్‌పాట్‌లకు తగలేస్తూ అదేమంటే అమాంతంగా" ఆ ఆస్తి నీదే "నేను కొడుకునే" అని సమాధానం చెప్పే వరకు పోయిన అల్లుడు పెద్దకొడుకు రమేష్ మాటలురాని మూగవాడైన నీతికి-నిజాయితీకి ప్రతిబింబం మూగవాడైన రెండవకొడుకు ఆనంద్.

రమేష్ చేష్టలకు భయపడిన భుజంగరావు యాభై లక్షలవిలువచేసే వజ్రాలు తన యింట్లో 'డైనింగ్‌టేబుల్' చుట్టూ వుండే కుర్చీలలో ఒకదాంట్లో భద్రపరిచి, ఒక పత్రంకూడా రాశాడు.

ఒక ప్రమాదంలో ఆనంద్‌ను రక్షించిన లక్ష్మి భుజంగరావు యింట్లోనే ఆమూగిమనసుకు ఓదార్పుగా వుంటుంది.

ఆరోగ్యరీత్యా డాక్టరు సలహాపై భుజంగరావు దూరప్రాంతం వెళ్ళడంతో రమేష్ ఇంట్లో సామాన్లన్నీ తెగనమ్మటం ప్రారంభించాడు.

ఇంతలో వ్యాపారం దివాళా తీసిందని వార్త తెలిసిన భుజంగరావు గుండెపోటుకు గురై ఆఖరు గడియల్లో వజ్రాల రహస్యం తన నమ్మినబంటు పుణ్యకోటి చెవిన వేస్తాడు. కానీ భుజంగరావు రాసిన పత్రం నకలు దొరికిన రమేష్‌కు ఆ రహస్యం అంతకుముందే తెలుస్తుంది. అయితే ఆ కుర్చీలు అమ్మివేసినందున గందరగోళంలో పడిన రమేష్‌కు అవి భూగోళంలో ఎక్కడున్నా తీసుకరాగల లౌకికుడు, బ్రతకనేర్చిన వాడు అయిన బోస్ తోడయ్యాడు. వీళ్ళిద్దరితోపాటు, భుజంగరావు నమ్మినబంటైన పుణ్యకోటి కుర్చీల వేటలో పడతారు.

దాంతో చిత్రం చిత్రవిచిత్రమైన సంఘటనలతో సాగి, చివరకు మూగవాడైన నీతి నిజాయితీలవిలువేమిటో, నోరుండీ అవి లేని వారి మనుషుల విలువేమిటో తెలియజేస్తూ సుఖాంతమవుతుంది.

కేవలం ఏదో ఒక విజయవంతమైన ఫార్ములాకథకు పోకుండా బలమైన కథ లేకపోయినా, అగ్రశ్రేణి తారలు లేకపోయినా, సెక్సు వగైరా అనివార్య మనుకోకుండా చేసిన యీ ప్రయత్నంలో సన్నివేశాలు బలంగానూ, వినోదభరితంగానూ వున్నాయి సమస్యకు సంబంధించిన భావాలను పాత్రల ద్వారా చెప్పించగలిగారనే చెప్పొచ్చు ఇందులో ప్రధానంగా నాటకీయత ప్రశంసించదగ్గది.

మాటలు రాని ఆనంద్‌కు చివరకు మాటలు వచ్చే అవాస్తవిక ఆలోచనను పోకపోవటంలాంటి వాస్తవికత కనిపించే అంశాలుండం విశేషం కొత్తపాతల అభిరుచుల సమన్వయంలోనూ, సన్నివేశాల కూర్పులోను పాత్రల ఔచిత్యం కాపాడంలోను పరిశీలిస్తే ఎక్కడో మినహా ప్రతి చిన్న డిటెయిల్‌లోనూ, దర్శకుని కృషి కనిపిస్తున్నది. కమల్ ఘోష్ ఫోటోగ్రఫీ అందుకు బాగా తోడ్పడింది ఔట్‌డోర్ లొకేషన్స్ చిత్రీకరణలో ఆయన కెమెరాపనితనాన్ని రుజువు చేశారు.

ఆనంద్‌గా నూతన నటుడు సతీష్‌అరోరా మూగభావాలను అద్భుతంగా ప్రకటించ గలిగాడు. నటనలోనూ చురుకుదనం వుంది.

బోస్‌గా నాగభూషణం యీ మధ్య నటించిన పాత్రలకన్నా యీపాత్రస్వభావంలోనూ ఆయన నటనలోనూ, కొత్తదనం, రిలీఫ్ వుంది. లక్ష్మిగా కాంచన, భుజంగరావుగా గుమ్మడి, రమేష్‌గా కృష్ణంరాజు తమ పాత్రలకు మంచి రూపు దిద్దారు.

సి. నా. రె రాసిన "మాటలకందని భావాలు" పాట మంచి పాటల్లో ఒకటి. రాజేశ్వరరావు సంగీతం గూర్చి వేరే చెప్పనక్కర్లేదు. చంద్రమండలంపై వ్యంగ్య సన్నివేశం ఓ తమాషా.

చంద్రమండలంపై కాలూనడాన్ని మానవుడు సాధించిన విజయంగా, అలనాటి రంభల నాట్యాలకన్నా మిన్నగా క్యాబరా నృత్యాన్ని మానవుని పతనానికి తార్కాణంగా చేసిన ప్రయత్నం బావుంది. ఆ సన్నివేశంలో అలనాటి రంభలను వినోదించిన ఇంద్రుడే ఈ క్యాబరా నృత్యానికి ముగ్ధుడైతే ప్రేక్షకులలో అలాంటి ఇంద్రు లెందరుంటారో!

చిత్రానికి తగిన విధంగా వ్యంగ, హాస్య ధోరణిలో కీ॥శే పింగళి నాగేంద్రరావు, బి. ఎస్. ఎన్. ఆచార్య సంభాషణలు రాసిన ఈ చిత్రాన్ని ఆంధ్రలో శ్రీ ఫిలింస్ వారు విడుదల చేశారు.

—వీరా

దర్శక, నిర్మాతలతో ఇష్టాగోష్ఠి

శ్రీ సంజీవి మూవీస్‌వారి "నీతి నిజాయితీ" చిత్రం విడుదల సందర్భంగా విజయవాడ హోటల్ నటరాజ్‌లో ఆగస్టు11న ఇష్టాగోష్ఠి సమావేశం జరిగింది,

చిత్ర నిర్మాతలు శ్రీ హెచ్. వి. సంజీవరెడ్డి, శ్రీ యస్. శంకరరెడ్డి. దర్శకుడు శ్రీ శింగీతం శ్రీనివాసరావు. ఛాయాదర్శకుడు శ్రీ కమల్‌ఘోష్‌లు ఇష్టాగోష్ఠి సమావేశంలో పాల్గొన్నారు.

సమావేశానికి శ్రీ రెంటాల గోపాలకృష్ణ అధ్యక్షత వహించారు

నిర్మాత శ్రీ శంకరరెడ్డి ప్రసంగిస్తూ సెన్సార్ బోర్డు ఆంక్షలు మంచి చిత్రాల నిర్మాణానికి అడ్డుగా వున్న వన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను చిత్రీకరించటానికి సెన్సార్‌బోర్డువారి నిబంధనలు ఆటంకంగా వుండటంపట్ల విచారం వ్యక్తం చేశారు.

సెన్సార్‌బోర్డు విధానాలలో తీవ్రమార్పులు రావాలని ఆయన కోరారు.

దర్శకుడు శ్రీశ్రీనివాసరావు ప్రసంగిస్తూ నీతి నిజాయితీ చిత్రంలో తాము ఎన్నో మంచి ప్రయోగాలు చేశామన్నారు. తనకు మొట్టమొదటి సారిగా దర్శక బాధ్యత ఇచ్చిన నిర్మాతలకు కృతజ్ఞత తెలిపారు.

తాము ముమ్ముందు కూడా మంచి చిత్రాలను నిర్మించగలమని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

శ్రీ కాట్రగడ్డ నర్సయ్య స్వాగతం పలికారు. చలనచిత్ర పరిశ్రమలో థర్డ్ వరల్డ్ చిత్రాలు అనే అంశంపై ఒక పత్రాన్ని చదివారు.

ఈ ఇష్టాగోష్ఠి సమావేశాన్ని శ్రీఫిలింస్ వారు ఏర్పాటు చేశారు.

అబ్బాయిగారు-అమ్మాయిగారు

హృదయం ఎవ్వరికీ ఇవ్వనంతవరకూ చాలా విశాలంగానే ఉంటుంది. ఒకరికి ఇచ్చిన తర్వాత చాలా ఇరుకై ఇంకొకరికి స్థానంలేకుండా పోతుంది ఇందిర మనస్ఫూర్తిగా సుందరాన్ని ప్రేమించింది. సుందరం నిజానిజాలు తెలియక అపార్థం చేసుకున్నాడు. ఇందిర మీద కోపంతో అమాయకురాలైన వాసుల్ని పెళ్ళాడాడు. కానీ సుందరంమీది మమకారం కొద్దీ ఇందిర పెళ్ళినే త్యజించింది. తను ప్రేమించిన వానిని కోసలకి అర్పించింది. వాసులు తనసుఖంగాసుఖంగానుండికొసల్ని జ్ఞానవంతురాలుగా తీర్చిదిద్దింది. తనను ఇంట్లోనుంచి వెళ్ళగొట్టిన రామదాసు, అన్నయ్యలను కొసలు వెళ్ళగొట్టేటంత ధీమంతురాలుగా తయారు చేసింది.

ఇందులో త్యాగమూర్తిగా వాణిశ్రీ నటన శిఖరాన్ని అందుకుందని రషెస్ చూసినవాళ్ళంటున్నారు. సంగీత సారథి కె. వి. మహదేవన్ సరిగమలు సమకూర్చారు. ముద్దుపల్లి సూరి రచన నాటి పెండ్లి పిలుపు నుండి నేటి "అన్నదమ్ములు" వరకూ ఉత్తమ చిత్రాలను నిర్మించిన డి. బి. యస్. ప్రొడక్షన్‌వారి వినూత్న సాంఘిక చిత్రం "అబ్బాయిగారు-అమ్మాయిగారు"

అబ్బాయిగారుగా కృష్ణ, అమ్మాయిగారుగా వాణిశ్రీ నటిస్తున్నారు ఇందులో గీతాంజలి, గుమ్మడి, పద్మనాభం, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, సాక్షి రంగారావు, ఆనంద్‌మోహన్, రమాప్రభ, జి. వరలక్ష్మి, పుష్పకుమారి. సరోజ మరియు జ్యోతిలక్ష్మి నటవర్గం

కథ - ముళ్ళపూడి రమణ,
కెమెరా - వి యస్. ఆర్ కృష్ణారావు
నిర్మాత - డి. బి. నారాయణ
దర్శకుడు - వి. రామచంద్రరావు

అతి త్వరలో ఆంధ్రలో శ్రీ ఫిలిమ్స్ ద్వారా విడుదల కానున్నది

'మాయింటి వెలుగు' చిత్రంలో కృష్ణ

"అబ్బాయిగారూ-అమ్మాయిగారూ" చిత్రంలో పద్మనాభం, గీతాంజలి, కృష్ణ.

చిత్ర సమీక్ష

దిల్ దౌలత్ దునియా

కొన్ని సంవత్సరాల క్రితం 'వగ్గి' చిత్రం నిర్మించిన దర్శక నిర్మాత శ్రీ పి. ఎన్. అరోరా తన సంస్థ 27 వ చిత్రంగా అటువంటిదే హాస్యరసభరితమైన కథను ఈస్ట్‌మన్ కలర్‌లో 'దిల్‌దౌలత్ దునియా' చిత్రంగా నిర్మించాడు.

దాదా ఉద్ధర్‌చంద్ (ఓంప్రకాష్, ఇల్లు వాకిలిలేని దేశదిమ్మరి. బొంబాయిలో కోటీశ్వరుడు సేట్ కాళిదాసుకు ఒక భవనం, ముస్సోరీ హిల్ స్టేషన్‌లో ఒక భవనం వున్నాయి. వేసవిలో ముస్సోరిలోను, శీతాకాలంలో బొంబాయిలోను నివసిస్తుంటాడు కోటికి పడగలెత్తిన ధనుడు ఆశకంతం అనేది లేకుండా వక్రమార్గాలలో కూడా సంపాదిస్తున్న భర్తతో వేగలేక భార్య (సులోచన) పుట్టింటికి పోయింది. కుమార్తె రూప బొంబాయిలో ఒక కాలేజీ హాస్టల్‌లో వుంటూ చదువుకొంటోంది కాళిదాసు స్వరంలాంటి తన వాతవేదను కూర్చి సూపర్‌బజారు కట్టడానికి అక్కడవున్న విజయ్ అనే అన్‌ఎంప్లాయిడ్ ఇంజనీర్ (రాజేష్‌ఖన్నా)ను అతని మిత్రుడు రాజా (అఘా)ను వెళ్ళ కొట్టాడు. కోటీశ్వరుడు కాళిదాసు లేని సమయంలో అయన మేడలో దొడ్డిదారిన ప్రవేశించి అక్కడ నిల్వలో వున్న భోజన పదార్థాలు అరగించి సుఖంగా జీవిస్తు వుంటాడు అతనికి తోడు ఒక చిన్న కుక్కపిల్ల కూడా వుంది. నిరాశ్రయులైన రాజా కుటుంబానికి విజయ్‌కి కూడా దాదాఉద్ధర్‌చంద్ ఆ భవనంలో ఆశ్రయమిచ్చాడు.

ఉన్నట్టుండి హాస్టల్‌నుంచి చక్కా వచ్చింది రూప (సాధన) భవనంలో మకాం వేసినవారిని చూసి ముందు విభ్రాంతిపొందిన తనుకూడా నిరాశ్రయురాలిననే చెప్పి అక్కడ మకాంపెట్టింది. విజయ్‌తో ప్రేమాయణం ప్రారంభించింది కూడా. కూతురు హాస్టల్‌నుండి వెళ్ళిపోయిన వార్తవిని సేట్ కాళిదాసుబొంబాయివచ్చాడు భవనంలోబైరాయించిన వారిని చూసి ఆగ్రహావేశాలతో ఊగిపోయాడు. అయితే పేదల బ్రతుకు బాటలో ఎదురయ్యే కష్టాలు స్వయంగా పరిశీలించమని నచ్చచెప్పింది. తల్లినికూడా పిలిపించింది యజమాని, యజమానురాలు (సులోచన) తమ భవనంలోనే నౌకర్లుగా నటించసాగారు. కుమార్తె నిరుద్యోగి యువకుని ప్రేమించటం యిష్టంలేక పోయినా చివరి కెలా వారి వివాహానికి ఒప్పుకున్నాడు? విజయ్‌ని ప్రేమించిన రాజా చెల్లెలు రీటా (హెలెన్) ఎవరిని పెళ్లి చేసుకొంది? తనసమస్యలను సేటికాళిదాసు ఎలా పరిష్కరించుకున్నాడు? ఈ ప్రశ్నలకు సమాధానాలే చిత్రానికి సున్నితమైన హాస్యంతో రూపొందించ బడినఇతివృత్తం.

అశోక్ కుమార్, ఓంప్రకాష్‌లు బాగా నటించారు. గంభీరమైనపాత్రలనే నటిస్తుండే అశోక్‌కుమార్ కమెడియన్‌గా కూడా తనకు గల అభినయ కౌశలాన్ని ప్రదర్శించాడు. సాధన, రాజేష్‌ఖన్నాలు ప్రేమ సన్నివేశాలలో ప్రేక్షకుల నలరిస్తారు. సాధన, బేలా బోస్, హెలెన్‌ల నృత్యంకూడావుంది

అఘా, జగదీప్, టున్‌టున్, మిల్సన్, ఇందిరా బిన్నాల్ లేకాగ,. చిత్రంలోని అన్ని పాత్రలూ కూడా హాస్యంగానే మలచబడ్డాయి మాటల్లోకూడా చమత్కృతి ధ్వనించింది.

(మిగతా 3వ కాలంలో)

(6వ కాలం తరువాయి)

శంకర్ జైకిషన్‌ల సంగీతం ఉల్లాసం కలిగిస్తుంది. పి. యస్. అరోరా డైరెక్టు చేసిన ఈ వినోదాత్మక చిత్రాన్ని ఎస్. ఎస్. ఫిలింస్ వారు విజయవాడ శ్రీ వెంకటేశ్వర థియేటర్ (ఏ సి, లోను, ఇతర కేంద్రాలలోను విడుదల చేశారు.

ఎస్. ఎస్. ఫిలింస్ వారితో ఇష్టాగోష్ఠి

చిత్రం పత్రికా ప్రతినిధులకు బుధవారం నాడు చూపించారు. ఆ రాత్రే ఎస్. ఎస్. ఫిలింస్ కార్యాలయంలో ఎస్. ఎస్. ఫిలింస్ అధినేత శ్రీ సురేంద్రసింగ్ లాంబా పత్రికల వారితో యిష్టాగోష్ఠి జరిపి తాము త్వరలో విడుదల చేస్తున్న చిత్రాలను గురించి చెప్పారు. తాము తమ రిప్రజెంటెటివ్‌లకు యిచ్చే మామూలు జీతాలుగాక ప్రత్యేకంగా వేసే ప్రవర్తనకు రు. 3 అదనంగా యిచ్చే పద్ధతిని ప్రవేశపెట్టామని మేనేజర్ శ్రీ శర్మ తెలిపారు. ఇష్టాగోష్ఠి అనంతరం విందు జరిగింది.

చిత్ర సమీక్ష

హసీనోంకా దేవతా

తన అన్న ఆత్మహత్య చేసుకోవడానికి కారణభూతమైన జూదగృహాన్ని విధ్వంసించడానికి ఒక యువకుడు తలపెట్టిన సాహసకృత్యమే ముకుల్ ఎంటర్‌ప్రైజెస్‌వారి శృంగారభరిత క్రైమ్‌థ్రిల్లర్ ఈస్ట్‌మన్‌కలర్ చిత్రం హసీనోంకా 'దేవత'.

పేకాటలోనేర్పరిఅయిన జై (సంజయ్), దొంగలకూ, మోసాలకూ, నైట్‌క్లబ్‌కు కేంద్రమైన జూదగృహంలో ఉద్యోగిగా చేరుతాడు. లండన్‌లో గల తన కూతురు సుమిత్ర (రేఖ)ని తన ఎస్టేట్‌కు తీసుక రావడానికి బయలుదేరిన రాజాసాహెబ్, ఈ క్లబ్‌లో చిక్కుబడి డబ్బంతా కోల్పోయి చివరకు అందాల అమ్మాయిచికో (బిందు)ను అనుకోకుండా "హత్య"చేస్తాడు. హత్యానేరాన్ని మోయడాన్ని సహించలేక అవమానంతో ఆత్మహత్య చేసుకోదలచిన రాజాకు జై ధైర్యం చెప్పి, జూద గృహం రహస్యాలను బయటపెట్టదలచిన తనకు సహాయపడమని కోరుతాడు.

రాజాసాహెబ్ ఎస్టేటును కాజేయదలచిన రామ్‌గోపాల్, సుమిత్రనుకూడా హత్య చేయించడానికి జూదగృహం యజమానికి డబ్బు ఆశ జూపుతాడు. జూదగృహం యజమాని ప్రయత్నాన్ని జై భగ్నంచేసి సుమిత్రను రక్షిస్తాడు.

రాజాసాహెబ్ హత్యచేశాడని చెప్పబడుతున్న చికో రామ్‌గోపాల్‌తో ఎస్టేట్‌లో హాయిగా వుంటుంది. చికోను బయటపెట్టి రాజాసాహెబ్‌పైగల హత్యానేరాన్ని తొలగించడానికి జై, సుమిత్ర, బందాడీలు ఎన్నో ప్రయత్నాలుచేసి, ఎన్నోసార్లు జూదగృహంలో చిక్కుకొని బయటపడి చివరకు దోషుల నందరినీ పోలీసులకు అప్పగిస్తారు.

హసీనోంకా దేవతగాసంజయ్,హసీనాగా, రేఖలుచేసిన నైట్‌క్లబ్ డాన్స్, డాన్సుకు జత చేయబడిన పాట చిత్రంలో హైలైట్.

నటనలో రేఖ, బిందూలు డాన్సులో రేఖ బిందూ, బేలాబోస్, హెలెన్ లపెర్సెటీ, జూదగాడుగానూ, మారు వేషాల మోసగాడుగాను సంజయ్ నటన ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొంటాయి.

సస్పెన్స్ క్రైమ్, ఫైట్స్, శృంగారాల సమ్మిశ్రమంగా ఈచిత్రాన్ని పేర్కొనవచ్చు. నేపథ్యగాయకులు ఆశాభోంస్లే, రఫీ, పాటలు ఆనందబక్షి, సంగీతం లక్ష్మీకాంత్ ప్యారేలాల్ కూర్చారు. నిర్మాత రామ్‌దయాళ్. ఆంధ్రలో శ్రీ బాలాజీ రిలీజ్.

—జనార్దనరెడ్డి

జై జవాన్, జై మకాన్

జయబాధురి, అనిల్‌ధావన్‌లు నటించిన చక్కని చిత్రం. వంతులమ్మ మాదు కాగ్నైనా సుశీలవర్మను ప్రేమించి,ఇంటికోసం పడ్డ తిప్పలు - దొరికిన యిరుకుయింటి రహస్య సమావేశం తెచ్చిన కీచులాటలు ఇతివృత్తంగాపూనా ఫిలిం అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్‌లో అక్కడ డిప్లమో హోల్డరులతో నిర్మించిన చిత్ర మిది.

మంజూదిస్తారి, దినేష్‌శర్మ, యోగేష్ చత్రా, ఉషాజోగ్, జలదుమూరిక్, టి పి. జెంజోగ్‌పాము న్నగువారునటించిన ఈచిత్రానికి ఎత్రాందిదేకర్ దర్శకుడు మిలాద్ ఎం. దందావర్కార్ సంగీత దర్శకుడు. రాజశ్రీ పిక్చర్స్ ప్రై॥ లి॥ ద్వారా ఆంధ్రలో త్వరలో విడుదల కానున్న చిత్రమిది.

పర్ఛాయియాఁ

బిందు, వినోద్ ఖన్నా, సుజిత్ కుమార్, నూతన నటి రేష్మా, జగదీప్ ఇఫ్తెకర్ మున్నగువారు నటించిన ఈస్ట్‌మన్ కలర్ హిందీ సస్పెన్స్ థ్రిల్లర్ 'పర్ఛాయియాఁ' ఆంధ్రలోని ముఖ్యకేంద్రాలలో త్వరలోనే నవరంగ్ మూవీస్ ద్వారా విడుదల కానుంది.

ఈ చిత్రానికి కిరణ్ కుమార్‌దాంట దర్శకుడు, ఆర్. డి. బర్మన్ సంగీతం సమకూర్చాడు.

పాపులర్ షామార్ట్స్
1970-71 సంవత్సరముల
వలె ఈసంవత్సరముకూడా
మా బ్రాంచీలలో 30% లావు
వరకోని బహుమతి కూపను
పొందండి బ్రాంచి వరిలో కయబడును

95వ రోజు
పూర్ణిమ పిక్చర్స్
శ్రీకృష్ణాంజనేయ యుద్ధం
దర్శకత్వం: సి.యస్.రావు B.A.(Hu) నిర్మాత: డి.యస్.రాజు
THARAKARAMA
STUDIO Keth
పడమట - శ్రీ దుర్గామహల్‌లో